
# ఆంధ్రభూమి

సచిత్ర మాసపత్రిక

ఈ నెల
మినీ నవల



"కో నసీమ భవిష్యత్తులో ఓ అర్ధరాత్రి దురదృష్టకరమైన సంఘటన జరగడానికి అవకాశాలు కనిపిస్తున్నాయి" అన్నాడు ప్రొఫెసర్ వైపు నుండి తల తిప్పి మధుమతిని చూస్తూ.

ఆమె రాసుకుంటున్న నోట్స్ ఆపి ఆశ్చర్యంతో కళ్ళు తాటిస్తూ "ఎటువంటి సంఘటనో చెప్పగలరా?" అని ప్రశ్నించింది.

"ఇదీ అని ఊహించలేనటువంటిది" ప్రొఫెసర్ చెప్పారు ఏదో ఆలోచిస్తూ.

"పోనీ ఈ విషయం మన సైంటిస్టులకైనా తెలుసా?" అడిగింది ఆందోళన నిండిన స్వరంతో.

"సైంటిస్టులకే కాదు మన ప్రధానికి కూడా తెలుసు. కానీ దాన్ని ఆపగలిగే ఛాన్స్ లేదనుకుంటా!"

"అయితే మీకు ఈ విషయం ఎలా తెలుసు?" ప్రశ్నించిందామె.

"ఏజెంట్ భార్గవ్ తెలుసుకదా. అతనికి కలిగిన కొన్ని అనుమానాలను నివృత్తి చేసుకోవడానికి రాత్రి నా ల్యాబ్‌కు వచ్చాడు. అప్పుడు తెలిసింది"

"మీకు తెలిసిన పరిజ్ఞానంతో ఆ సంఘటనను ఆపగలరా?"

"ఏ మూలో చిన్న అవకాశం వున్నట్లు తోస్తోంది నాకు"

"ఏమిటది?" ఉత్సాహంగా అడిగింది.

అంతలో... భూమి అదిరే చప్పుళ్ళతో, చెవులు చిల్లుపడే ధ్వని తరంగాలు చెవుల్ని తాకాయి. తట్టుకోలేనంత శబ్దంతోపాటు కనుపాపలు నాశనం అయ్యేటంత వెలుగు కమ్మింది. ప్రొఫెసర్‌తోపాటు మధుమిత కూడా స్పృహ తప్పి పడిపోయింది.

అప్పటిదాకా వారి మాటలు వింటున్న ఆకారానికి ఏమాత్రం హాని కలగలేదు. లోపలివైపు నుండి డోర్ లాక్ చేసి కంప్యూటర్ దగ్గరగా నడిచింది.

***

కోనసీమ. సమయం రాత్రి 12 గంటలు.

మిరుమిట్లుగొలిపే వెలుగు మానవుల కంటి పాపలు భరించలేనంతగా ఎర్రని కాంతి రేఖలు కొన్ని భూమిని సెర్చ్ చేస్తున్నట్లుగా కదిలాయి. పావుక్షణంపాటు అక్కడి ఉష్ణోగ్రత స్థాయి ఒక్కసారిగా పెరిగిపోయి మెల్లమెల్లగా సాధారణ స్థితికి చేరుకుంది.

***

కోనసీమలో లీటర్ కన్నా తక్కువగా లేని కొబ్బరిబోండాలు ఎవ్వరికీ కన్పించవు. అలాంటిది ఈ పరిణామం తర్వాత 'సగం మీసాలు గొరిగించుకున్న కొబ్బరిబోండాల వ్యాపారులు' అన్న వార్త న్యూస్ పేపర్స్ హెడ్‌లైన్స్‌గా పబ్లిష్ అయి అందర్నీ ఆశ్చర్యపరిచింది. కారణం... లీటరుకు పైగా తియ్యటి నీరుండే బోండాలలో చుక్కనీరు లేకపోవడం. ఏదో ఒక అద్భుతం జరగాలి అని ఎదురుచూసేవారికి కావల్సినంత అద్భుతం కూడా జరిగింది. కొన్ని వేల హెక్టార్ల చెరువుల్లోని చేపలు 3 కేజీల సైజు కలిగినవి ఉడకిపోయినట్టయి నీటిపైకి తేలాయి. వార్త చదివిన డాక్టర్ మేఘన శరీరం అంతా చల్లబడిపోయింది. దాదాపు అరవై నిముషాలపాటు ఆమె గుండె వేగంగా కొట్టుకోవడంలో ఎటువంటి మార్పులేదు. అకస్మాత్తుగా రాత్రి జరిగిన సంఘటన జ్ఞప్తికి వచ్చింది.

అర్ధరాత్రి గుడ్లగూబ చేసే శబ్దం వినిపించి ఉలిక్కిపడి లేచింది మేఘన.

మరోసారి ఆ శబ్దం వినిపించి ఒళ్ళు గగుర్పాటు కలిగింది. వేటకుక్క వేగంగా పరుగెత్తుతున్న చప్పుడు. దాని వెనుక కోపంతో కూడిన గావుకేక మరుక్షణమే నిశ్శబ్దం.

బెడ్ మీద నుంచి లేచి వరండాలోకి వచ్చింది. ఆమె అవగాహన శక్తికి మించిన దృశ్యం కనులముందు కనిపించింది. నల్లని మేఘాలున్న ఆకాశంలో ఓ మెరుపు. అంతలో ఎర్రని కాంతి కిరణాలు క్రిందకు జారుతున్న దృశ్యం కనిపించింది. ఆ కిరణాల కదలిక భూమి మీద దేనికోసమో వెదుకుతున్నట్లనిపించింది. ఒక్కసారిగా మేఘన శరీరంలోని రక్తం మరిగిపోయినట్లనిపించింది. వళ్లంతా చెమటతో తడిసిపోయింది. శరీరంలోని అన్ని భాగాలకు చొచ్చుకుపోయే కిరణాలవి. ఇంకొకరైతే భయంతో, ఆందోళన చెందేవారే. కానీ డాక్టర్ మేఘన స్థిమితంగా ఆలోచించింది.

క్షణకాలం కనుల ముందు మెదిలిన దృశ్యం. అతి సూక్ష్మాతి సూక్ష్మమైన వింత పరిణామం కావచ్చు. ఎంతమంది ఈ దృశ్యాన్ని చూసి ఉంటారో? ఎంతమంది ఈ ఉష్ణోగ్రతను అనుభవించారో? తనకు తెలియదుగానీ ఆ సంఘటన గుర్తుకువస్తే వళ్ళు జలదరిస్తుంది. స్వతహాగా సైన్స్‌మీద గల ఆసక్తితో డాక్టర్ మేఘన ఆ సంఘటనని అంత తేలిగ్గా కొట్టి పారెయ్యలేదు. ప్రకృతిలో ఏ సంఘటన అయినా సరదాగా జరగదు. బలమైన కారణం ఉంటుంది. తేలిగ్గా తీసుకోవడం ఓ తెలివైన డాక్టర్ చేయాల్సిన పని కాదు. ఆమె ఉండేది ఢిల్లీలో. ఇప్పుడు స్వగ్రామానికి వచ్చింది.

కారణం... సంవత్సరంలో ఓ నెలరోజులపాటు స్వంత ప్రాక్టీస్ మానివేసి తన స్వగ్రామమైన కోనసీమకు వచ్చి వైద్యం చేయడం ఆమె హాబీ. తల్లి చనిపోతూ కోరిన కోరిక అది. దానికోసం భర్తను కూడా ఎదిరించి కోనసీమకు చేరి వైద్యం చేస్తోంది.

"మీ హాబీలు ఏమిటి?" అని ఎవరైనా అడిగితే-

మేఘన మాత్రం చదువుకునే రోజుల్లో కూడా ఒక మాటే చెప్పేది 'నాతోటివారికి ఏమాత్రం సహాయం చెయ్యగల స్థితిలో నేను ఉన్నా ముందు అది చేస్తాను' అని.

అలాంటి వ్యక్తిత్వంగల మేఘన తాను తిరిగి ఢిల్లీకి వెళ్ళే ప్రయాణాన్ని వాయిదా వేసింది. 'ఈ మిస్టరీ ఏమిటో ఖచ్చితంగా తేల్చుకోవాలి' అనుకుంది.

మేనమామ కొడుకు కీర్తికాంత్ "అత్తమ్మా" అంటూ అరుస్తూ పరుగెత్తుకువచ్చాడు శ్వాస ఎగబీలుస్తూ. ఆయాసపడుతూ చెప్పాడు 'మా స్నేహితుడి తండ్రి కోళ్ళఫారంలో రాత్రి స్టాక్ చేసివున్న గుడ్లన్నీ తెల్లవారేసరికి ఉడికిపోయి' ఉన్నాయని.

మేనల్లుడు చెప్పిన మాటలు విని వెంటనే ఆలోచనలో పడింది మేఘన.

అత్త అంత ఆశ్చర్యకరమైన సంఘటన గురించి విని కూడా మామూలుగానే వుండడం గమనించిన కీర్తికాంత్ అడిగాడు "ఏమిటత్తా! ఈ వింత సంఘటన నీకు అద్భుతం అనిపించలేదా?" అని.

కీర్తికాంత్‌ని చూసి "కీర్తీ! ఇలాంటి సంఘటనలు ఇంకా చాలా జరుగుతాయి. ఇదొక శాంపిల్ సంఘటన మాత్రమే" అంది.

అత్తయ్యకు ముందే తెలుసు అన్న విషయం గమనించిన కీర్తికాంత్ ఆశ్చర్యపోయాడు.

"ఇప్పుడేమిటి చేయడం? వాళ్లకి చాలా నష్టం కదా?" అన్నాడు.

"ఇన్స్యూరెన్స్ కంపెనీవాళ్లు ఇస్తారులే. నువ్వు మీ స్నేహితుడి గురించి బాధపడకు" అంది మేఘన.

***

కాశ్మీర్... సమయం అర్ధరాత్రి దాటి నలభై నిముషాలయింది.

హిమసమీర కోసం ఆ బంగళాని ఏర్పాటు చేసాడు. హిమసమీర ఆ ముఠాలో ఉన్నతమైన స్థానం సంపాదించుకుంది. ఇండియాలో జరగబోయే ఓ మారణహోమానికి అంకురార్పణ జరగబోతోంది. అది ఏమిటో? ఎప్పుడు జరగబోతోందో? దానికి ఎవరి సహకారం ఉందో? తెలుసుకోవడానికి సిబిఐ ఏజెంట్ భార్గవ్ కూడా రంగంలోకి దిగాడు. ఖాన్ బహద్దూర్ తనకు కేటాయించిన ఆ బంగళాలో ఫైర్ ప్లేస్ ముందు కూర్చుంది హిమసమీర. వెంటనే ఆ ఫైల్‌ని భగభగ మండే మంటల్లోకి విసిరింది. అది పూర్తిగా కాలి బూడిద అయ్యేవరకు తీక్షణంగా చూస్తున్న హిమసమీర వేగంగా కదిలి బాత్రూంవైపు అడుగులు వేసింది. ఆయుధాలేవీ ఆమెకు అందుబాటులో లేకుండా ఉండడానికి కారణమైంది ఆ పలుచని నైటీ. కేవలం శరీరం మీద నైటీ మాత్రమే ధరించి నిద్రపోవడం ఆమె ప్రొఫెషన్‌కు విరుద్ధం. ఓ గంట చల్లగా గడిచింది. నిద్రలోకి జారిపోయిన హిమసమీరకు హఠాత్తుగా మెలకువ వచ్చింది. మృత్యువు తాలూకు శబ్దాన్ని పసిగట్టగల కర్ణేంద్రియాలు ఆమెను నిద్ర లేపాయి. మరుక్షణం ఆమె చెవులు రిక్కించి మరోసారి ఆ శబ్దాలను వినడానికి ప్రయత్నించింది. క్షణాలు గడుస్తున్నాయి. తన కర్ణభేరి శక్తికిమించిన తక్కువస్థాయి ధ్వని వచ్చిందా? అన్న ప్రశ్న ఉదయించింది.

సైనైడ్ పూసిన కత్తులు అమర్చిన బెల్ట్ నడుము చుట్టూ చుట్టుకుంది. రివాల్వర్‌తోపాటు బుల్లెట్ బాక్స్‌కూడా తీసుకుని మెల్లగా అడుగులో అడుగు వేస్తూ శీతల రక్తంతో నిండిన సర్పంలా కదులుతూ హాల్లోకి ప్రవేశించింది.

చీకట్లో చిరుతలా వేటాడడం ఆమెకు హాబీ. అందుకే బెడ్‌లైట్‌కూడా వేయలేదు. హాల్లోకి నడిచి వెనుక గుమ్మం దగ్గరగా వచ్చింది. వెనుక గుమ్మం దగ్గరగా వెళ్లిన హిమ

సమీర కొన్ని క్షణాలపాటు చీకట్లో ఊపిరి బిగబట్టి నిలబడింది. మంచువాన కురుస్తున్నట్లుగా సన్నగా ధ్వని చెవులను సోకింది. అంతకుమించిన శబ్దాలేవీ లేవని నిర్ధారించుకున్న క్షణంలో తానెంత మతిలేని పొరపాటు చేసిందో గ్రహించింది. స్ప్లిట్ సెకెండ్‌లో హాల్లోకి పరుగెత్తి ఫైర్ ఛాంబర్ ముందు నిలబడింది. ఆమె చేతిలోని రివాల్వర్ ఫైర్ ఛాంబర్‌వైపు సూటిగా గురి పెట్టబడి వుందిప్పుడు. యస్! ఫైర్ ఛాంబర్ పైభాగంలో నుండీ శత్రువు లోపలికి ప్రవేశించే అవకాశం అనుకుంటూ పరీక్షగా చూసింది. చిమ్మచీకటి, నిశ్చలంగా వున్న వాయువు తప్ప మరే విధమైన అలికిడీ లేదు. అప్పటికే జరగవలసిన డ్యామేజీ జరిగిపోయిందనీ, పరిస్థితి ఆమె చెయ్యి దాటిపోయిందని ఆ క్షణంలో ఆమెకు తెలియదు. సిబిఐ ఏజెంట్ భార్గవ్ ఫైర్ ఛాంబర్ ద్వారా హాలులోకి, హిమసమీర వెనుకగుమ్మం వైపు వెళుతున్న సమయంలో ఆమె బెడ్‌రూంలోకి దూరి పొంచి ఉన్నాడు.

***

యూనివర్సిటీ కేంపస్ ఎప్పటిలా అమ్మాయిల, అబ్బాయిల పలకరింపులు, చిరునవ్వులతో సందడిగానే వుంది. యూనివర్సిటీ స్థాపించి దశాబ్దం దాటిన సందర్భంగా ఈ రోజు ప్రధానమంత్రి రాహుల్ వస్తున్నారు. ప్రధానమంత్రి రావడానికి మరో ప్రత్యేకమైన కారణం కూడా వుంది. ఫ్యూచర్ లివింగ్ టెక్నాలజీ కోర్సులో పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన వారిని, భౌతిక శాస్త్రంలో, మైక్రోబయాలజీలో నిష్ణాతులైన వారిని సెలక్ట్ చేసి అండర్ వాటర్ లేబొరేటరీకి పంపిస్తారు.

భారత్, అమెరికా, చైనా దేశాలు కలసి అత్యంత ప్రతిష్టాత్మకమైన యూనిట్‌ని హిందూ మహాసముద్రం అట్టడుగు భాగంలో నిర్మించారు. అదే 'హిందూ అండర్ వాటర్ లేబొరేటరీస్ ఇంటర్నేషనల్ యూనిట్'.

భారత ప్రధాని ఎంపిక చెయ్యవలసిన లిస్టులో మొదటి పేరు అశ్వద్ధామ తరువాత అశోక్, ప్రియాంకలు ఉన్నారు. వీరి అర్హత, మేధస్సు ఒక్కటే కాదు, దేహదారుఢ్యం, హార్స్ రైడింగ్, స్విమ్మింగ్, రన్నింగ్, స్కేటింగ్, హ్యాంగ్ గ్లైడింగ్, ఐస్ బోటింగ్‌తోపాటు యోగాలో కూడా ప్రావీణ్యత పొంది ఉండాలి. అత్యంత దేశభక్తి కలిగిన కుటుంబాల నుండి వచ్చినవారికి మాత్రమే ఈ అవకాశం వుంటుంది. యూనివర్సిటీలో జాయిన్ చేసుకునే ముందే వారి గత చరిత్రల గురించి పరిశీలన జరిగిపోతుంది. జాయిన్ అయిన క్షణం నుండి ఎటువంటి రిమార్క్సు లేకుండా అంచనాలకు మించిన ప్రతిభ కనబరచిన వారు కూడా ఈ ముగ్గురే. ప్రొఫెసర్ విశ్వంభర్ ఈ ముగ్గురి గత చరిత్రలను, విజ్ఞానాన్ని పరిశీలించి వారి సామర్థ్యానికి సంబంధించిన అంశాలను రికార్డు చేసిన విసిడిలను తయారుగా ఉంచారు. ఈ విసిడిల సమగ్ర వీక్షణం తరువాత భారత ప్రధాని వారిని ఇంటర్‌వ్యూ చేసిన అనంతరం అండర్ వాటర్ ల్యాబ్స్‌లో 16 వారాల పాటు ట్రైనింగ్‌కోసం పంపిస్తారు. భారతదేశం తరపున అంగారక స్పేస్ సిటీకి వెళ్లవలసినది కూడా ఈ ముగ్గురే.

ప్రొఫెసర్ విశ్వంభర్‌కి పదిమంది సభ్యులు కలిగిన గూఢచారి యూనిట్ వుంటుంది. స్టూడెంట్స్‌కి సంబంధించిన భూత, వర్తమాన చరిత్రలను క్షుణ్ణంగా పరిశీలించడం వీరి పని. తాత ముత్తాతల కుటుంబాల చరిత్ర కూడా రికార్డు చేయబడుతుంది. కానీ ప్రొఫెసర్ విశ్వంభర్ దృష్టిని దాటి ఒక పొరపాటు జరిగిపోయింది. జరగబోయే మారణహోమానికి గతంలో ఎక్కడో అంకురార్పణ కూడా జరిగిపోయింది.

***

డాక్టర్ మేఘన తన లైబ్రరీలో కూర్చుని న్యూస్ పేపర్ చూస్తోంది. 'ముఠా కక్షల కారణంగా శత్రువులు చిలిపిగా గుడ్లన్నీ ఉడకబెట్టి ట్రేల్లో పేర్చారని' ఓ విలేఖరి రాసారు. మేఘన మాత్రం వారి అభిప్రాయంతో ఏకీభవించడంలేదు. ఊహకు అందని దేదో జరగబోతోంది. ఎంతటి బలమైన శత్రువైనా రాత్రికి రాత్రి ఇలాంటి పని చేయలేడు. 'ఇక్కడ ఏవో తెలియని వింతలు జరుగుతున్నాయి. పూర్తిస్థాయి ప్రమాదంలోకి అడుగుపెట్టకముందే ప్రభుత్వదృష్టికి తీసుకెళ్లాలి' అన్న ఆలోచన వచ్చిందే తడవుగా కోనసీమలో జరిగినప్రతి ఒక్క సంఘటననీ పరిశీలించింది. మరికొన్ని వివరాలు తన ఆలోచనలు కలిపి ఓ నోట్సు తయారుచేసి ప్రధానికి పంపించాలని అనుకుంది.

***

ఆ రోజు పౌర్ణమి. ఆకాశం మేఘాలతో నిండి వుంది సూర్యుడు ఉదయించక ముందే. వర్షం ప్రారంభమయింది. ఉరుములు, మెరుపుల మధ్య సన్నగా చినుకు చినుకుగా కురుస్తోంది వాన. సాయంత్రం అయినా తగ్గలేదు. సాయంత్రం ఆరుగంటల తరువాత గాలి ఉధృతి పెరిగింది. చెవులు చిల్లులుపడే వికృత శబ్దాలతో పిడుగులు పడుతున్నాయి. ఎత్తయిన చెట్లన్నీ కాలి బూడిదైపోతున్నాయి. భయపడేవారికి మాత్రం ప్రళయ సంకేతంలా అనిపిస్తోంది. మరో గంట గడిచింది. ఏడు గంటల వార్తలు చూస్తున్నారు ఊరు ప్రజలంతా. మేఘన కూడా చూస్తోంది. టీవీలో ఫ్లాష్ న్యూస్ వెలువడింది. మరి కొద్ది క్షణాల్లో భారత దేశ ప్రధాని కోనసీమ ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడబోతున్నారని.

మేఘన ఆశ్చర్యంతో చూస్తోంది. అంతలో టీవీ స్క్రీన్‌మీద ప్రధాని రాహుల్ ప్రత్యక్షమయ్యారు. ఎప్పుడూ చలాకీగా వుంటూ చిరునవ్వుతో దర్శనమిచ్చే ప్రధాని ముఖం కళ తప్పింది. ఆయన విచార వదనం ఎదుటివారికి భయం కలిగించేలా వుంది. ఓ దేశ ప్రధాని దేని గురించో భయపడుతున్నారని తెలిస్తే సామాన్య ప్రజల గుండెల్లో భయ కంపనలు ప్రారంభమవుతాయి. ఎంతటి విషమ పరిస్థితిల్లోనూ ధైర్యంగా, నిబ్బరంగా వుండే ప్రధానే కావాలని కోరుకుంటాడు. రాహుల్ అలాంటివారే. కానీ ఆ రోజెందుకో కళ తప్పింది ఆయన వదనం. దేశానికి ఏదో ఉపద్రవం సంభవించబోతోంది అన్నట్లు భయం భయంగా టీవీల వంక చూస్తూ 'ప్రధాని ఏం చెబుతారో?' అని చెవులు రిక్కించారు ప్రజలు. ప్రధాని కోనసీమ ప్రజలందరిని ఉద్దేశించి మాట్లాడడం ప్రారంభించారు. డాక్టర్ మేఘనకు అమితాశ్చర్యం కలిగించిందా దృశ్యం. 'ప్రధాని రాహుల్ ప్రక్కనే ప్రొఫెసర్ విమల్ పాండ్యన్ ఉండడం ఏమిటా?' అని.

ఆమె ఆలోచనల్ని ఛేదిస్తూ ప్రధాని మాటలు వినిపించాయి.

"ఆంధ్రదేశంలో సైబర్ సిటీలకు, ఫ్యాషన్ టెక్నాలజీ, కంప్యూటర్స్‌కు దూరంగా ఉన్న సీమ కోనసీమ. టెక్నాలజీలో సాధించలేనివెన్నో ఈ సీమ రైతులు సాధించారు. ప్రపంచంలోని ఎన్నో దేశాలకు ఈ సీమ ద్వారా అత్యంత విలువైన ఆహార పదార్థాలు ఎగుమతి చేయబడుతున్నాయి. ఎరువులు, పురుగు మందులు వాడకుండా పంటలు పండించడం ఇక్కడి ప్రత్యేకత. నిజమైన పోషకాహార విలువలు కలిగిన పంటలు పండించడంవల్ల సీమలో చాలామంది ధనవంతులయ్యారు. కానీ ఇప్పుడు మీ అందరికీ ఊహించలేని నష్టం వాటిల్లబోతున్నది. ప్రతి ఒక్కరు తమ స్థానాల్ని, ఆస్తిని కోల్పోబోతున్నారు"

ప్రజల్ని భయభ్రాంతుల్ని చేసే విషయాలు స్వయంగా ప్రధానే చెప్పడం గమనించిన మేఘన తాను ఊహించినట్టుగానే ప్రమాదం అంచున ఉన్నది సీమ అని గ్రహించింది. గంటల్లోనా? రోజుల్లోనా అని ఆలోచిస్తోంది.

"ఈ ఘోర ప్రమాదాన్ని ఆపగలిగే ఛాన్స్ వెయ్యికి ఒక్క వంతు మాత్రమే ఆ ప్రయత్నం జరుగుతుంది. కాపాడే పరిస్థితులకు మన సైన్స్ ఒక సంవత్సరకాలం వెనుకబడి వుందని నా అనుమానం. అయినా మీరెవరూ దిగులు చెందక్కర్లేదు. మీరు కోల్పోయిన ఆస్తులు తిరిగి ఇవ్వలేకపోయినా, మీ అందరి జీవిత కాలానికి తగినంత ఉపాధి కల్పించగలనని అనుకుంటున్నాను. వారంరోజుల్లోగా మీరంతా ఈ సీమను వదిలిపెట్టి వెళ్లిపోవాలి" ప్రధాని ఇంకా ఏదో మాట్లాడబోయి గొంతు పెగలక ఆగిపోయారు.

ప్రక్కలో బాంబు పేలినట్టు అదిరిపడ్డారు గ్రామస్తులంతా.

స్క్రీన్ మీద ప్రొఫెసర్ విమల్ పాండ్యన్ ముఖం స్పష్టంగా కనిపిస్తోందిప్పుడు. ఆయన ముఖంలో ఆందోళన మరింత స్పష్టంగా కనిపిస్తోంది.

డాక్టర్ మేఘన ఊహించినదే జరగబోతోందా? అదే చెప్పబోతున్నారా? ఈ సీమ థార్ ఎడారిలా మారబోతోందా? ప్రొఫెసర్ విమల్ పాండ్యన్ పెదవి విప్పారు.

విమల్ పాండ్యన్ ప్రసంగం స్వచ్ఛమైన ఇంగ్లీషులో వుంది. విద్యాసాగర్ అనే ఆంధ్రా సైంటిస్ట్ ఆ స్పీచ్‌ని తెలుగులోకి అనువదిస్తున్నారు.

"ప్రధానమంత్రి మాట్లాడింది మీకు సరిగ్గా అర్థం అయి ఉండకపోవచ్చు. జరగబోవు భవిష్యత్ ప్రమాదాన్ని సూటిగా మీకు చెప్పడానికి సందేహించారు. ఒక సైంటి

స్టుగా నేను జరగబోవు దారుణాన్ని మీకు వివరంగా తెలియజేసుకోవాల్సి వుంది. మరో 230 గంటల్లో...

★★★

హిందూ మహాసముద్రం. ఇంటర్నేషనల్ జోన్.

సమయం రాత్రి 9 గంటలు దాటింది. క్షణక్షణం ఆవిరైన నీటి బిందువులు మేఘాల రూపంలో సంచరిస్తూ అప్పుడప్పుడు వీచే చల్లగాలికి చలించి వాటి అసలు రూపు ధరించి సముద్రుడి మీదకు దాడి చేస్తున్నాయి. భారత్, అమెరికా, చైనా దేశాలకు చెందిన సబ్‌మెరిన్ సముద్రం ఉపరితలం మీదకు సర్రున దూసుకువచ్చింది. పెద్దసైజు తిమింగలంలా ఉందది. నీటి ఉపరితలం మీదకు వచ్చిన మరుక్షణం అమెరికన్ సైంటిస్ట్ బోర్డర్ సబ్‌మెరిన్ పై భాగంలోకి ప్రవేశించాడు. ఆకాశంలోకి చూసాడు. చినుకు చినుకుగా వాన కురుస్తోంది. టైమ్ చూసుకున్నారు. ఇంకో పది నిముషాల్లో సైంటిస్టులు రావచ్చు. హిందూ అండర్ వాటర్ లేబొరేటీస్ ఇంటర్నేషనల్ యూనిట్‌కి సంబంధించినంతవరకూ బోర్డర్ ఘనత వహించిన సైంటిస్ట్. రెండు రోజుల క్రితం ఒక బ్యాచ్‌ను ఎడ్యుకేట్ చేసి స్పేస్ సిటీకి పంపించాడు. ఇప్పుడు మరో బ్యాచ్ కోసం ఎదురుచూపులు చూస్తున్నాడు. అతను అమెరికా నుండి వచ్చి కొన్ని సంవత్సరాలైంది. ఇప్పుడు వచ్చే బ్యాచ్‌కు ట్రెనింగ్ పూర్తయితే బోర్డర్ తిరిగి అమెరికా వెళ్లిపోవచ్చు. అతని ఆలోచనలకు అంతరాయం కలిగిస్తూ చీకటి మేఘాల్ని చీల్చుకుని వేగంగా దూసుకువస్తున్న హెలికాప్టర్ కనిపించింది ల్యాండింగ్ పొజిషన్ చూపిస్తూ. లైట్స్ ఆన్ చేసాడు. హెలికాప్టర్ ఉండి దిగుతున్న సైంటిస్టులకు స్వాగతం పలుకుతూ విష్ చేసాడు. ఇండియా నుండి ముగ్గురు, అమెరికా, చైనాల నుండి నలుగురు మొత్తం ఏడుగురు బ్యాగ్స్‌తో హుందాగా కిందకి దిగారు. చిరునవ్వుతో అందర్నీ రిసీవ్ చేసుకున్నాడు. షేక్ హ్యాండ్ ఇస్తుండగా చివరిగా తగిలిన స్పర్శ అతన్ని ఉలిక్కిపడేలా చేసింది. వెచ్చగా, హాయిగా ఉందది. అలాంటి అనుభూతి కలిగి చాలా సంవత్సరాలు దాటింది. అలాంటి అనుభవం అందించింది ఎవరా అని తల పైకెత్తి చూసాడు.

అంతలో... "ఐయామ్ ప్రియాంకా సార్" అన్న మాటలు ముగ్ధమనోహర రూపం పెదవుల నుండి మంజీరనాదంలా వినబడ్డాయి.

సబ్‌మెరీన్ లోపలి భాగంలోకి ఒక్కరొక్కరుగా ప్రవేశించగానే పైన డోర్ ఆటోమాటిగ్గా లాక్ అయిపోయింది. మరుక్షణమే వారిని అక్కడికి చేర్చిన హెలికాప్టర్ చీకట్లో పెద్ద శబ్దంతో దూసుకుపోయింది. అందరూ లోపలికి ప్రవేశించిన తరువాత "డియర్ సైంటిస్ట్స్! డిన్నర్‌కి కూర్చోవడానికి ముందు మీకు కొన్ని ముఖ్యమైన విషయాలు చెప్పాలి" అన్నాడు బోర్డర్. బోర్డర్ చూపించిన రౌండ్ టేబుల్ ముందు అందరూ రిలాక్స్‌డ్‌గా కూర్చున్నారు. వారు కూర్చున్న రూమ్‌లో చుట్టూరా పెద్ద పెద్ద స్క్రీన్స్, ప్రొజెక్టర్స్ అమర్చి వున్నాయి.

"మీ దగ్గర వున్న సెల్‌ఫోన్స్‌గానీ మరి ఏ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలుగానీ మన ఉనికిని పట్టిస్తాయి. వెంటనే వాటిని స్మాష్ చేయండి. మనం అండర్ వాటర్ లేబొరేటరీస్‌లో ప్రవేశించిన తరువాత పదహారువారాలపాటు ఎవ్వరితో కమ్యూనికేషన్ ఉండకూడదు ఒక్క ప్రధానితో తప్ప. ట్రెనింగ్ పూర్తయిన తరువాత ఒక్కరోజు మీకు సన్నిహితులైన ఒక్కరిని మాత్రం కలవడానికి అనుమతి లభిస్తుంది. అదో సీక్రెట్ ప్లేస్‌లో ఏర్పాటు చేయబడుతుంది. సంభాషణలు నిర్దేశించబడి ఉంటాయి. దానికి విరుద్ధంగా ప్రవర్తించినవారు ఖచ్చితంగా నిర్జీవులు కావాల్సిందే. పరిస్థితులు అనుకూలంగాలేని పక్షంలో ఆ ఒక్కరోజు కూడా మీకు ఆప్తుల్ని కలిసే అవకాశం ఉండదు. మీరు కొన్ని రోజులపాటు అత్యంత ప్రమాదకరమైన వాతావరణంలో గడపబోతున్నారు. అక్కడ 60 నిముషాలకు మించిన నిద్ర మృత్యువుని ఆహ్వానిస్తుంది. అందువల్ల మీ యోగ విద్యలు ఉపయోగించి నిద్రను అధిగమించాల్సి వుంటుంది. మరో ముఖ్య విషయం ఏమిటంటే సెక్స్ ప్రేరేపణలు కలగకుండా చూసుకోవాలి. అది మీ యవ్వనాన్ని తునాతునకలు చేస్తుంది" బోర్డర్ చెప్పిన విషయాలన్నింటినీ ఆసక్తిగా వింటున్న సైంటిస్టులు అప్పుడే స్క్రీన్‌మీద ప్రొజెక్ట్ అయిన దృశ్యాన్ని చూసి ఉలిక్కిపడ్డారు. వెన్నులోంచి వణుకు కూడా ప్రారంభమయింది.

★★★

దాదాపు 20 నిమిషాలు హాల్లో గడిపిన హిమసమీర ఎవ్వరూ లోపలికి ప్రవేశించలేదని నిర్ణయించుకుని బెడ్‌రూమ్‌లోకి వెళ్లి డోర్ లాక్ చేసింది. ఆమె ముక్కుపుటాలు ఏదో వాసనను పసిగట్టడానికి ప్రయత్నిస్తున్నట్లు కదిలాయి. ఆమె వాడే సోప్, సెంట్ వాసనలు తప్ప మరో వాసనను పసిగట్టలేకపోయిందామె నాసిక.

బెడ్ క్రింద భాగంలో నేలమీద పొంచి ఉన్న భార్గవ్‌ను పసిగట్టలేకపోవడానికి కారణం ఆమె వాడే సోపు, సెంటు అతనూ వాడాడు. బెడ్‌లైట్ కూడా వెయ్యకుండానే ఆమె బెడ్ మీదకు జారిపోయింది. కనీసం లైట్ వేసుంటే కనబడేది భార్గవ్ నీడ. అదే ఆమె పాలిట మృత్యునీడ. హిమసమీర బెడ్‌మీద వాలిన మరుక్షణమే మిన్నాగులా కదిలిన భార్గవ్ ఆమె మీదకు ఉరికాడు. వేగంగా కదిలి పదునైన కత్తిని ఆమె కంఠంమీద ఉంచాడు. చీకట్లో పోరాటం ప్రారంభమైంది.

కత్తితో గొంతు చీల్చే అవకాశం ఉన్నా ఆమెను గాయపరచటం తన ఉద్దేశం కాదనట్లు పెనుగులాడుతున్నాడు భార్గవ్. అప్పటికే రివాల్వర్ అందుకున్న హిమసమీర ధన్...ధన్...ధన్...మని మూడు రౌండ్లు కాల్చింది. భార్గవ్ కాలిపిక్కను రాసుకుంటూ రెండు బుల్లెట్లు చెవిని తాకుతూ మరో బుల్లెట్ దూసుకుపోయాయి. గుండెల్లోకి బుల్లెట్ పంపించే అవకాశం ఉన్నా అతన్ని చంపే ఉద్దేశం ఆమెకు లేనట్లుంది.

హిమసమీర భార్గవ్ పట్టు నుండి ఒక్క ఉదుటున విదిలించుకుని అతన్ని ప్రక్కకు తోసి ఠక్కున లేచి నిలబడింది. స్ప్లిట్ సెకండ్ రెండు చేతులను కత్తుల్లా చాచి భార్గవ్ మెడమీద బలంగా కొట్టింది. మరొకరైతే ఆ దెబ్బకు మృత్యువును కౌగిలించుకోవాల్సిందే. కానీ భార్గవ్ మెలకువగా ఆమె చేతుల కదలికల నుండి తప్పుకుని బలమైన దెబ్బను కాచుకుని రెండు కాళ్లు ఎత్తి ఆమె నడుముచుట్టూ చక్రబంధం వేశాడు. హిమసమీర కోపంతో బుసలు కొడుతూ బుల్లెట్ దెబ్బతిన్న భార్గవ్ ఎడమ చెవిని కొరికింది. చెవి ఊడిపోయి ఆమె నోట్లోకి వచ్చేసిందా? అన్నంత రక్తం చివ్వున చిమ్మింది. 'ఆమెను గాయపరచకూడదు' అనుకోవడం ఎంత బుద్ధి పొరపాటో అతను గ్రహించేలోగా చెవిని కోల్పోవాల్సి వచ్చింది. ఇక ఆలోచించలేదు భార్గవ్. ప్యాంటు వెనుక భాగంలో అమర్చిన మెటల్‌రాడ్ అందుకుని ఆమె తలపై బలంగా కొట్టాడు. రక్తం చివ్వున చిమ్మింది. భార్గవ్ అనుకున్నట్లుగా ఆమె స్పృహ కోల్పోలేదు. జస్ట్ ఒక్క క్షణం కన్నులు మూసిందంతే. కానీ అరక్షణం చాలు భార్గవ్‌కి రక్తం కారుతున్న ఆమె నోటిలో ఓ టాబ్లెట్ వేసి నోరు, ముక్కు ఒకేసారి మూసి ఒక క్షణం తరువాత నోటిమీద చెయ్యి తీశాడు అంతే. ఒకే గుటకలో టాబ్లెట్ ఆమె గొంతులోకి జారిపోయింది. స్పృహ కోల్పోయింది హిమ సమీర.

హిమసమీర తలమీద తగిలిన గాయాన్ని పరీక్షించాడు. ఎత్తుగా వాపు, వెచ్చగా రక్తం చేతికి తగిలింది. తల చిట్లిపోవడం వల్ల రక్తం ఎక్కువగానే కారుతుంది. ఈ వృత్తిలో ఉన్నవారికి అదేమాత్రం ప్రమాదకరమైన గాయం కాదు. 'గమ్యస్థానం చేరుకున్న తరువాత ఫస్ట్ ఎయిడ్ చెయ్యవచ్చులే' అనుకున్నాడు

భార్గవ్ చేరుకోవాల్సిన ప్రదేశం ఆ బంగళాకి ఒక కిలోమీటరు దూరంలోనే ఉంది. ఇక్కడ నుండి ఎలా బయటపడాలి? అన్న ఆలోచన ప్రారంభమైంది. అతి త్వరగా ఇక్కడ నుండి బయటపడాలి. ఖాన్ బహద్దూర్ అనుచరుల నిఘా ఉండవచ్చు. బంగళా ముందు భాగం నుండి బయటకు వెళ్లటం అవివేకమే. కానీ వెనుకభాగంలో ఎత్తయిన ప్రహారీగోడ. అయినా వెనుకభాగం నుండే బయటపడాలి అని నిర్ణయించుకున్నాడు. అతి తేలిగ్గా కనపడుతూ అకస్మాత్తుగా దాడి చేసే మృత్యువు పొంచి ఉండే మార్గంలో వెళ్లడం కంటే రిస్కీ దారిలోనే వెళ్లాలని, అదే అతని ప్రాణాలు చాలాసార్లు చావురేఖ నుండి బయటపడేసిందని అతనికి తెలుసు.

హిమసమీరను ఏజెంట్ భార్గవ్ కిడ్నాప్ చేయడం హిమసమీర పేలస్‌లో మాధవీప్రియ అడుగుపెట్టడం అనేదే ఖచ్చితమైన ప్లాన్. మాధవీప్రియ బంగళాలోనికి అడుగుపెట్టడం కొన్ని రోజులు హిమసమీరలా ఉండిపోవడం మిగిలి ఉంది. పథకం ప్రకారం మాధవీప్రియ సిద్ధంగా ఉంది కూడా. ఏజెంట్ భార్గవ్ హిమసమీరను భుజం మీద వేసుకుని బెడ్‌రూమ్ నుండి వెనుక గుమ్మం దగ్గరకు వచ్చాడు. అతని నడుము చుట్టూ ఉన్న నైలాను బ్యాగ్‌ను నేలమీద ఉంచి ఆమెను అందులో కూర్చోబెట్టాడు. నాలుగు ప్రక్కలా ఉన్న జిప్స్ పైకి లాగాడు. బ్యాగ్‌కి ఎడమవైపు భాగంలో ఆమె నాసిక ఉన్న ప్రాంతంలో చిన్న రంధ్రాన్ని చేసి భుజాలకు తగిలించుకున్నాడు. ఇప్పుడు

బ్యాగ్‌లో ఉన్న ఆమె శరీరం అతని వీపుని ఆనుకుని ఉంది. శబ్దం రాకుండా జాగ్రత్త పడుతూ డోర్ తీశాడు. చీకటిలో కళ్లు చిట్లించి చూశాడు. బంగళా వెనుకభాగంలో ఉన్న ప్రదేశాన్నంతా పరిశీలించాడు. దూరంగా ఉన్న చెట్ల గుబురు మధ్య నుండి రెండు కళ్లు తనను గమనిస్తున్నట్లు అనిపించింది. కదలకుండా ఊపిరి బిగబట్టి నిలబడ్డాడు. 'అప్పుడే ఖాన్ బహద్దూర్ ఎటాక్ ప్రారంభించాడా?' అన్న ఆలోచన కలిగింది తనికి.

***

13వేల 8 వందల నిమిషాల్లో!! 8 లక్షల 28వేల సెకన్లలో!!

కోనసీమలో ఉన్న నీటిబిందువులన్నీ ఆవిరైపోబోతున్నాయి. చెట్లన్నీ బూడిద కుప్పలుగా మారబోతున్నాయి. పచ్చదనం కనుమరుగై ఎడారికాబోతుంది. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించింది. డాక్టర్స్, ట్రెయిన్డ్ నర్సస్, ఆయాలు, వాలంటీర్స్‌ను వెంటనే పంపించడానికి నిర్ణయం జరిగింది. కేవలం ప్రమాదాన్ని అంచనా వేసి ఊహామాత్రంగా ముందు జాగ్రత్త కోసం చేస్తున్న ఆలోచన కాదది. నమ్మలేని నిజం. జరగబోయే సత్యం. సైన్సు, సాక్ష్యాలు ధృవపరచిన పెనుముప్పు. ఈ హెచ్చరికను పాటించి ఊరు ఖాళీ చేయడానికి కావలసిన సన్నాహాలు చేయండి. జైహింద్'' అంటూ పాండ్యన్ తన ప్రసంగాన్ని ముగించాడు.

ఆందోళనతో కేకలు పెట్టారు కోనసీమ ప్రజలు. జరగబోయే ప్రమాదం ఊహతోనే. వారి గుండెలు మండిపోయాయి. విలపిస్తున్నారు. పెద్దపెద్దగా ఏడుపులు ప్రారంభం అయ్యాయి. అప్పటికప్పుడే ఊరి పెద్దలు సమావేశం అయ్యారు. ఊరు వదలి పారిపోవడానికి కొంతమంది యువతీయువకులు తమ వంతు సహాయం చేస్తామన్నారు. "ఈ మట్టిలోనే పుట్టాం. ఈ మట్టిలోనే కలసిపోతాం'' అంటున్న కొంతమంది వృద్ధుల్ని కన్విన్స్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. పేదా గొప్ప తారతమ్యం లేకుండా ఊరి జనం అంతా సమానమైన కష్టాల్లో పడ్డారని కాబోలు అక్కడ ప్రతి అంగుళంలో ధారలుగా కన్నీళ్లు, వరదలుగా రక్తం కారుతున్నట్లుంది. ఎవరి ప్రయత్నం వాళ్లు చేస్తున్నారు.

డాక్టర్ మేఘన సైన్సు పుస్తకాలు తిరగేస్తు హడావుడిగా ఎవరెవరికో ఫోన్ కాల్స్ చేస్తూ నోట్స్ ప్రిపేర్ చేస్తుంది.

ఓ గంట తర్వాత డాక్టర్ మేఘన మరోసారి తాను రాసిన మేటర్‌ని చదివింది. వెంటనే ఓ నెంబర్‌కి డయల్ చేసింది. అర్థరాత్రి సమయంలో కూడా. అవతల ఆ ఫోన్ లిఫ్ట్ చేయడం డాక్టర్ మేఘనకి సంతోషాన్ని కల్గించింది. ప్రొఫెసర్ వివేకానంద లైన్‌లోకి వచ్చారు.

"సారీ ఫర్ ది డిస్ట్రబెన్స్ సర్'' అంటూ కోనసీమలోని జరగబోవు మృత్యుహేలను వినిపించింది.

"ఈ క్షణం నుండే దీన్ని గురించి ఆలోచిస్తాను. నువ్వు వెంటనే బయలుదేరిరా'' అన్నాడు.

ఆ రాత్రి మేఘన ప్రొఫెసర్ వివేకానందకి ఫోన్ చేసి ఉండకపోతే ఈ కోనసీమ కాదు. యావత్ ప్రపంచం ఎడారిగా మారిపోయేది.

***


స్క్రీన్ మీద వేగంగా కదులుతున్న దృశ్యాలను చూసి భయభ్రాంతులైన సైంటిస్టులను చూస్తూ చెప్పాడు బోర్డర్ "అతి భయంకరమైన మూడవ ప్రపంచయుద్ధం ముగిసిన తరువాత అనేక మార్పులు జరిగి సైన్సు అభివృద్ధి చెందింది. ఆ యుద్ధంలో చాలా దేశాలు వరల్డ్ మ్యాప్ నుండి తొలగిపోయాయి. మిగిలినవి కొన్ని మిత్రదేశాలు వారి రక్షణ భారాన్ని ఇండియా, చైనా, అమెరికా దేశాలపై ఉంచాయి. అత్యంత శక్తిగల ఆయుధం సద్దాం ఉక్కు పాదాల క్రింద ఉండటం వల్ల శత్రుదేశాల్ని బెదిరించగలిగాడు. అతనికి అనుకూలంగా ఎన్నో కార్యక్రమాలు చేసుకున్నాడు. అసలు ఈ లాబరేటరీస్‌ని నిర్మించడానికి ముఖ్యమైన కారణం మరొకటి ఉంది. గ్రహాలన్నీ ఏకరాశిలో ప్రవేశించే సమయం ఆసన్నమయినపుడు సూర్యుడు భూమికి దగ్గరగా వచ్చే అవకాశం ఉంది. చాలామంది భవిష్యత్‌లో భ్రష్టులు చెప్పినట్లు జలప్రళయం సంభవించే సమయం కూడా అదే కావచ్చు....'' చెప్పుకుంటూ పోతున్నాడు బోర్డర్.

"ఎక్కువ కాలం నీటి అడుగుభాగంలో ఉన్న లాబ్స్‌లో గడపటం వల్ల బోర్డర్‌కి పిచ్చిగానీ ఎక్కి ఉంటుందేమోనని'' అనుకున్నారు.

నిజమైనా, అబద్ధమైనా, సాధ్యమైనా, అసాధ్యమైనా బోర్డర్ చెప్పింది విని ఆచరించమన్న ఇన్‌స్ట్రక్షన్స్ గుర్తుకు వచ్చాయి. వ్యతిరేకమైన పిచ్చి ఆర్గ్యుమెంట్స్ చేసే అధికారం లేదా యువసైంటిస్టులకు. వారి సందేహపు చూపుల్ని అర్థం చేసుకున్న బోర్డర్ చిరునవ్వుతో వారిని చూస్తూ చెప్పాడు. మేధావులు చెప్పే మాటలు మిడిమిడి జ్ఞానం కలిగిన సామాన్య మానవులకు అర్థంకాని వ్యర్థంలా వినిపిస్తాయి. కానీ మీరు సైంటిస్టులు. సామాన్యుల వలే ఆలోచించకండి అని.

ఓ బటన్ నొక్కాడు బోర్డర్ స్క్రీన్ మీద ఓ దృశ్యం ప్రత్యక్షమైంది. గుండ్రంగా తిరుగుతున్న భూమి కనిపించింది. అంతలోనే మిగిలిన గ్రహాలు ప్రత్యక్షమయ్యాయి. వాటి కక్ష్యలో అవి తిరుగాడుతున్నాయి. మెల్లగా దృశ్యం మారింది. గ్రహాలన్నీ ఏకరాశిలో ప్రవేశించే సమయానికి భూమికి దగ్గరగా సూర్యుడు కనిపిస్తున్నాడు. భూ ధృవప్రాంతాల్లోని మంచు కరగడం ప్రారంభమైంది. సముద్ర మట్టం పెరిగినట్లు కొన్ని అంకెలు సూచిస్తున్నాయి. అంతలో అంగారక గ్రహం మీద ఉన్న ఎక్విప్‌మెంట్ కనిపించింది. అందరు పరీక్షగా చూడడం ప్రారంభించారు.

అప్పుడు చెప్పాడు బోర్డర్ "అంగారక గ్రహం మీద నుండి మనం ప్రయోగం



చెయ్యబోతున్నాం'' అని.

యువ సైంటిస్టులందరూ సరిగ్గా ఆలోచించడం ప్రారంభించారని నిశ్చయంగా తెలుసుకున్న బోర్డర్ తను చెప్పదలుచుకున్నది వారికి చెప్పేశాడు.

***

గుడ్లగూబ అరుపు విన్న భార్గవ్ నవ్వుకున్నాడు. తనను పరీక్షగా చూసింది ఖాన్ బహద్దూర్ డేగకన్నులు కాదని తెలుసుకున్నాడు. అలా స్లోగా నడుస్తూ ప్రహరీగోడ వద్దకు చేరుకున్నాడు. చాలా ఎత్తుగా ఉందది. దాని మీదకు చేరుకోగల్గితే అవతలి వైపునకు దూకడం పెద్ద కష్టం కాదని తెలుసతనికి. గోడకు దగ్గరలో ఉన్న ఎత్తయిన అల్లనేరేడు చెట్టును పరీక్షగా చూశాడు. చెట్టుమీదుగా గోడ అంచును చేరుకోడానికి ఉన్న అవకాశాన్ని కళ్లతోనే అంచనావేశాడు. ఒక్క అంగుళం తేడా వచ్చింది ఆ తేడాయే ఒక్కోసారి ప్రాణాల్ని మృత్యువుకు దగ్గరగా చేరుస్తుంది. అతని బరువుకి నాలుగురెట్ల బరువుని సహితం తేలిగ్గా మొయ్యగల సామర్థ్యం ఉన్నవాడు కావడం చేత చెట్టు పైకి చేరుకోవడం పెద్ద కష్టం కాలేదు. అక్కడ నుండి గోడ పైభాగానికి చేరుకోవాలి. నరాల్లోని శక్తినంతటిని కాళ్లల్లోకి తీసుకుని బలంగా చెట్టుని తన్ని వేగంగా గోడ మీదకు జంప్ చేశాడు. భార్గవ్ అంచనా తప్పుకాలేదు. అన్నట్లు ఆ అంగుళం తేడా ప్రమాదంలో పడవేసేదే కానీ అతన్ని షూగ్రిప్ కాపాడింది. బాలెన్స్ అయ్యి గోడమీద నిలబడగలిగాడు. అవతల ప్రక్కకి దూకడం పెద్ద కష్టం కాలేదతనికి. చీకటిలో వేగంగా నడుస్తున్నాడు. ఒక్క కిలోమీటరు నడవడం అతనికి పెద్ద కష్టమేమీ కాదు. చకచకా నడుస్తూ మిలటరీ క్యాంపస్ దరిదాపుల్లోకి వచ్చేశాడు. అంతలో... ఎవరో గుంజి వెనక్కు లాగినట్లు సడెన్‌గా ఆగిపోయి చటుక్కున ఓ చెట్టుచాటుకి తప్పుకున్నాడు. ఒక్కక్షణం అతని చూపులు మిలటరీ కాంపస్ ఎదురుగా నిలబెట్టి ఉన్నవ్యాన్‌ని గమనించాయి. అంతలోనే ఆ వ్యాన్ సర్రున దూసుకుపోయింది. చెట్టు చాటు నుండి బయటకు వచ్చినభార్గవ్ చకచకా అడుగులు వేస్తూ క్యాంపస్ చేరుకున్నాడు. ఐడెంటిటీ కార్డు చూపించలేదతను కోడ్‌వార్డ్ ఉచ్ఛరించాడు. సెక్యూరిటీ గార్డు వైర్‌లెస్ సెట్లో ఏదో మాట్లాడి లోపలికి వెళ్లమన్నట్లు తల ఊపాడు అప్పటి వరకూ భార్గవ్‌కు గురిపెట్టి ఉంచిన మిషన్‌గన్‌ని కిందకు దింపుతూ.

లోపలికి ప్రవేశించిన భార్గవ్‌ని చూస్తూ విష్ చేశాడు మేజర్ తేజన్.

విష్ చేసి పలకరింపుగా నవ్వాడు భార్గవ్.

"సారీ మిస్టర్ భార్గవ్. యూ ఆర్ లేట్. దేవీప్రియను ఇప్పుడే హిమసమీర బంగళాకు పంపించాను'' అని నొచ్చుకున్నాడు మేజర్.

పదిక్షణాలు లేటుగా రావడం వల్ల మాధవీప్రియకు చెప్పాలనుకున్న విషయాలు చెప్పలేకపోయాడు. ఎసైన్‌మెంట్‌లో ప్రతి సెకనూ ఎంత విలువైనదో అతనికి తెలుసు. మేజర్ పది క్షణాలు ఆలస్యంగా మాధవీప్రియను పంపించవచ్చు. కానీ ఆ పది క్షంల ఆలస్యం ఆమెను మృత్యుఒడిలోకి చేర్చవచ్చు. ఈ వృత్తిలో ఉన్న వారు మాత్రమే క్షణాలను కూడా ఎంతో జాగ్రత్తగా వాడుకుంటారు. ఆ బంగళాలో ప్రవేశించిన క్షణం నుండి మాధవీప్రియతో ఎటువంటి కమ్యూనికేషన్ ఉండదు. ఆమెను కలువలేకపోయినందుకు కాస్త బాధపడ్డాడు భార్గవ్.

భార్గవ్ ఆవేదనని గుర్తించిన మేజర్ చిరునవ్వుతో అన్నాడు. "భార్గవ్ భయపడకు నీ చెల్లాయికి ఏంకాదులే. ఆమె నీ కంటే ఘటికురాలు. నువ్వు ఇక్కడకు వచ్చే దాకా ఎదురుచూసేదే కానీ నీకేమయినా ప్రమాదం సంభవించిందేమోనన్న ఆలోచనతో బయలుదేరుతానంటే నేనే పంపించాను'' అంటూ భార్గవ్ భుజానికున్న బ్యాగ్‌ని తట్టి "ముప్పతిప్పలు పెట్టి ముడుచుకుని నిద్రపోతున్నావా సమీరా?'' అన్నాడు.

అంతలో గార్డు లోపలికి ప్రవేశించి మేజర్‌కి సెల్యూట్ చేసి "వ్యాన్ రెడీసార్'' అన్నాడు. భార్గవ్‌ని చూస్తూ "కమాన్ హర్రియప్'' అన్నారు మేజర్.

భార్గవ్! కనులతోనే మేజర్‌కి గుడ్‌బై చెప్పాడు. భార్గవ్ బయటకు వచ్చిన మరుక్షణం వ్యానులో కూర్చున్నారు. అది ఢిల్లీ పొలిమేరల వైపు దూసుకుపోయింది.

***

ఎర్రటి రక్తాన్ని రుచి చూడడానికి ఆరాటపడుతున్న డ్రాకులా కోరల్లా ఉన్న పదునైన బ్లేడ్ ఇప్పుడు భార్గవ్ చేతుల్లో ఉంది. ఆ గదిలో ఉన్న ఆరు అడుగుల టేబుల్ మీద స్పృహ లేని స్థితిలో ఉంది హిమసమీర. ఎన్నడూ ఊహించనంటువంటి పరిస్థితిలో భార్గవ్ ఉన్నాడు. మనస్సులో ఏదో అలజడి చెయ్యకూడదని పని చేస్తున్నప్పుడు కలిగే ఆందోళన అతని ముఖంలో స్పష్టంగా కనిపిస్తుంది. ఒక భారతీయ పౌరునిగా భారతదేశాన్ని కాపాడాల్సిన బాధ్యత సామాన్యులకే అంతో ఇంతో ఉంటుంది. అలాంటిది భారతదేశమే నమ్ముకున్న ఏజంట్ అతను. నూటికి నూరుపాళ్లు కాపాడవలసిన బాధ్యత అతని మీద ఉంది. ఎస్! ఎటువంటి పరిస్థితుల్లోను ఎటువంటి బంధాలకు లొంగనని ప్రమాణం చేసి ఉన్నాడు కూడా. కానీ ఒకప్పుడు హిమసమీర అతని గుండె లోతుల్ని తట్టి మరీ ప్రేమ కురిపించిందే. ఆమెను హింసించగలనా? కొన్ని క్షణాల పాటు అతని అంతరంగంలో ఘర్షణ జరిగింది. దేశభక్తి ముందు ప్రేమానుబంధాలు పటాపంచలైపోయిన మరు క్షణం భార్గవ్ చేతిలోని పదునైన బ్లేడ్ ఆమె మెడను తాకింది. రక్తం చివ్వున చిమ్మింది. స్పృహలో లేని హిమసమీర మూలుగు మాత్రం అతని గుండెను కోసింది. డెట్టాల్ వాటర్‌లో మునిగి ఉన్న కాటన్‌తో మెడమీద నుండి కారుతున్న ఎర్రటి రక్తాన్ని తుడిచి ప్లాస్టర్ వేశాడు. ప్లాస్టర్ వేసే ముందుగా గాటు పెట్టిన ప్రాంతంలో చిన్న ట్యూబ్ ఉంచాడు. ఆమె శరీరంలోని రక్తాన్ని చాలా వరకు తీసేశాడు. ఆమె చనిపోకుండా ఉండటానికి కావల్సినంత రక్తం మాత్రమే ఆమె శరీరంలో ఉందిప్పుడు. అందాలరాశి హిమసమీర ఒకప్పటి మిస్ ఇండియా. ఇప్పుడు దిష్టిబొమ్మలా ఉంది. ఆమె బ్రతికే ఉండాలి కానీ మానసికస్థితి సరిగ్గా ఉండకూడదనే ఉద్దేశంతో శారీరకంగా పూర్తి బలహీనురాలుగా చేశాడు. ఆమె పిరుదులను దాటిన తల వెంట్రుకల్ని భుజాల వరకు కత్తిరించి కురుల్ని దగ్గరగా చేర్చి రబ్బర్ బ్యాండ్ వేశాడు.

గంట క్రితం ఆమె వీపు మీద కొన్ని గుర్తులు వేశాడు. బోర్లించిన ఇడ్లీ ప్లేట్ మాదిరి ఉబ్బెత్తుగా బొట్టు బిళ్ల సైజులో ఉన్నాయవి. పిరుదులుపై భాగాన ఐదుచోట్ల ఆ గుర్తులున్నాయి. పసుపు పచ్చని ద్రవం ఉన్న సిరెంజ్‌ని మెడికల్ కిట్స్‌లో నుండి బయటకు తీసి ఓ గుర్తుమీద ఇంజక్ట్ చేశాడు. గుండెలవిసిపోయేలా కెవ్వుమందామె. ఒక్క క్షణం పాటు ఆమె శరీరం రెండంగుళాల ఎత్తుకు ఎగిరింది. భార్గవ్ కనుకొనల నుండి ఓ కన్నీటిచుక్క జారి ఆమె వీపు భాగాన్ని తాకింది.

'ప్లీజ్ లీవ్‌మీ!' అని మూగగా రోదిస్తున్నట్లుంది. మౌనంగా అతని పని అతను చేసుకుని పోతున్నాడు. శస్త్ర చికిత్సలో నిపుణుడైన వైద్యుడిలా ఉన్నాడిప్పుడు.

భార్గవ్ పొంచి ఉన్న మృత్యువు అదే ఆమె పాలిట శాపం.

కిట్‌లో నుండి లావుపాటి నీడిల్ బయటకు తీశాడు. సిరెంజ్‌కి కనెక్ట్ చేశాడు. ఎర్రగా ఉన్న పలుచని ద్రవాన్ని ఆమె వీపుమీద ఉన్న మరో గుర్తుపై ఇంజెక్ట్ చేశాడు. గొంతు పగిలిపోతుందా అన్నట్లు పొలికేక!! కనీస మానవత్వం కూడా లేని కసాయివాడిలా ఏమాత్రం చలించకుండా అదొక డ్యూటీలా చేస్తున్నాడు భార్గవ్. దాదాపు పదిహేను నిమిషాలు గడిచింది. ఎన్నో చిత్రహింసలు భరించింది హిమసమీర శరీరం. 'సోడియం ఫెంటాథాల్' ఇంజక్ట్ చేసినప్పుడు మాత్రం నోరు విప్పింది. అదే భార్గవ్ తొలి విజయానికి నాంది అయి కోనసీమను బూడిద కుప్పగా మారకుండా చేసింది.

ఆమె చెప్పినదంతా నోట్స్ ప్రిపేర్ చేశాడు. అద్భుతమైన బెర్ముడా ట్రయాంగిల్ రహస్యానికి సంబంధించిన వివరాలవి.

***

"మైడియర్ సైంటిస్ట్స్'' అంటూ హుందాగా ప్రారంభించాడు బోర్డర్. సిన్సియర్‌గా వినడానికి ప్రయత్నం చేస్తున్నట్లు రిలాక్స్‌డ్‌గా ఉన్న యువ సైంటిస్టులు కదిలారు. సూర్యునిశక్తికి లోబడి భూమి తన ధృవాన్ని మార్చకుండా ఉండేందుకు మన సైంటిస్టులు ఓ అద్భుతమైన ప్రక్రియను కనుగొన్నారు. దానికి 'యాంటీ గాడ్స్ గోల్డెన్ రేస్' అన్న పేరు పెట్టారు. ఈ ప్రయోగాన్ని చేయడానికి అనువైన ప్రదేశంగా అంగారకగ్రహాన్ని ఎన్నుకున్నారు. ఈ ప్రయోగంలో ఉపయోగించబడే ముఖ్యమైన ఖనిజం బంగారం కంటే ముఖ్యమైన ఉన్నతమైన ఎలిమెంట్స్ ఎన్నో ఉన్నాయి.

***

యువ సైంటిస్టులందరిలోకి మరింత చురుగ్గా వ్యవహరించే అశ్వద్ధామ మొట్టమొ

దటిగా ఓ డౌట్‌ని వ్యక్తం చేశాడు.

"సంపూర్ణ సూర్యగ్రహణం సంభవించే లోపే మెషీన్ పనిచెయ్యడం ప్రారంభ మయ్యే చాన్స్ ఉందా? ఉంటే దాన్ని ఏవిధంగా ఎదుర్కోవాలి?"

"వెరీగుడ్ మిస్టర్ అశ్వద్ధామా! మంచి ప్రశ్నే వేశావు. నిరంతరం మన స్టార్ ఏజెంట్స్ నిఘా విభాగం పనిచేస్తుంటుంది. ఈ క్షణం వరకూ వేరే ప్రత్యామ్నాయ మార్గాల్లో కావాల్సిన మెటీరియల్ లభించింది అన్న సమాచారం లేదు. కానీ ఐదవ తేదీన పాక్షిక సూర్యగ్రహణం సంభవిస్తుంది. అంతమాత్రం శక్తి సరిపోదు. మిగిలిన గ్రహాలన్నీ అను కూలంగా ఉండాలి. కాబట్టే బిటీవీ నైన్ పనిచెయ్యడానికి అవకాశం లేదని నిర్ధారిం చారు. ఏ అద్భుతమో జరిగి ఇది కొద్ది సెకన్ల పాటు పనిచేస్తే అంత ఎక్కువ స్థాయి ప్రమాదం జరగదని కూడా ఊహించారు"

అతని అనుమానానికి సరైన సమాధానం చెప్పగలిగిన బోర్డర్‌ని ఉత్సాహంగా చూస్తూ "థాంక్యూసార్" అన్నాడు అశ్వద్ధామ.

టీవీ స్క్రీన్ మీద కొన్ని దృశ్యాలు కదలాడుతుండగా యువ సైంటిస్టులందరూ నోట్స్ ప్రిపేర్ చేసుకోవడంలో మునిగిపోయారు. బోర్డర్ మాత్రం రిలాక్స్‌డ్‌గా కూర్చుని ఆలోచనలో పడ్డాడు. ప్రియాంకను చూసిన క్షణం నుండి పోయిన శక్తి తిరిగి వచ్చినట్లుగా అనిపిస్తుందతనికి. ప్రియాంక ఈ గ్రూపులో ఉండటం వల్ల సమయం కూడా తొందరగానే తరిగిపోతుంది. బోర్డర్ ఆలోచనా పరంపరలకు అడ్డు పడింది అశ్వద్ధామ కంఠం వినిపించింది.

"సార్ మీకు వివాహం అయిందా?"

అకస్మాత్తుగా అశ్వద్ధామ అడిగిన ప్రశ్నకు ఉలిక్కిపడ్డాడు బోర్డర్. అంతలోనే తేరు కుని "మైడియర్ ఫ్రెండ్స్ నాకు లిండా అనే ప్రియురాలు ఉంది. కూతురో, కొడుకో పుట్టి ఉండవచ్చు. కనీసం బిడ్డ ఎలా ఉంటుందో తెలీదు. మరో పిటీ ఏమిటంటే లిండాతో నాకు ఇంకా వివాహం కాలేదు" అన్న బోర్డర్ కనుకొనల్లో నిండి జారిన కన్నీటి బిందువుల్ని చూసి "సారీ సార్ అంతగా బాధించే ప్రశ్నలు ఎప్పుడూ అడిగి మిమ్మల్ని ఇబ్బంది పెట్టను" అన్నాడు అశ్వద్ధామ.

"ఇట్సాల్‌రైట్ మిస్టర్ అశ్వద్ధామ సమయం 11 గంటలు కావస్తుంది. డిన్నర్‌కి రెడీ కావడం మంచిది" అంటూ టేబుల్ మీద ఉన్న చిన్న బటన్‌ని ప్రెస్ చేశాడు బోర్డర్. డోర్ తెరుచుకోవడం కుక్ లోపలికి ప్రవేశించడం జరిగింది. బోర్డర్‌ని చూస్తూ "ఫుడ్ రెడీ సార్" అని చెప్పాడతను.

"నిలువ ఉంచిన టిన్నడ్ ఫుడ్ తినాలేమో" అనుకున్న యువసైంటిస్ట్‌లకు కుక్‌ని చూడగానే షడ్రుచులు గుర్తుకొచ్చాయి.

కొత్త సైంటిస్టులకు పరస్పర అవగాహనా కార్యక్రమం ఆ అర్ధరాత్రి విందుతో ప్రారంభం అయింది. విందు పూర్తి అయింది. బోర్డర్ కంఠం వినిపించింది. "మరో గంటలో మనం అండర్ వాటర్ లాబ్స్‌కు వెళుతున్నాం" అని.

అందరూ కంట్రోల్ రూంలోకి బోర్డర్ వెంట నడిచారు. అక్కడ స్క్రీన్‌మీద సబ్‌మెరిన్ ఎంత వేగంగా వెళుతుందో గమ్యస్థానానికి చేరుకోవడానికి ఎంత సమయం ఉందో తెలియజెప్పే అంకెలు కనిపిస్తున్నాయి. యాభై నిమిషాలు గడిచింది.

మరో అయిదు నిమిషాల్లో లాబ్‌కి చేరుకుంటారనగా సబ్‌మెరైన్ వేగం తగ్గి మెల్లగా మంచుపాములా ముందుకు సాగింది.

***

ఖాన్ బహద్దూర్ భారతదేశం మీద ప్రయోగించిన బ్రహ్మాస్త్రం హిమసమీర అయితే ఆ అస్త్రాన్ని మార్చి తిరిగి ఖాన్ బహద్దూర్ మీదకే పంపించాలని నిశ్చయించు కున్న భార్గవ్ ప్లాన్ అమలుకాబోతుంది. పెద్ద హాల్లో ఓ ప్రక్కగా ఉన్న ఆరు అడుగుల టేబుల్‌మీద హిమసమీర మత్తుగా నిద్రపోతోంది. నిద్రమత్తులో ఉలిక్కిపడి లేచిన చిన్నపిల్లలా వెక్కివెక్కి ఏడుస్తోంది. మృత్యువులా నిలబడి ఉన్న భార్గవ్ హిమసమీర శరరం మీద గాయాలను శుభ్రంగా తుడిచి ప్లాస్టర్ వేశాడు.

మృత్యుభయం ఎగిరెగిరి పడుతున్న ఆమె శరీరాన్ని ఆ టేబుల్ మీద నుండి లేవ నెత్తి కుడి ప్రక్కగా ఉన్న బాత్‌రూమ్‌లోకి తీసుకెళ్లి బాత్ టబ్‌లో పడుకోబెట్టాడు. ఎర్ర రంగు బాటిల్‌లో ఉన్న ద్రవాన్ని కొన్ని చుక్కలు టబ్‌లో వేసి గోరువెచ్చని నీళ్లు వచ్చే కుళాయి నాబ్ తిప్పాడు. సోప్ ఆయిల్, శాండిల్ ఆయిల్ బాత్ టవల్‌లో వేసి మెత్తటి స్పాంజిని ఆ నీటిలో ముంచి ఆమె శరీరంలోని ప్రతి భాగాన్ని సుతారంగా రుద్దసా గాడు. కొద్ది క్షణాల తరువాత హిమసమీరను ఓ పొజిషన్‌లో కూర్చోబెట్టాడు. ఆమె పళ్లను బ్రష్ చేశాడు. ఆ పని చేస్తున్నప్పుడు తెల్లటి నురుగుతో పాటు ఎర్రటి చిక్కని రక్తం కూడా బయటకు వచ్చింది. అతనిలో ఏ చలనం కలుగలేదు. రక్తపు మడుగులో సహితం ఈతకొట్టగల సామర్థ్యం, చెప్పలేనంత రాక్షసత్వం కనిపిస్తుందతని కళ్లల్లో. స్నానం పూర్తి అయిన తరువాత ఆమెను రెండు చేతుల్లో తీసుకుని బెడ్‌మీద పడుకోబె ట్టాడు. ఒక గ్లాసు నిండుగా ఉన్న యాపిల్ జ్యూస్‌లో కాస్త గ్లూకోజ్‌తో పాటు ఓ టాబ్లెట్ వేసి ఆమె గొంతులో పోశాడు. ఇప్పుడు అతను నర్సింగ్‌లో అనుభవమున్నవాడిలో కనిపిస్తున్నాడు. యాపిల్ జ్యూస్ ఆమె త్రాగటం పూర్తి అయింది. అతను డ్యూటీ అయి పోయినట్లు లేచి నిలబడి ఆమె పెదవుల మీద సున్నితంగా ముద్దు పెట్టుకుని "బెస్ట్ ఆఫ్ లక్ హిమసమీరా" అంటూ గది తలుపులు తెరుచుకుని చీకటిలో బయటకు నడి చాడు.

***

"డియర్ సైంటిస్ట్స్! ఖచ్చితంగా మీరు 112 రోజులు ఈ సముద్ర అంతర్భాగంలో గడపాల్సి ఉంటుంది" అని బోర్డర్ అంటుండగా స్క్రీన్ మీద దృశ్యంలో.

దాదాపు 500 మీటర్ల ఎత్తున్న వెండి తలుపులు కనిపించాయి. తలుపుల మీద హిందీ, ఇంగ్లీష్, చైనా భాషల్లో 'హిందూ అండర్ వాటర్ లేబొరేటరీస్ ఇంటర్నేషనల్ యూనిట్' అన్న ఎర్రని అక్షరాలు మెరుస్తూ కనిపించి క్షణంలో మాయం అయిపో యాయి. వెంటనే బోర్డర్ కోడ్‌వర్డ్స్ ఉచ్చరించాడు. ఏడు అడుగుల వెడల్పు, చాలా పొడవు గల వింత రంగులు వెదజల్లుతున్న రబ్బరు గొట్టం సబ్‌మెరిన్ పైభాగంలోని డోర్‌కి కనెక్ట్ అయింది. అప్పుడు స్క్రీన్‌మీద దెయ్యాలు వెంటాడి తలుపుల వెనుక భాగంలోని సెక్యూరిటీ విభాగం కనిపించింది. రాడార్లు, రాకెట్ లాంచర్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, వినూతనమైన యుద్ధ సామగ్రితో నిండి ఉన్న విశాలమైన ఆవరణ కూడా కనిపించింది. సబ్‌మెరిన్‌కి కనెక్ట్ అయిన గొట్టంలో అమర్చి ఉన్న నిచ్చెన ఎక్కుతూ ఒక్కరొక్కరూ ముందుకు కదిలారు. గొట్టం లోపలి భాగంలో వ్రేలాడుతున్న సన్నటి పంపుల ద్వారా ఆక్సిజన్ సరఫరా అవుతున్నట్లు తెలుస్తోంది.

అంతలో... ఎదురుగా కనిపించిన దృశ్యాన్ని చూసి మతిపోయింది. సముద్రంలో ఆకాశమంత కట్టడం, యూనివర్స్‌లోనే ఇంతవరకూ ఎవ్వరూ నిర్మించనటువంటి ఉక్కు భవనం, అత్యంత అద్భుతంగా కనిపించింది. ఆ భవనం పొడవు వెడెల్పులు తెలియడం లేదు. కంటిచూపుకి అందనంత వైశాల్యం. ఊహకే అందనంత ఆశ్చర్యం కల్గింది అందరికీ. సముద్ర అడుగుభాగంలో నీటిని తీసివేసి నిర్మించడం ఎలా సాధ్య పడిందో? అన్నీ ప్రశ్నలే. ఉక్కు తలుపులు తెరవబడ్డాయి. ఆకాశం తెరచుకున్నట్లు అనుభూతి కల్గింది. సైంటిస్టులందరూ లోనికి ప్రవేశించిన మరుక్షణం ఉక్కు తలు పులు మెరుపువేగంతో మూసుకున్నాయి. తలుపులు తెరచుకున్నప్పుడు మూసుకు న్నప్పుడు అస్సలు శబ్దం రాలేదు. బోర్డర్ వెనుకగా అందరూ నడుస్తున్నారు.

అంతలో అయిదు అడుగులు ఎత్తున్న గులాబిరంగు రోబో వంటి ఆకారం వారి ముందు ప్రత్యక్షమయింది. అది ఎటువైపు నుండి వచ్చిందో అర్థం కాలేదు. రాబో బోర్డ ర్‌ని విష్ చేసింది. అంతేకాదు మాట్లాడుతోంది. ప్రధాని రాహుల్ మీ కోసం లైన్‌లో ఉన్నారని తెలిపింది. బోర్డర్ వేగంగా నడిచి ఉక్కుతో చేసిన మెట్లు ఎక్కుతుండగా రోబో సైంటిస్టులందర్నీ పలకరించింది. నవ్వుతుంది కూడా. రోబో నవ్వు సంగీతం లాగ వినసొంపుగా ఉంది. మిషన్లు కూడా నవ్వడం నేర్చుకున్న సమయానికి మాన వులు చిరునవ్వుకి దూరం అయిపోతున్నారే అనుకున్నాడు అశ్వద్ధామ. అందర్నీ తన వెనుక రమ్మని చెప్పి చెయ్యి ఊపింది రోబో. ప్రియాంక తప్ప అందరూ రోబో చెప్పిన ప్రకారం నడుస్తున్నారు. లోపలి హాల్లో బోర్డర్ ప్రక్కనే కూర్చుంది ప్రియాంక. మరుక్ష ణమే నలువైపుల నుండి గాజుషట్టర్స్ రెప్పపాటు కాలంలో క్రిందకు జారాయి. ప్రత్యే కంగా తయారుచేయబడిన గాజుషట్టర్స్ మధ్య ఉన్నారిద్దరు. ప్రియాంక కూర్చున్న చైర్ మెల్లగా కదిలి ఓ స్క్రీన్ ముందు ఆగింది. అప్పుడు స్క్రీన్‌కు ఓ ప్రక్కగా ఉన్న కెమేరా ఆమెను చూస్తోంది. అంతలో స్క్రీన్ మీద "కోడ్‌వర్డ్ ప్లీజ్" అన్న అక్షరాలు కని

పించాయి. బోర్డర్ కోడ్ చెప్పి ఓ బటన్ ప్రెస్ చేశాడు. స్ప్లిట్ సెకెండ్‌లో స్క్రీన్ పైకి జరిగింది. అదే స్థానంలో మరో చిన్న స్క్రీన్ ప్రత్యక్షమైంది. వెంటనే కనిపించిన దృశ్యంలో ప్రధాని రాహుల్ బోర్డర్‌ని పలకరించి ప్రియాంకతో మట్లాడటం ప్రారంభించారు.

"సిస్టర్ హౌడు యుడూ?"

"బెటర్ యాస్ ఎవర్. ఐ వాంట్ టు సీ మమ్" అంది ప్రియాంక.

మరుక్షణమే తెరమీద ప్రియాంక తల్లి కనిపించింది. అంతలోనే వాయిస్ కట్ అయింది. ఎవ్వరైనా ఆప్తులను చూడవచ్చేగాని మాట్లాడే వీలుండదు. ఒక్క ప్రధాని తప్ప వేరెవరితో మాటలు ఉండవు. అంత కట్టుదిట్టమైన సీక్రెసీ మెయిన్‌టైన్ చేయబడుతుందక్కడ. సైంటిస్టులందరూ రోబో వెనుక నడుస్తుండగా ప్రియాంక కూడా వచ్చి వారిని చేరింది. రోబో ఓ వాహనం ముందు ఆగింది. పదిమంది మాత్రమే కూర్చుని ప్రయాణం చెయ్యగల ట్రాలీ లాంటిది. బంగారు రంగులో మెరుస్తుందది. రాబో సైగతో సైంటిస్టులందరు వాహనం ఎక్కి కూర్చున్నారు. ఏ విధమైన శబ్దం లేకుండా కదిలిందా వాహనం. వాతావరణ కాలుష్యం జరక్కుండా ప్రతి ఒక్కటీ అద్భుతంగా అత్యాధునికమైన పద్ధతిలో ఆపరేట్ చేయబడుతుందక్కడ.

పది నిమిషాల తరువాత వారు ప్రయాణం చేస్తున్న వాహనం లిఫ్టు ఉన్న చోటుకు వచ్చి ఆగింది. రోబో వెనుగ్గా అందరూ కిందకు దిగారు.

రోబో కోడ్ వర్డ్ ఉచ్ఛరించిన మరుక్షణం సన్నని మ్యూజిక్‌తో లిఫ్ట్ తలుపు తెరుచుకుంది. విశాలమైన గదిలా ఉందది. 10 చైర్స్ వృత్తాకారంలో అమర్చబడి ఉన్నాయి. లిఫ్ట్ లోపలికి ప్రవేశించి చైర్స్‌లో కూర్చున్నారు. స్ప్లిట్ సెకండ్‌లో కుర్చీలు వారిని కదలకుండా బంధించాయి. లిఫ్ట్ డోర్ మూసుకోవడంతో వేగంగా కదిలిందది. ఎంత వేగంగా వెళుతుందో అంచనా వేయడానికి ప్రయత్నించారు. లిఫ్ట్ వేగంగా వెళుతుంటే ఏం ఆధారం లేకుండా గాలిలో తేలిపోతున్న ఫీలింగ్ కలిగింది వారికి.

గమ్యస్థానానికి చేరినట్లు సిగ్నల్ వినిపించింది. రోబో కోడ్ వర్డ్ చెప్పగానే డోర్ తెరచుకుంది. అంతే. ఒక్కసారిగా ఊహించనంత వేడిగాలి వారి శరీరాలను తాకింది. భరించలేనంతగా ఉందా వేడి. అప్పటి వరకు చల్లని వాతావరణంలో ఉండి ఒక్కసారిగా కల్గిన ఈ మార్పుకి విపరీతమైన తలనొప్పి ప్రారంభమైంది. ఈ వాతావరణంలో ఉండలేం అన్నట్లు మొఖాలు పెట్టిన సైంటిస్టులను చూస్తూ "అంగారక రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఉన్న వేడిమిని ముందు ముందు మీరు తట్టుకోవాలంటే ఇప్పుడు ఇది భరించక తప్పదు. ఈ టెంపరేచర్‌కి మీ శరీరాలు అలవాటు పడ్డ తరువాత అంచెలంచెలుగా వేడిని పెంచే ప్రోగ్రాం కూడా ఉంది. ఆఖరి దశలో అంగారక రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఉన్నటువంటి టెంపరేచర్‌ని కూడా మీకు అనుభవంలోకి తీసుకురావాల్సి ఉంది" అంది రోబో. అప్పటివరకూ ఉత్సాహంగా ఉన్న వారి ముఖాల్లో ఏదో తెలియని భయం ప్రవేశించింది. తట్టుకోలేనంత వేడిగాలికి విపరీతమైన చెమటలు పట్టాయి. అంతకు మించి దాహంతో గొంతు ఎండిపోయింది. మండుటెడారిలో నడుస్తుంటే క్రింద, పైన అన్ని వైపుల నుండి నిప్పులు కురుస్తుంటే ఎలా ఉంటుందో అలా తయారైంది వారి పరిస్థితి.

"ఈ వేడిని తట్టుకోడానికి ప్రత్యేకమైన సూట్ ఉంది. అది అత్యవసర సమయాల్లో వాడుకోవచ్చు. మీరు మీ యోగవిద్యలకు పని కల్పిస్తే కొంత ఈ వేడిగాలి నుండి ఉపశమనం పొందవచ్చు. అప్పటికి కంట్రోల్ కాకపోతే ఓ క్యాప్సుల్ బాక్స్‌లు అందించింది రోబో.

"ఇక మీరు రెస్టు తీసుకోవచ్చు" అంటూ గోల్డ్ ఎడ్జిడ్ గ్లాస్ డోర్స్ కలిగి ఉన్న గదులను చూపించింది రాబో. ఆఫ్ సర్కిల్ ఆకారంలో ఉన్న గదుల వైపు నడిచారు సైంటిస్టులు.

ఎవరికి కేటాయించిన గదుల్లోకి వారే ప్రవేశించాలి అని చెప్పకుండానే తెలిసే విధంగా డోర్‌కి ఓ ప్రక్కగా ఉన్న స్క్రీన్‌మీద వెల్‌కమ్ అన్న అక్షరాలతో పాటు సైంటిస్టుల ఫోటోగ్రాఫ్ కనిపిస్తుంది. ఎవరి గదుల్లోకి వారు ప్రవేశించారు.

అశ్వద్ధామ రూమ్ లోపలికి ప్రవేశించి డోర్ వేద్దాం అనుకుంటుండగానే ఆటోమేటిక్‌గా డోర్ క్లోజ్ అయి లాక్‌ఐపోయింది. మరలా డోర్ తెరవడానికి ప్రయత్నించాడు. "కోడ్ వర్డ్ ప్లీజ్" అన్న మాటలు తియ్యగా వినిపించాయి.

డోర్ ఓపెన్ చేసి కోడ్‌వర్డ్ తనకింకా తెలియదు. లోపలి ప్రదేశాన్ని పరిశీలనగా చూశాడు. విశాలమైన గదిలో ఓ మూలగా వెండిలా మెరిసిపోతున్న బెడ్ షీట్ పరచిన డబుల్‌కాట్. దానికి ప్రక్కగా గోల్డ్‌కలర్‌తో ఉన్న టేబుల్, దాని మీద పెద్దసైజు బ్లాక్ బాక్సు ఉంది. రిఫ్రిజరేటర్ లాంటిదేమైనా ఉందేమోనని ఆశగా చూశాడు. అలాంటిదేం కనబడలేదు. స్నానాల గది కనిపించగానే పోయిన ప్రాణం తిరిగి వచ్చినంత ఆనందం కలిగింది. చకచకా వంటిమీద ఉన్న దుస్తుల్ని విప్పి షవర్ తిప్పబోయి అక్కడ రాసి ఉన్న అక్షరాలను చూసి మతిపోగొట్టుకున్నాడు. నాబ్ దగ్గర వాటర్ యొక్క టెంపరేచర్‌కి సంబంధించిన అంకెలు ఉన్నాయి.

ఉన్నదాంట్లో అతి తక్కువ టెంపరేచర్ రాసి ఉన్న అంకెమీదకు నాబ్‌ని తిప్పాడు. వెచ్చని ద్రవం పొగలు కక్కుతూ తలమీద నుండి శరీరం మీదుగా క్రిందకు జారింది. శరీరంలోని రక్తం అంతా ఒక్కసారిగా ఆవిరైనట్లు అనిపించి వెంటనే నాబ్‌ని వెకన్కు తిప్పి బయటకు వచ్చేశాడు. "తుడుచుకుందాం" అన్న ఆలోచన వచ్చేలోగా శరీరం మీద ఒక్క నీటి బిందువు కూడా లేకుండా ఆవిరైపోయింది.

భరించలేని వేడిని తట్టుకునేందుకు ఎయిర్ కూల్డ్ స్లీపింగ్ బ్యాగ్ ఉన్నదేమోనని గదంతా వెదికాడు. ఫ్చ్ కనిపించలేదు. "రోబో ఇచ్చిన క్యాప్సుల్ వేసుకుందాం" అన్న ఆలోచన వచ్చింది. కానీ ఆ పని చెయ్యలేదు. రాబో చెప్పిన సూట్ కనిపించింది. "అది కూడా వేసుకోకుండానే ఈ రోజు గడపాలి" అనుకున్నాడు.

దాహం వేస్తుంది. "మంచినీళ్లు త్రాగాలి" అన్న బలమైన కోరిక కలుగుతుంది. వాటర్ కంటైనర్ కోసం వెదికాయి అతని కళ్లు.

టేబుల్ మీద కనిపించిన బ్లాక్ బాక్స్ ఓపెన్ చేశాడు అంతే. వెచ్చటి ఆవిరి సెగలతో పొగలు వెలువడ్డాయి. రెండు నిమిషాల తరువాత బాక్స్‌లో ఉన్న ఫుడ్ అయిటమ్స్ కనిపించాయి. ట్రాన్సపరెంట్ మెటీరియల్‌తో తయారుచేసిన కంటైనర్స్‌లో ఉన్నాయవి. ఏ పూట ఏం తినాలో అక్కడ నియంత్రించబడి ఉన్నట్లుగా వాటి మీద అంటించి ఉంది. తినాల్సిన టైము, డేటు ముద్రించిన ప్రతి బాక్సు మీద బ్లడ్ గ్రూపుకూడా రాసి ఉంది. ఏయే పదార్థాలు ఎంతెంత తినవచ్చు కూడా తెలిపే లెక్కలు ఉన్నాయి.

బ్లాక్ బాక్స్‌లో మరోప్రక్క పేర్చి ఉన్న వాటర్ బాటిల్స్ కనిపించాయి. ఓ బాటిల్ ఓపెన్ చేసి గొంతులో పోసుకున్నాడు. అది మామూలు వాటర్ కాదని మెడికేటెడ్ వాటర్ అని అర్థమయిందతనికి. 16 వారాల ట్రైనింగ్ అంటే అతనేదో ఊహించుకున్నాడు కానీ ఇక్కడ శరీరతత్వాన్ని మార్చే చికిత్స జరగబోతుందని గ్రహించాడు. అండర్‌వాటర్ లాబ్స్ అంటే సముద్రగర్భంలో చల్లని నీటిలో హాయిగా మత్స్యకన్యల నడుమ స్విమ్మింగ్ చేయడం భ్రమ అని తెలుసుకున్నాడు. అతని ఆలోచనలకు విరుద్ధంగా మండుతున్న అగ్నిపర్వతాల నడుమ బిగుసుకుపోయినట్లయింది.

ఇక్కడ ఉన్నంతకాలం చల్లదనం అంటే ఏమిటో పూర్తిగా మరచిపోవాలని కూడా అర్థమయింది. అందుకే కాబోలు సబ్‌మెరీన్ డిన్నర్‌లో బీరు తాగుతున్నప్పుడు "బాగా తాగండి కావల్సినంత చల్లదనం ఆస్వాదించండి" అని బోర్డర్ పదేపదే చిల్డ్ బీరు సర్వ్ చేయించాడు. సబ్‌మెరీన్‌లో జరిగిన డిన్నర్‌లో రుచికరమైన వంటకాలు అంతమై ఇక్కడ బ్రేక్‌ఫాస్ట్‌తో మెడికేటెడ్ ఫుడ్ ప్రారంభం అవుతుందని తెలిసిపోయింది.

అదే ఆలోచిస్తూ అలా బెడ్‌మీదకు వాలాడు. ఎలక్ట్రానిక్ సిస్టమ్ ద్వారా అత్యధిక వేడిమిని ప్రొడ్యూస్ చేస్తుందా బెడ్. కానీ శరీరం కాలిపోయేటంతగా లేదది. తల్లి, అన్నయ్య గుర్తుకు వస్తుండగా నిద్రలోకి జారిపోయాడు అశ్వద్ధామ.

★★★

ఝూమ్...ఝూమ్...మన్న హోరుతో శబ్దం వినిపించింది. ఠక్కున లేచి కూర్చున్నాడు అశ్వద్ధామ. అప్పటిదాకా కన్న కల కళ్లల్లో మెదిలింది.

ఎడారిలో ఒంటరిగా పడి ఉన్నాడు. కండకండలుగా పీక్కుతినే రెక్కలు లేని తోక పక్షులు వేలాదిగా అతన్ని చుట్టుముట్టాయి. వాటి నుండి తప్పించుకునే ప్రయత్నం చేయలేకపోతున్నాడు. కళ్లు తెరచి ఆకాశంలోకి చూసి భగవంతుణ్ని ప్రార్థించాడు. అంతలో అద్భుతమైన వెలుగు కిరణాలు ఆ వింత పక్షులను చుట్టుముట్టాయి. నాలుక పిడచకట్టుకుపోయిన అనుభూతి కలుగుతుండగా మెలకువ వచ్చింది. భయం తాలూకు ఛాయల నుండి బయటపడి బెడ్‌కి ఎదురుగా ఫిక్స్ చేసి ఉన్న ఎలక్ట్రానిక్

టైమర్‌ని చూశాడు. నిద్రపోయి 59 నిమిషాలు అయిందని గుర్తించాడు.

టైమర్ పక్కనే ఉన్న స్క్రీన్ మీద రోబో ప్రత్యక్షమయ్యింది. విష్ చేశాడు అశ్వ ద్ధామ.

"గంటకు మించి నిద్రపోకూడదు మిస్టర్ అశ్వద్ధామా పిల్లో క్రింది భాగంలోని అరో కోడ్ వర్డ్ ఉంటుంది చూడు. డ్రెస్ చేసుకుని వెంటనే బయటకు వచ్చేయ్'' అని చెప్పింది రాబో.

కళ్లు మంటలు పుడుతున్నాయి. బలవంతంగా లేచి వేడి ద్రవంతో ముఖం వాష్ చేసుకుని డోర్ దగ్గర నిలబడి కోడ్ వర్డ్ ఉచ్చరించాడు.డోర్ తెరచుకుంది ఎదురుగా.

***

అది ఫస్ట్‌క్లాస్ ఎ.సి. స్లీపర్ కోచ్. అందులో హిమసమీర ఒక్కతే ప్రయాణం చేస్తోంది. హ్యాండ్ బ్యాగ్‌లో నుండి గోల్డ్ కలర్ బాక్స్ తీసింది. అందులోని ప్లాటినమ్ గాగుల్స్‌ని ఎడమచేత్తో అందుకుని ధరించింది. అవి ఆమె హుందాతనాన్ని మరింత ఎక్కువ చేశాయి. సరిగ్గా నెల రోజుల కిందటి న్యూస్‌పేపర్స్ అన్నీ ఆమె ముందు కుప్పగా పడి ఉన్నాయి. ఒక్కొక్క న్యూస్‌పేపర్‌ని పరిశీలనగా చూసింది. కావల్సిన సమాచారం కనిపించగానే కత్తెరతో దాన్ని కత్తిరించి ఫైల్‌లోకి చేరుస్తోంది. ఆమె ఒక ఎడిటర్‌లా కనిపిస్తుందిప్పుడు. ఆమెకు కావల్సిన సమాచారం సేకరించిన మరుక్షణమే న్యూస్‌పేపర్స్‌ను విండోలో నుండి బయటకు విసిరేసింది. వేగంగా వెళుతున్న ట్రైన్‌లో అంతకు మించిన వేగంతో ఆమె బ్రెయిన్ ఆలోచిస్తోంది.

ఏదో నిర్ణయానికి వచ్చినట్లు రిలాక్స్‌డ్‌గా వెనక్కు అనుకుంది. ప్రక్కనే ఉన్న కూలింగ్ బాక్స్‌లో నుండి వైన్ బాటిల్ తీసింది. వైన్ సిప్ చేస్తూ బాదం నట్స్ నములు తోంది. మధ్యమధ్యలో పల్స్ చూసుకుంటుంది. వైన్ త్రాగడం పూర్తి కాగానే బ్యాగ్‌లో నుండి చిన్నమిర్రర్‌ని బయటకు తీసి మెడమీద గాయాన్ని చూసుకుంది. చిన్న ప్లాస్టర్ వేసి ఉన్న గాయం చుట్టూ ఎర్రగా కమిలిపోయి ఉంది.

నరాల్లోని రక్తం తోడేసి ఒళ్లంతా గాయాలు చేసినా ఎలా బ్రతికి ఉందో ఆమెకే అర్థం కానట్లుంది. సూర్యుణ్ని చూసి ఎన్ని రోజులైందో! లెక్కలు కట్టింది అన్ని రోజులు బెడ్ మీద కదలకుండా పడి ఉన్న ఆమె బ్రతికి ఉండడానికి గల కారణం ఎంత ఆలోచించినా తెలియలేదు. చంపెయ్యమని ఆర్డర్స్ ఉన్నా భార్గవ్ తనను చంపకపో వడం నిజంగా అతని ఫూలిష్‌నెస్‌కు నిదర్శనం. అతని మృత్యువును అతనే రహ స్యంగా పెంచి పోషిస్తున్నట్లుంది తన్ను బ్రతికించడం. ఆమె చేసిన మొట్టమొదటి తప్పుడు ఆలోచన. భార్గవ్ గురించి తక్కువ అంచనా ఆమెలో ప్రారంభమైంది. అదే భార్గవ్‌కి కూడా కావల్సింది. ఎదుటివారిలో అహాన్ని పెంచి తప్పులు చేయించి సులు వుగా తన పని తాను చేసుకుపోతుంటాడు భార్గవ్.

***

రిక్రూట్‌మెంట్ ఎప్పుడు ఎక్కడ జరిగిందో అతని పై అధికారులెవరో? అసలు అతని డ్యూటీ ఏమిటో ఎవరికీ తెలియదు. ఆఖరికి ప్రధానికి కూడా తెలియకపోవడం విశేషం. అతన్ని అతనే మరచిపోయి ప్రవర్తిస్తుండగా ఒక్కోసారి, కానీ ఓ సుందర శిల్పం లాంటి అమ్మాయి హృదయంలో శాశ్వతంగా ఉండిపోయే సంఘటన భవిష్య త్‌లో జరగబోతోంది. భారత ప్రభుత్వ కరెన్సీ వెచ్చించబడి ఐ.పి.ఎస్. చదివిన హిమ సమీర మాతృదేశానికి ద్రోహం చేస్తూ పాకిస్తాన్ ఇంటెలిజెన్సీ వర్గాల్లో చేరిపోవడానికి బలమైన కారణమే ఉంది. హిమసమీర దేశద్రోహి అని ఎవరికీ తెలియదు. ఆమె మీద అనుమానము కలిగిన క్షణం నుండి ఆమె గత జీవితాన్ని తోడడం ప్రారంభించాడు. అంతేకాదు అతి సూక్ష్మాతి సూక్ష్మమైన సంఘటనలను కూడా వదలకుండా పూర్తి వివ రాలను సేకరించాడు భార్గవ్. అప్పుడు తెలిసిందతనికి. హిమసమీర తల్లి, తండ్రి, తమ్ముడు దారుణంగా మరణించారు. కాశ్మీర్‌లోని ఆర్మీ పొరపాటు వలన జరిగిందది. అయినా ఆమె వారిని క్షమించదలచుకోలేదు. ఇండియా అన్నా ఇండియన్ ఆర్మీ అన్నా ఎంతో ప్రేమ. భక్తి. అలాంటిది మాతృదేశ ద్రోహిగా మారిపోయింది. కారణం అది ఒక ఇండియన్ కమాండర్ కుట్ర అని నమ్మేలా అక్కడి పరిస్థితులు సృష్టించబ డ్డాయి.

***

పిరమిడ్ ఆకారంలో ఉన్న వాహనం కనిపించింది. దానికి నాలుగు రబ్బరుచ క్రాలు ఉన్నాయి. కంట్రోలింగ్ హాండిల్స్ గాని, స్టీరింగ్ గానిలేదు. అది ఎక్కడికి వెళ్లాలో అక్కడికి మాత్రమే వెళ్లగలిగే విధంగా కంట్రోల్ సిస్టమ్ అమర్చబడి ఉంది అనుకుంటూ వాహనం ఎక్కి కూర్చున్నాడు అశ్వద్ధామ. అప్పటికే తోటి సైంటిస్టులంతా అలాంటి వాహనాలు ఎక్కి కూర్చోవడం గమనించాడు.

కొంత దూరం ప్రయాణం తరువాత మందమైన గాజుతలుపులు ఉన్న ఓ పెద్ద హాల్ ముందుకు వచ్చి ఆగాయి ఆ పిరమిడ్ ఆకారం గల వాహనాలు. అర్థంకాని వింత ఆకారాలు గల పరికరాలు అద్దాల నుండి బయటకు కనిపిస్తుంటే అది ఖచ్చితంగా ఏదో ప్రత్యేక లేబరేటరీ అయి ఉండాలి అనుకున్నాడు అశ్వద్ధామ. అంతలో... మెరు పులా రోబో ప్రత్యక్షమయింది. గాజు తలుపుల ముందు నిలబడి కోడ్ వర్డ్ ఉచ్చరిం చింది. ల్యాబ్ తలుపులు నిశ్శబ్దంగా తెరుచుకున్నాయి. వాహనాలన్నీ లోనికి ప్రవేశిం చాయి. అంత పెద్ద లేబొరేటరీలో పది సిట్టింగ్స్ మాత్రమే ఉన్నాయి. ఆఫ్ రౌండ్‌లో పడక కుర్చీలున్నాయి. వాటిని తయారుచేయడానికి వాడిన మెటీరియల్ మాత్రం ఇంద్రధనుస్సును తుంచివేసినట్లు కనిపిస్తుంది. రంగులు వెదజల్లుతూ మెరుపులు సృష్టిస్తున్నట్లు అనిపిస్తుంది. ప్రతి ఒక్క సిట్టింగ్ ముందు ఓ మెటల్ ప్లేట్ బిగించబడి దానిమీద సైంటిస్టుల పేర్లు, వయస్సు, బ్లడ్‌గ్రూప్ రాసి ఉన్నాయి.

కరెక్టుగా వాహనాలు ఎవరి పేరైతే రాసి ఉందో అదే సిట్టింగ్ దగ్గరకు చేరి ఆగాయి. సైంటిస్టులు కూర్చోబోయే పడకకుర్చీల పక్కనున్న స్టాండుకు ఎర్రని రక్తంతో నిండిన బాటిల్స్ వేలాడుతున్నాయి. చూడటానికి దృశ్యం భయం కల్గించేలా ఉన్నా అక్కడి వాతావరణం మాత్రం చల్లని హాయిని గొలుపుతుంది. రోబో ఆదేశం ప్రకారం ఎవరి సిట్టింగ్‌లోకి వారు చేరారు. ఒక్క క్షణం రిలాక్స్‌డ్‌గా కళ్లు మూసుకున్నారు అంతలో...

ఎదురుగా ఉన్న పెద్ద స్క్రీన్‌మీద బోర్టర్ కనిపించాడు. మరుక్షణమే కొన్ని మాటలు వినబడ్డాయి. "మైడియర్ సైంటిస్ట్ రిలాక్స్ అండ్ కంట్రోల్ యువర్ సెల్ఫ్'' అని. కొన్ని క్షణాలు గడిచిన తరువాత నిశ్శబ్దంగా తెరుచుకున్న డోర్‌లో నుండి బోర్టర్ లోనికి ప్రవేశించిన అడుగుల చప్పుడు వినిపించింది.

అందరూ కళ్లు తెరచి అతన్నే చూస్తున్నారు. ఏదో ట్రాన్స్‌లో ఉన్నట్లు అనుభూ తికి లోనవుతున్న సైంటిస్టులను చూసి, "మీకు తెలియని రహస్యం ఒకటి ఇప్పుడు చెప్పబోతున్నాను'' అన్నాడు.

ఏం చెప్పబోతున్నారా? అని సైంటిస్టులు కలవరంతో చూస్తున్నారు.

"మీ శరీరంలోని రక్తంలో నాలుగో వంతు ఇప్పటికే ఆవిరైపోయిందన్న సంగతి మెయిన్ కంప్యూటర్ రిపోర్టు చేసింది. ఇప్పుడు మీకు బ్లడ్ ఎక్కించవలసిన అవసరం ఉంది''

తల తిరిగి మైకం క్రమ్మినట్లయింది. 'బ్లడ్ ఆవిరి అయిపోయేటంత వేడిమిని భరించి ఎలా బ్రతికి ఉన్నామో! హౌ ఇట్ పాసిబుల్?' అనుకుంటూ అశ్వద్ధామ ప్రశ్నా ర్థకంగా బోర్టర్ వైపు చూశాడు.

"సబ్‌మెరిన్‌లో మీకు అందజేసిన ఫుడ్ ప్రత్యేకంగా తయారుచేయబడినదే. మీరు త్రాగిన వైన్, బీర్ ఆఖరికి వాటర్ కూడా ప్రత్యకమైన ప్రాసెస్‌తో తయారుచేయబడి నవే. దానిలోని మెడిసిన్ ప్రభావమే. మీ శరీరాలు చిట్లిపోకుండా జీవకణాలు చచ్చిపో కుండా ఉంచగలిగింది. ప్రతీరోజూ మీరు తీసుకునే బ్రేక్ ఫాస్ట్ మొదలు డిన్నర్ వరకూ ఆయుర్వేద మందులతో తయారుచేయబడినవే. ఇది ఓ ఖరీదైన ప్రక్రియ. మీ శరీరం లోని రక్తం ఆవిరైపోతున్న మీ ప్రాణానికి ఎటువంటి ప్రమాదం ఉండదు. శరీరంలోని రక్తం సగానికి పైగా ఆవిరైపోయినప్పుడు మాత్రం నిమిషాల్లో కొత్త రక్తం ఎక్కించవ లసి ఉంటుంది. అలా జరగనప్పుడు మాత్రమే మృత్యువు మీ దరి చేరుతుంది''

ఇదంతా భయంకరంగా అనిపించింది అశ్వద్ధామకు. అండర్ వాటర్ లాబ్స్‌లో 16 వారాలు ఆ తరువాత అంగారకంలో అరవై సెకన్లు అంటే ఏదో బ్యూటిఫుల్ ఎట్మాస్ఫి యర్ క్రియేషన్ ఉంటుందేమో అని ఊహించాడు. కానీ ఇది ఆందోళనకరమైన భయాన్ని కలుగజేస్తుంటే క్షణం క్షణం చావు దగ్గరవుతున్నట్లుంది.

యోగ విద్యలో ఆరితేరిన సైంటిస్టులు మనసులోని భయాన్ని దూరంగా నెట్టడా

నికి ప్రయత్నిస్తూ రక్తం బాటిల్స్ పైపుల ద్వారా బయటకు వేలాడుతున్న నీడిల్స్‌ని నరాల్లోకి దించుకున్నారు. ఈ లాబ్‌లో కొన్ని వందల సీసాల రక్తం భద్రపరచి ఉంచారన్న సంగతి గుర్తొచ్చి రక్త సముద్రంలో ఈతకొడుతున్న అనుభూతికి లోనవుతుండగా అశ్వద్ధామ బోర్డర్ మాటలు వినిపించాయి.

"డియర్ సైంటిస్ట్. మరికొంతసేపటిలో మీరు స్పెషల్ చాంబర్‌కి వెళ్లబోతున్నారు. అక్కడి వాతావరణం మీకు కొంతవరకు హాయిని కల్గిస్తుంది గుడ్‌నైట్"

***

చాంబర్‌లో హాయిగా నిద్రపోయారందరూ. ఉదయం ఆరుగంటలు అవుతుండగా అలారం సౌండ్ చిన్నగా వినిపించింది. తక్కున మెలకువ వచ్చింది అశ్వద్ధామకు. అప్పటికే సహచరులు నిద్రలేచినట్లున్నారు. అశ్వద్ధామను చూసి గుడ్‌మార్నింగ్ చెప్పారు. అందరూ సుఖంగా నిద్రపోయినట్లు ముఖాలు ప్రశాంతంగా కనిపిస్తున్నాయి. అందర్నీ విష్ చేస్తూ రోబో ప్రత్యక్షమైంది. అప్పటివరకూ కృత్రిమంగా చీకటిని సృష్టించిన విండోల తెరలు పైకి లేచాయి. నియాన్ లైట్ల కాంతిలో నిజమైన సూర్యోదయంలా ఉందక్కడ.

అశ్వద్ధామ నిద్రలేవగానే మొట్టమొదట భయపడింది వేడినీటి స్నానం గురించే. రోబోని చూసి వలకరింపుగా నవ్వి "మా రూమ్స్‌కి వెళ్లి వేడినీటితో స్నానం చెయ్యాలా" అని ప్రశ్నించాడు.

అతని కంగారు చూసి సంగీతం ధ్వనించేలా నవ్వి "చాలా భయపడ్డావు మిస్టర్ అశ్వద్ధామా! వారానికి రెండు రోజులు మాత్రమే ఆ ట్రీట్‌మెంట్" అని చెప్పింది.

సంతోషకరమైన వార్త విన్న అశ్వద్ధామకు మొట్టమొదటిసారిగా రోబోని ముద్దుపెట్టుకోవాలి అనిపించింది.

"అయితే! బాత్‌రూమ్స్ ఎక్కడ?" అడిగాడు. "ఇక్కడ" అంటూ ఓ బటన్ ప్రెస్ చేసింది రోబో.

అప్పటిదాకా వారు విశ్రమించిన బెడ్స్ పైకి లేచాయి. చూస్తుండగానే వాటి స్థానంలో బాత్‌రూమ్స్ కనిపించాయి. ఆ విచిత్రమైన ఏర్పాటు ఎందుకో? అర్థంకాలేదు అశ్వద్ధామకు రోబో వైపు ప్రశ్నార్థకంగా చూశాడు. అది సమాధానం చెప్పనేలేదు. పది నిమిషాలు గడిచాయి. అందరూ రెడీ అయ్యారు. నాలుగుచక్రాల వాహనాలు సిద్ధంగా ఉన్నాయి. వాహనాల మీద కూర్చున్న వెంటనే రోబో చెప్పింది బ్రేక్‌ఫాస్ట్ అని.

కూర్చున్న వాహనంలోనే ఓ డైనింగ్ టేబుల్ ఏర్పాటు చేయబడి ఉంది. అన్నిరకాల డిషస్ కూడా ఉన్నాయి. చాలా గమ్మత్తయిన ఏర్పాటనుకున్నాడు అశ్వద్ధామ. తినడం పూర్తయిన తరువాత వాహనాలు కదిలాయి. బోర్డర్ కూడా ఓ వాహనంలో వచ్చి వారితో కలిశాడు. 30 నిమిషాల ప్రయాణం తరువాత.

దాదాపు 2400 హెక్టార్ల విస్తీర్ణం కలిగి ఉన్న ప్రదేశానికి చేరుకున్నారు. ఆ ప్రదేశంలో ఎక్కడా చిన్నమొక్క కూడా కనిపించలేదు. అక్కడ అదో రకమైన వింత వాతావరణం అలుముకుని ఉన్నట్లు తమకు తెలియకుండా అతి భయంకరమైనదేదో జరగబోతున్నట్లు అనిపించింది అశ్వద్ధామకు.

"కొద్దిగా తల పైకి ఎత్తి చూడండి" అన్న బోర్డర్ కంఠం వినిపించి అందరూ పైకి చూశారు.

అత్యంత పెద్దదైన గోళాకారం కృత్రిమంగా తయారుచేయబడ్డ భూమిలా కనిపిస్తోంది. భూమిలా శరవేగంతో తిరుగుతోంది. ఆ వేగాన్ని కళ్లతో అంచనా వేయడం సాధ్యం కానిది. వాహనాల్లో నుండి క్రిందకు దిగమన్నట్లు బోర్డర్ సైగ చేశాడు. అందరు కిందకి దిగి విచిత్రమైన ఆ వాతావరణంలోకి అడుగుపెట్టారు. తల మరింత పైకి ఎత్తి చూశాడు అశ్వద్ధామ. చాలా దూరంలో చంద్రుని పోలి ఉన్న గోళాకారం. దానికి పైగా సూర్యుని పోలిన మరో మండుతున్న గోళాకారం, మరో ప్రక్కగా అంగారక గ్రహాన్ని పోలిన గోళాకారం కనిపించాయి. విశ్వంలోని కొన్ని గ్రహాలను సముద్రం అడుగు భాగంలో బంధించినట్లుగా ఉంది. పైలెట్ లేకుండా కంట్రోల్ చేయబోతున్న వాహనాలు హెలికాప్టర్స్‌ను పోలి ఉన్నవి వారి ముందుకు వచ్చి ఆగాయి. ఒక్కొక్క వాహనంలో ఇద్దరు సైంటిస్టుల చొప్పున నాలుగు వాహనాల్లో కూర్చున్నారు బోర్డర్‌తో సహా. రోబో మాత్రం వాహనం ఎక్కలేదు.

వారందరూ కూర్చున్న తరువాత వాహనాలు నిశ్శబ్దంగా పైకి లేచాయి. అక్కడ ఉన్నంత పెద్దదైన కంప్యూటర్ వైపు రోబో వెళ్లడం గమనించాడు అశ్వద్ధామ.

కొద్ది నిమిషాల్లోనే భూమిని పోలి ఉన్న గోళాన్ని చుట్టి చంద్రుని పోలిన గోళం వైపు వాహనం దూసుకుపోయింది. విశ్వాంతరాళాల్లో ప్రయాణిస్తున్న అనుభూతి కలుగుతుంది వారికి. కొన్ని నిమిషాల తరువాత. వాయుసముద్రం దట్టమైన మబ్బులను పేర్చినట్లుగా వాయుగ్రహం అతి వేగంగా భూమి కంటే వేగంతో తన చుట్టూ తాను తిరుగుతూ కనిపించింది. అది అంగారక గ్రహాన్ని పోలిన గోళం. ఆ గోళానికి కాస్త దూరంలో వాహనాలు గాలిలోనే నిలిచిపోయాయి. అందరూ స్క్రీన్ వైపు దృష్టి మరల్చారు. కొన్ని నిమిషాలు గడచిన తరువాత మెయిన్ కంప్యూటర్ దగ్గర నిలబడి ఉన్న రోబో 'ఛార్జ్' అని రాసి ఉన్న ఎర్రని బటన్‌ని ప్రెస్ చేసింది.

శబ్దం...చెవులు చిల్లులు పడేటంత శబ్దం. ప్రళయం సంభవించింది అన్నంత శబ్దం వినిపించింది. అండర్‌వాటర్ లాబ్స్‌కు వచ్చిన తరువాత చాలా చిన్న చిన్న శబ్దాలకు అలవాటు పడిన సైంటిస్టుల చెవులు ఆ శబ్దాన్ని తట్టుకోలేనట్లు గట్టిగా కేకలు వేశారు.కర్ణభేరి పగిలిపోయి ఉంటుందన్న అనుమానం రాకపోలేదు. అత్యంత అద్భుత దృశ్యం అది. ప్రళయ కాలంలో గ్రహాలు ఎలా ఉంటాయో. ఎవ్వరూ చూడలేరు. చూడటానికి ఎటువంటి చాన్స్‌లేదు కూడా.

***

హిమసమీర! కాశ్మీర్‌లోని రహస్య భవనంలోకి ప్రవేశించే సమయానికి ఆమెను వెంటాడుతున్న భార్గవ్ ఆమెకు దగ్గరలోనే ఉన్నాడు. హిమసమీరను అనుక్షణం వెంటాడుతూ ఎప్పటికప్పుడు ఖాన్ బహద్దూర్ కుట్రలను భగ్నం చేస్తూ కళ్లకు కనిపించని యుద్ధభూమిలో ముందుకు దూసుకుపోయే భార్గవ్. గతంలో కొన్ని క్షణాల ముందు కాశ్మీర్‌లో ఉన్నట్లయితే వాళ్లిద్దరి మధ్య నిప్పులు కురిసేటంత వివాదం ఏర్పడేదే కాదు. హిమసమీర అన్ని చిత్రహింసలకు గురయ్యేది కాదు. భారతదేశానికి హిమసమీర ద్వారా ప్రమాదం పొంచి ఉండేది కాదు.

ఇవన్నీ జరగడానికి కారణం పార్లమెంట్‌లో ఎలక్షన్స్ జరుగుతున్న సమయంలో ప్రధాని ఆదేశానుసారం 12 గంటల సమయం హిమసమీరకు దూరంగా ఉండటం వల్ల. హిమసమీర సమక్షంలో జరిగిన కుట్ర భార్గవ్ కళ్లని, చెవులని కాక భూమి కూడా దాటిపోయింది. క్షణంలో వందో వంతు సమయం కూడా ఎంతో విలువైంది అని ఆ డిపార్ట్‌మెంట్‌లో ఉన్నవారందరికీ తెలుసు. కానీ అప్పుడప్పుడు కొన్ని మారణహోమాలు జరగడానికి ఇలాంటి తప్పటడుగులు పడుతుంటాయి కాబోలు.

ఎన్నో రకాలుగా ఆమెను టార్చర్ చేశాడు భార్గవ్. ఒక్క బీటీయే నైన్ విషయం మాత్రం తెలుసుకోగలిగాడు. అసలు కుట్ర గురించి చెప్పక మౌనంగా ఉండిపోయింది హిమసమీర. కానీ ఆమెకు తెలియకుండానే ఆమే స్వయంగా కుట్రలను భగ్నం చేయబోతోంది. ఆమె పాకిస్తాన్‌కు శత్రువుగా మారబోతోంది.

భార్గవ్ ఇప్పుడు పాకిస్తాన్‌పై కొత్తగా సంధిస్తున్న అస్త్రం హిమసమీరే అని ఎవరికీ తెలిసే అవకాశం లేదు కూడా.

***

సరిగ్గా అదే సమయంలో-

హిమసమీర కుడికన్ను అదిరింది. ఏదో కీడు జరగబోతోంది అని మనస్సు చెబుతుంటే జనరల్ వీక్‌నెస్ వల్ల కన్ను అదిరి ఉంటుందని భ్రమించి సరిపుచ్చుకుంది.

కిచెన్‌లోకి ప్రవేశించింది. వంట చేసుకుని తినాలంటే కాస్త బద్ధకంగా ఉంది. అయినా తినాలి. వేడివేడిగా చపాతీలను తయారుచేసి కూర చేసుకోవడానికి ఓపిక లేదనిపించి జామ్‌తో వాటిని తిని నాలుగు రకాల క్యాప్సూల్స్ వేసుకుని బెడ్‌మీదకు వాలింది. మరుక్షణమే మత్తుగా నిద్రలోకి జారిపోయింది.

ఎప్పుడు అయిదు గంటలు అవుతుందా? ఆమె నిద్దుర లేస్తుందా? అని ఎదురు చూస్తున్నాడు భార్గవ్. ఆమె ఉనికిని గమనిస్తూ కొన్ని వందల అడుగుల దూరంలోనే పొంచి ఉన్నాడు. ఆమె దినచర్య ఎంతో క్రమశిక్షణతో కూడుకున్నది అన్నట్లు ఖచ్చి

తంగా ఐదుగంటలు కొట్టడానికి ఒక సెకను ముందే నిద్రలేచింది. లేవటంతోనే బాత్ రూమ్‌లోకి వెళ్ళిన హిమసమీర 15 నిమిషాల తరువాత బయటకు వచ్చింది.

రాత్రి ధరించిన నైటీ ఇప్పుడు ఆమె వంటిమీద లేదు.

టేబుల్ మీద ఉన్న పార్సిల్ విప్పింది. ఖాన్ బహద్దూర్ హిమసమీర కోసం పంపించిన ప్రత్యేకమైన సూట్‌తో పాటు మేకప్ కిట్ ఉంది.డ్రెస్ వేసుకునే ఆలోచనలో లేదామె. మేకప్ కిట్ ఓపెన్ చేసింది. ఖాన్ బహద్దూర్! ఆమె కోసం ప్యారిస్ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన మేకప్ కిట్ అది. ఓపెన్ చేసిన మరుక్షణం చక్కని మగకోకిల ఆడపక్షి కోసం ఆలపించే రాగంలా తియ్యని పాటలా..పాకిస్తానీ మ్యూజిక్‌లో వినిపించింది. మేకప్ పూర్తి చేసుకున్న తరువాత తాను ప్రత్యేకించి అడిగిన రివాల్వర్ కోసం కిట్ వెనుక భాగంలో ఎడమ ప్రక్క కొద్దిగా కిందుగా ఉన్న అరను వెదికింది. రివాల్వర్ తీసుకుంది. తీసుకుంటుండగానే ప్లాస్టిక్ క్లాత్ కింద ఏదో గట్టిగా తగిలింది. బుల్లెట్స్ ఉన్నాయి. తన దగ్గర మరైతే ఏమై ఉంటుంది? క్లాత్‌ని నైఫ్‌తో కోసింది. వీడియో కాసెట్ డిస్క్ బయటపడింది. దాన్ని పరీక్షగా చూసింది. పాకిస్తాన్ మాన్యుఫాక్చరింగ్ అన్నట్లు ముద్ర స్పష్టంగా కనిపిస్తోంది.

ఆమెలోని మానసిక బలహీనత వల్ల సరిగ్గా స్పష్టంగా తన మేధస్సుని ఉపయోగించలేకపోయింది. వెంటనే దాన్ని సి.డి.ప్లేయర్‌లో ఇన్‌సర్ట్ చేసింది. రిమోట్ చేతిలోకి తీసుకుని ఎదురుగా కూర్చుంది. టి.వి.స్క్రీన్ మీద దృశ్యం ప్రారంభమైంది.మంచుతో కూడుకున్న తెల్లని పర్వతశ్రేణులు పచ్చని గుబురైన ఫలవృక్షాలు...ఔషధ సంపదతో నిండిన ప్రకృతి అందంగా కనిపిస్తుంది. బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్‌తో పాటు సన్నగా పాట వినిపిస్తోంది. అందాల కాశ్మీరు...మనదే! మనదే!! ఇదే మన ఆశయం!! ఎన్ని తలలు తెగినా మనదే కాశ్మీరం అంటూ సాగిందా పాట.ప్రకృతి దృశ్యాన్ని చిత్రీకరిస్తున్న కెమెరా ఉన్నట్లుండి ఓ బెడ్‌రూం వైపు చూస్తున్నట్లుగా దృశ్యం టక్కున మారింది.స్క్రీన్ మీద దృశ్యాన్ని హిమసమీర కళ్ళింత చేసుకుని టెన్షన్‌తో చూస్తోంది.ఆమె శరీరం మీద నైలాన్ పోగు లేదు. పిరుదుల దాకా కప్పుకున్న నల్లని తల వెంట్రుకలు ఆమె ఒంపుల్ని దాచడానికి ప్రయత్నిస్తున్నాయి.

టీవీ స్క్రీన్‌వైపు చూస్తున్న హిమసమీర కళ్ళు ఎర్రబడ్డాయి. బెడ్ మీద నగ్నంగా ఉంది తానే! ఎక్కడ? ఎప్పుడు? ఎలా జరిగిందో!? అర్థం కాలేదు. ఆమె తలలోని నరాలు చిట్లిపోతున్నాయి అన్నంత బాధ కలిగింది. కసి, కోపంతో ఆమె కదిలిపోయింది. తనను ఆ విధంగా చిత్రించిన బాస్టర్డ్‌ని ఉరితీయాలి అనుకుంది.టీవీలో దృశ్యం మారింది. కెమేరా ఇప్పుడు ఆమెలోని చీకటి ప్రాంతాన్ని కూడా క్లోజప్‌లో పరిశీలిస్తోంది. పిరుదులను చిత్రిస్తున్న కెమేరా అక్కడే కొంతసేపు ఆగింది.

దృశ్యంలోకి ఖాన్ బహద్దూర్ ప్రవేశించాడు. చేతిలో అతనెప్పుడు త్రాగే వైన్ బాటిల్ నోట్లో అదే సిగార్. ఖద్దరు లాల్చీ, పైజామా ధరించి ఉన్నాడు. కళ్ళు రాబందులు రెక్కేసినట్లు వికృతంగా ఎర్రగా ఉన్నాయి. నగ్నంగా ఉన్న ఆమె బెడ్ పక్కనే ఉన్న చైర్‌లో కూర్చున్నాడు. హిమసమీర మరింత కోపంతో బుసలు కొడుతూ టీవీలోని దృశ్యాన్ని చూస్తోంది. ఖాన్ బహద్దూర్ కెమేరా వైపు చూస్తూ కోడ్ భాషలో మాట్లాడటం మొదలుపెట్టాడు.


"రిపబ్లిక్ డే నాడు జరగబోయే ఆఖరి క్విజ్‌లో పాల్గొనే ముఖ్యురాలు ఏజెంట్ కె. ఈమెను అన్ని విధాల పరీక్షించిన తరువాతే ఈ కార్యం ఆమెకు అప్పగించడం జరిగింది. కానీ ఆమె జన్మభూమి భారత్. అందుకే నా మెదడులో కొద్ది అనుమానపు ఆలోచన పెనుభూతమై వికృతరూపం దాల్చి భయపెడుతోంది.

ఈ ప్లాన్ ఫెయిల్యూర్ అయితే మాత్రం అది పొరపాటుగా భావించను. దానికి కారణం నిస్సందేహంగా ఈమే అవుతుంది. ప్లాన్ ఫెయిల్యూర్ అయిన మరుక్షణమే నేను అంతమవుతాను. నాకు నేనుగా మరణశిక్ష వేసుకుంటాను. సక్సస్ అయితే ఏజెంట్ 'కె'కు పాకిస్తాన్ పౌరసత్వం ఇప్పించి నా భార్యగా చేసుకుంటాను. నా వారసుణ్ని ఈమెలో పెరగటానికి నిశ్చయించుకున్నాను. ఏజెంట్ 'కె' ఉనికిని జాగ్రత్తగా గమనించండి. మన శత్రువులతో చేతులు కలిపిందని రుజువయినా నా వారసుడు ఆమె గర్భం చీల్చుకు వచ్చేంత వరకూ 'కె'కు మరణశిక్ష విధించకండి. నా వారసుణ్ని రావల్పిండిలో ఉన్న నా ప్రియురాలు రజియాఖుస్రీకి అప్పగించండి. ఆఖరి క్షణంలో పిచ్చిగా తీసుకున్న నిర్ణయం ఇది. తప్పుగా భావించినా నాకు మీరు శిక్ష వేయకముందే నేను ఈ లోకం నుండి వెళ్లిపోతాను. బై! మీ రాక్షస ఏజెంట్‌ను మరచిపోకండి''

అంతటితో టీవీలోని దృశ్యం ఆగిపోలేదు.

ఖాన్ బహద్దూర్ ఆమెలోని అణువణువును ఎలా తాకాడో! విశృంఖలంగా ఆమెను ఎలా అనుభవించాడో చాలా క్లోజప్‌లో చిత్రీకరించారు. ఎర్రబడిన ఆమె కన్నుల నుండి జారిన కన్నీటి చుక్కలు ఆమె ఊపిరి వేడికి ఆవిరైపోయాయి. టీవీలో దృశ్యాలు చూస్తున్నంత సేపు ఏదో ఆవేశం...దృశ్యాలు ఆగిన మరుక్షణమే ఆమెలో ఆలోచన ప్రారంభమైంది. ఏదో అస్పష్టమైన అనుమానం మెదడులో తొలుస్తోంది. ఖాన్ బహద్దూర్ డిస్క్ పంపవలసింది ఇంటెలిజెన్స్ ఆఫీసర్‌కు కదా. అది పొరపాటుగా నా దగ్గరకు వచ్చిందా! ఎక్కడో అర్థం కాని మెలిక ఉంది. ఒకవేళ భార్గవ్ ఎత్తుగడా?

వెంటనే బాత్‌రూమ్‌లోకి పరుగెత్తి యూరిన్ టెస్ట్ చేసుకుంది. యస్. హిమసమీర ఈజ్ అబ్సల్యూట్లీ ప్రెగ్నెంట్. అగ్నిపర్వతం బ్రద్దలైనంత వేడి పుట్టింది ఆమెలో... కళ్ళు



రక్తాన్ని చిమ్ముతున్నాయి. బాస్టర్డ్ ఖా...న్...బ...హ...ద్దూ...ర్ నిన్ను నమ్ముకుని నా మాతృదేశానికి ద్రోహం తలపెట్టాను. ఇప్పటికయినా మించిపోయింది లేదు.

నీ కుట్రని నువ్వే భగ్నం చేసుకుంటున్నావు. నీ వారసుణ్ని నా శత్రువుగా భావించి నా గర్భంలోనే చిధ్రం చేస్తాను. నా మాతృదేశానికి జరగబోయే దుర్ఘటనలు ఏవీ నేను బ్రతికి ఉండగా జరగనివ్వను. ఒక్కక్షణం తరువాత భార్గవ్ ఎత్తుగడా అని మరోసారి ఆలోచించింది. భార్గవ్ ఈ కాసెట్ చిత్రీకరించే అవకాశం లేదు. భార్గవ్‌కు తెలియని విషయాలు చాలా ఉన్నాయి ఈ కాసెట్‌లో అనుకుంది. ఎంత ఆలోచించినా అను మానం అనుమానంగానే మిగిలిపోయింది. మరింతగా ఆమె మేధస్సుకు పదును పెట్ట డానికి బ్రెయిన్ సహకరించలేదు.

భార్గవ్ ఎత్తుగడ అనడానికి వీలులేనన్ని సీక్రెట్స్ పొందుపరచబడి ఉన్నాయం దులో. ఎందుకయినా మంచిదని ఖాన్ బహద్దూర్‌ని ఓసారి కలవాలి అనుకుంది. కానీ! ఈ ఎసైన్‌మెంట్ పూర్తి అయ్యేవరకు ఖాన్ బహద్దూర్‌ని కలిసే అవకాశం లేదు. ఎలా? మెదడు సహకరించని ఆలోచనలతో! పిచ్చి పట్టేట్లుగా ఉంది హిమసమీరకు.

***

"మీ అందరి ఆశ్చర్యము! నేను గమనించాను" అన్నాడు బోర్డర్ సైంటిస్టుల వైపు చూసి.

"అవును సార్... ఇది సాధ్యపడే విషయమా! ధృవాలు మారకుండా చేయడం అసంభవం అనిపిస్తుంది" అన్నాడు అశ్వద్ధామ.

"మీ ట్రెనింగ్ పూర్తయ్యేనాటికి స్పేస్ సిటీలో మిషనరీ తయారవుతుంది. దానితో సంభవం కానిదేమీ లేదు మై డియర్ సైంటిస్ట్స్" సమాధానం విసిరాడు బోర్డర్.

"ధృవప్రాంతాల్లో మంచు పేరుకుని పెరిగిన బరువు కారణంగా భూమి తన ధృవా లను గల్లంతు పడింది ఒకప్పుడు. అన్న అంశాలమీద పరిశోధనలు మొదలు పెట్టి.

ధృవాలు గల్లంతు పడడానికి ఉపయోగపడిన శక్తికి వ్యతిరేకంగా మరింత శక్తిని ఎలా ఉపయోగించాలో కనుగొన్నారు ఇండియన్ సైంటిస్ట్ వివేకానంద్.చెవులు చిల్లులు పడేలా అలారం మ్రోగింది. పిడుగులాంటి శబ్దంతో అలారం మ్రోగడం... హెచ్చరికగా భావించి అందరూ ఏ.సి.చాంబర్ నుండి బయటకు పరుగెత్తుకు వచ్చారు. రోబో సీరియస్‌గా మెయిన్ కంప్యూటర్ దగ్గర బటన్స్ ఆపరేట్ చేస్తూ కనిపిం చింది. దాని వెనుక నిలబడి స్క్రీన్ వైపు చూస్తున్నాడు. "డేంజర్...వెకేట్ దిస్ ప్లేస్" అన్న ఎర్రని అక్షరాలు కనిపించాయి. కళ్ల, గొంతు మంట పుడుతున్నట్లు అనిపిస్తే మిగి లిన వారివైపు చూశాడు అశ్వద్ధామ.

"మాకు అలానే ఉంది. ఊపిరి సరిగా ఆడటం లేదు" చెప్పారు.

"మిస్టర్ అశ్వద్ధామా! కమాన్ క్విక్" అన్న బోర్డర్ పిలుపు విని అటువైపు చూశాడు. నాలుగు చక్రాల వాహనంలో కూర్చుని 'కమ్ ఇన్' ఆందోళన నిండిన స్వరంతో అరి చాడు. బోర్డర్ వెంటనే వాహనం ఎక్కి కూర్చున్నాడు అశ్వద్ధామ.

ప్రియాంక కంగారుగా వాళ్లవైపు చూస్తుండగానే వాహనం ఆమెను దాటి వేగంగా దూసుకుపోయింది. ఠక్కున లిఫ్ట్ తలుపులు తెరచుకోవడం, వాహనం అందులోకి ప్రవేశించడం అంతకంటే వేగంగా కిందకు జారిపోవడం క్షణాల్లో జరిగిపోయింది.

క్రిందికి చాలా క్రిందికి వెళ్లారు.

అప్పుడు చెప్పాడు బోర్డర్ "ఆక్సిజన్ సప్లై ఆగిపోయింది. ఐదునిమిషాల్లో...సప్లై వాల్వ్ రిపేరు చేయకపోతే అందరూ సర్వనాశనం అయిపోతారు" అంటుండగానే లాబ్ కింది భాగానికి చేరుకున్నారు. వందలకొద్దీ పైపులు కాలం చెల్లిపోయినట్లు గుట్టలు గుట్టలుగా పడి ఉన్నాయక్కడ. ఎరుపు, పసుపుపచ్చ, నీలిరంగుల్లో ఉన్న పైపులు కొన్ని క్రింది నుండి పై భాగానికి కనెక్ట్ చేయబడి ఉన్నాయి. అంత పెద్ద ల్యాబ్‌లో లివింగ్ అట్మాస్ఫియర్ క్రియేషన్ చేయడానికి మన సైంటిస్టులు ఎంత కృషి చేసి ఉంటారో ఆ పైపుల్ని చూస్తేనే తెలుస్తుంది. మెయిన్ వాల్వ్‌లో సరఫరా ఆగిపో యిందని ఊహించాడు బోర్డర్...లీకేజీ ఎక్కడో తెలియాలంటే మెయిన్ కంప్యూటర్ చెప్పాల్సిందే. అప్పటికే రోబో మెయిన్ కంప్యూటర్‌లో ట్రై చేస్తుంది ఆ సమాధానం కోసం. బోర్డర్ చేతిలో ఉన్న మినీ కంప్యూటర్‌లో రోబో కనిపిస్తుందిప్పుడు. "1001 వాల్వు క్లోజయింది. 202 జాయింట్ దగ్గర" చెప్పింది రోబో.

"లీకేజీ కాదు వాల్వు క్లోజయింది. హౌ ఈజ్ ఇట్ పాసిబుల్? మెయిన్ వాల్వు నుండి వచ్చిన ఆక్సిజన్ దాదాపు రెండువేల పైపుల ద్వారా ల్యాబ్‌కి చేరుతుంది. మెయిన్ వాల్వు నుండి సరఫరా వస్తుంది. ల్యాబ్‌కి వెళ్లే సబ్ వాల్వ్ క్లోజయింది" 202 జాయింట్ దగ్గర పరీక్షగా చూశాడు బోర్డర్.

చిన్న హోల్ పెట్టి అందులోకి ఏదో మెటీరియల్ ఇంజక్ట్ చేసి మరీ క్లోజ్ చేసిన ట్లుంది. ఎవరో కావాలని చేసినట్లుగా స్పష్టంగా తెలుస్తోంది.

ఇంకా నాలుగు నిమిషాలే ఉంది. లోపలి మెటీరియల్‌ని బయటకి తియ్యడం అసాధ్యం. బోర్డర్ రోబోని అడిగాడు. "ఏం చెప్పింది కంప్యూటర్" అని.

రెండువైపులా కట్ చేసి మరలా జాయింట్ చేయాలి.

ఇంకా మూడున్నర నిమిషాలే మిగిలి ఉంది. "ఇది అయ్యే పనికాదు. మరో మార్గం వెతకమని" అడిగాడు రోబోని.

"రిమూవ్ ది మెటీరియల్" చెప్పింది రోబో.

లోపల ఉన్న మెటీరియల్‌ని తీసెయ్యమని సూచిస్తుంది మెయిన్ కంప్యూటర్. "అదేం మెటీరియల్" అడిగాడు బోర్డర్ చెప్పింది రోబో. ఇది కూడా సాధ్యం కాదు.

ఎంతో ఫోర్స్‌గా వస్తున్న ఆక్సిజన్ ఇంజక్ట్ చేసి నైట్రిక్ ఆక్సైడ్‌గా కన్వర్ట్ చేసారెవరో. దాన్ని రిమూవ్ చేయడం సాధ్యమైన విషయం కాదు. మరో మార్గం ఉందేమో అడి గితే కంప్యూటర్ చెప్పేదే కాని. బోర్డర్ రోబో ద్వారా కంప్యూటర్‌ని అడగకముందే అశ్వ ద్ధామ చిక్కు ముడి విప్పాడు. 202 జాయింట్ దగ్గర నైట్రోజన్ ఇంజెక్ట్ చేయడం వల్ల నైట్రిక్ ఆక్సైడ్ ఏర్పడి అది మబ్బుగా (క్లౌడ్) ఫార్మ్ అయి ఆక్సిజన్‌ని ముందుకు పోనీ యకుండా అడ్డుకుంది.

అశ్వద్ధామ వెంటనే 202 జాయింట్ దగ్గర హీట్ సప్లై చేసి టెంపరేచర్ పెంచసా గాడు. 0 డిగ్రీల నుండి 90 డిగ్రీల వరకు టెంపరేచర్ రైజ్ అవ్వగానే ఆక్సిజన్ తిరిగి సప్లై అవ్వసాగింది. జరిగినదేమిటంటే నైట్రిక్ ఆక్సైడ్ ఆ టెంపరేచర్‌కి డీకంపోజ్ రియా క్షన్ అయి తిరిగి ఆక్సిజన్, నైట్రోజన్ విడిపోయాయి. దానివల్ల సప్లై కొనసాగింది. ఇది కేవలం టెంపరేచర్ ఉన్నంతవరకే సాధ్యం.

సప్లై మొదలైన కొద్దిసేపటికి రోబో వచ్చి 202 జాయింట్ డిలీట్ చేసి తరువాత జాయింట్‌కి అనుసంధానం చేసింది. 2 నిమిషాల 59 సెకన్లలో ఆక్సిజన్ సరఫరా తిరిగి కొనసాగే విధంగా అశ్వద్ధామ యాక్షన్ చూసి "వెల్ డన్ మై బాయ్" అంటూ బోర్డర్ అతని భుజం తట్టాడు.

"నైట్రిక్ ఆక్సైడ్‌గా కన్వర్ట్ చేసే అవకాశం ఎవరికుంటుంది" అశ్వద్ధామ అడిగాడు.

"మెయిన్ కంప్యూటర్ ద్వారా తెలుసుకోవాల్సిందే" చెప్పాడు బోర్డర్.

స్పృహ తప్పి పడి ఉన్న వారందరికీ ఫస్ట్ ఎయిడ్ చేసింది రోబో. ఆ రోజు వారికి ఏవిధమైన ట్రెనింగ్ ఇవ్వలేదు. ఒక విధంగా వారిలో టెన్షన్ తగ్గడానికి రెస్ట్ ఇచ్చినట్లు న్నాడు బోర్డర్.

మరుసటిరోజు సైంటిస్టులను మరోసారి కృత్రిమ గ్రహాలు అమర్చిన లాబ్‌కు తీసు కువెళ్లాడు బోర్డర్. అప్పుడు చెప్పాడు ఇక్కడ ఉన్న మిషనరీ ఆపరేట్ చేయడానికి ఒక సెకనుకి 100 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని.

"అంత ఖరీదైన ఎనర్జీ ఎక్కడి నుండి సప్లై అవుతుంది" అడిగాడు అశ్వద్ధామ.

"అదిగో అటు చూడండి" అంటూ అష్టముఖ ఫ్లైయింగ్ సాసర్‌ని పోలి ఉన్న వింత ఆకారాన్ని చూపించాడు బోర్డర్.

అత్యంత బలంగా మందంగా ఉన్న తలుపుల మధ్య పెద్దదైన తిమింగలం సైజులో ఉన్న ఆ మిషనరీని ఒక అద్భుత దృశ్యంలా చూశారు. అందులో ఎనర్జీని దాచి ఉంచారు. దాన్ని తయారుచేయడానికి అయిన ఖర్చు గురించి లెక్కలు చెబితే అశ్వ ద్ధామతో పాటు మిగిలిన సైంటిస్టులకు కూడా నోరు తెరిచేటంత ఆశ్చర్యం కలిగింది.

ఎంతో శక్తిని, "సోలార్ శక్తిని పదార్థంగా రూపొందించి తిరిగిదాని నుండి కావల్సి నంత శక్తిని ఎప్పుడు కావాలంటే అప్పుడు వాడుకోవడం చాలా ఆశ్చర్యంగా ఉంది. అంతేకాదు మహా అద్భుతం కూడా. సోలార్ శక్తితో తయారుచేశారా? దాన్ని తయా రుచేయడానికి పట్టిన కాలం ఎంత?" అడిగారు సైంటిస్టులు.

"సెకన్లో వందోవంతు" చెప్పాడు బోర్డర్.

అది తయారుచేయడానికి కావల్సిన మిషనరీని రూపొందించడానికి పట్టిన కాలం

ఎంత? "ఇ...ర...వై...సం...వ...త్స...రా...లు' చెప్పాడు బోర్డర్.

"లక్ష మంది శాస్త్రజ్ఞులు రాత్రింబవళ్లు పనిచేస్తే అంత తక్కువ కాలం పట్టింది" వత్తి పలుకుతూ చెప్పాడు బోర్డర్.

ఆ పరిశోధన గురించి ప్రాక్టికల్స్ జరిగినప్పుడు మరణించిన సైంటిస్టుల సంఖ్య అతి రహస్యంగా ఉంచబడింది.

ఎంతోమంది మేధావులు...మరెంతో కష్టపడి ప్రాణాలను బలిపెట్టి ఎనర్జీ వీల్ని తయారుచేస్తే దాన్ని చూడటానికి కూడా మాకు అర్హత లేదేమో అనిపించింది అశ్వద్థామకు. "గతంలో మనం ఒకసారి ఏజీజీఆర్ మినీ మిషన్ మీద ట్రయల్ చేశాం ఆ కొద్ది సెకన్లలో ఖర్చయిన బంగారం ఎంతో తెలుసా? 100 టన్నులు..."

నోరు తెరచుకుని చూశారు సైంటిస్టులంతా. మాకు నేర్పడానికే ఇన్ని లక్షల కోట్ల రూపాయల ఖర్చా! ప్రాణాలు పోతేనేం అనిపించింది వారికి.

"ఇక్కడికి పంపబడే ఆక్సిజన్‌కి అయ్యే ఖర్చు ఎంతో ఊహించగలరా?" అన్నాడు బోర్డర్.

"అంటే చాలా ఖరీదైన ఆక్సిజన్ పీలుస్తున్న అదృష్టవంతులం. మృత్యువు అంచున ప్రయాణించే అత్యంత ఖరీదైన జీవితం మాది" అన్నాడు అశ్వద్థామ.

"ఎస్ అశ్వద్థామ"

"సార్ నాదో చిన్న డౌట్!?"

"అడుగు..."

"ఈ ఆపరేషన్ కంప్లీట్ అయ్యేవరకూ. మీరు కూడా మాతో ఉండడానికి అవకాశం లేదా!? మధ్యలోనే మీ లాసెంజిల్స్ ప్రయాణం ఏమిటి?"

"అదే తెలియజెయ్యబోతున్నాను. ఇక్కడ ఉండే ప్రతి సైంటిస్ట్ తినే బ్రేక్‌ఫాస్ట్ మొదలు డిన్నర్ వరకూ. ఎవ్వరి థింగ్ మెడికేటెడ్ ఫుడ్ కాబట్టే మనిషిగా ఇక్కడ జీవించగలుగుతున్నారు"

"అంటే?"

"ఇక్కడి పరిశోధనలో ఉపయోగించబడే ప్రతి ముడిపదార్థం శరీరానికి హానికరమైనదని నీకు తెలియదా?"

"ఈజిట్?"

"మనం తిరిగి మన వాతావరణంలోకి ప్రవేశించిన తరువాత కలిగే సంఘర్షణలకు, ఒత్తిళ్లకు ఒక్కసారిగా మన శరీర స్థితి మారిపోయే ప్రమాదం ఉంది. నిర్ణీత సమయానికి మించి ఈ వాతావరణంలో ఉన్న మన సైంటిస్టును చూద్దువుగాని పద" అన్నాడు బోర్డర్.

"ఎక్స్‌క్యూజ్‌మి సార్!" అన్న ప్రియాంక గొంతు విని నడుస్తున్న ఇద్దరూ ఆగారు.

"సర్! నేను కూడా మీ వెంట రావచ్చా?" అంది.

అశ్వద్థామ సందేహంగా బోర్డర్‌వైపు చూశాడు.

"ఆమె అసిస్టెన్స్ కూడా నీకు అవసరపడుతుంది అశ్వద్థామా!" అన్నాడు బోర్డర్.

లిఫ్ట్‌లో మూడు నిమిషాలు ప్రయాణం తరువాత పై ఫ్లోర్‌లోకి ప్రవేశించారు. అక్కడ అడుగుపెట్టగానే ఏనాడో మరచిపోయిన కర్పూరపు వాసనలు వారి నాసికలను తాకాయి. సన్నగా వినిపిస్తుంది సుప్రభాతం. యస్! అదే! స్వామి వారి మేలుకొలుపు.

ఓహ్! ఎంతకాలం అయింది. చెవులకు ఇంపైన ధ్వనితరంగాలు సోకి మదిలో ఏదో రకమైన దివ్యానుభూతి కల్గింది. చాలా పెద్దదైన గదిని దాటి ముందుకు నడిచారు. ఎదురుగా తూర్పువైపునకు ముఖద్వారం కలిగి ఉన్న ఓ మందిరం కనిపించింది. అది బంగారంతో చేసినట్లుగా ఉంది. లోపల ఉన్నదేమిటో దూరం నుండి స్పష్టంగా కనిపించడం లేదు. నిలువెత్తు నల్లని విగ్రహం...ఎన్నడూ చూడనటువంటి వింత వింత రంగుల పుష్పాలతో అలంకరించి ఉంది.

"ఆ వెలుగులో...ఆ దివ్య మనోహర రూపం...ఓహ్! ఎంతటి దివ్యానుభూతి. వెంకటేశ్వరస్వామి వారి దర్శనభాగ్యం కలిగిందే!" అనుకున్నాడు అశ్వద్థామ.

చేతులెత్తి నమస్కరించారు సైంటిస్టులిద్దరూ. కళ్లు మూసుకుని భగవంతుని ధ్యానంలో ఉన్న అశ్వద్థామకు బోర్డర్ పిలుపుతో...ధ్యానభంగం అయింది.

"ఈ స్వామి వారికి నిత్యం మాలలు కట్టడానికి...పూలతోటలు పెంచుతున్నదెవరో చూస్తారా!" అంటున్న బోర్డర్ మాటలు వినిపించాయి.

అంతలో...

బోర్డర్ పరిచయం చేశాడా వృద్ధుణ్ని. "వీరు స్పేస్‌సిటీ సైంటిస్ట్ డాక్టర్ సంజయ్" అని. ఉలిక్కి పడ్డాడు... అశ్వద్థామ. పక్కనే ఉన్న ప్రియాంక చేతిని గట్టిగా పట్టుకున్నాడు.

ఎస్! నేను కాలేజీలో చదివే రోజుల్లో సంజయ్ ఫైనలియర్ చదువుతుండేవాడు. ఎంతో గొప్ప కవి. చరిత్ర సృష్టించే సైంటిస్ట్ అవుతాడని అందరూ అనుకునే వాళ్లు కూడా. ఆ సంజయ్ ఈ సంజయ్ ఒకరేనా? అయినా సంజయ్‌కు నాకు కేవలం నాలుగు సంవత్సరాలే కదా వయస్సులో తేడా. మరి ఇతడు వృద్ధుడే. ఆలోచనల నుండి బయట పడటానికి ప్రయత్నిస్తూ.

"ఐయామ్ అశ్వద్థామ జియాలజిస్ట్" అన్నాడు.

"నాకు తెలుసు. నువ్వు ఆంధ్ర కాలేజీలో నా జూనియర్‌వి" అన్నాడు వృద్ధుడు.

ప్రియాంక ఆశ్చర్యంగా వింటుంది వారి సంభాషణ.

"మీ...రు ఆంధ్రా కాలేజీలో చదివారా?" సంశయంగా అడిగాడు అశ్వద్థామ.

"ఎస్ మిస్టర్ అశ్వద్థామ! మీ కాలేజీలో చదివిన సంజయ్‌ను నే...నే..."

"మరేమిటిలా!?"

"అదే! దైవలీల ప్రకృతి ధిక్కారం"

ఆశ్చర్యంతో చూస్తున్న అశ్వద్థామ భుజం మీద చెయ్యి వేసి చెప్పాడు.

"మన మేధస్సుని ఉపయోగించుకుంటూ ప్రకృతిని ధిక్కరిస్తూ...ముందుకు పోతుంది సైన్సు."

సైంటిస్టుల నోట వినకూడని మాటలు వింటున్న అశ్వద్థామ ఆశ్చర్యపోతుంటే.

"నీలోని ఆశ్చర్యం నేను గమనించాను మిత్రమా! నా మనసే గల్లంతు పడే ఎన్నో ఆశ్చర్యకర సంఘటనలు కూడా నా అనుభవంలోకి వచ్చాయి"

అంతలో...అశ్వద్థామకు గతంలో బోర్డర్ చెప్పింది గుర్తుకు వచ్చింది.

బోర్డర్ చెప్పినట్లుగా ఈ వాతావరణంలో ఎక్కువ కాలం ఉండి ప్రయోగాలు చేయడం వల్ల యువకుడు, అందగాడు అయిన సంజయ్ వృద్ధుడు అయిపోయాడా అతని ఆలోచనలకు అంతరాయం కల్గిస్తూ మళ్లీ సంజయ్ కంఠం వినిపించింది.

"మానవజాతికే పెద్ద హెచ్చరికగా నాకీ రూపం. ఆధునిక సైన్సు పరిశోధనలని సవాలు చేస్తూ ఊహకి మించిన వింతలా 30 సంవత్సరాల వయస్సుకే ఆరోగ్యవంతమైన నా శరీరం సడలిపోయి 90 ఏళ్ల వృద్ధుడి శరీరంలా అయిపోయింది. అంగారక గ్రహానికి దగ్గరలో ఏర్పాటు చేసిన స్పేస్‌సిటీలో సంవత్సరానికి మించి ఉన్న సైంటిస్టులంతా భూమి వాతావరణం లోనికి వచ్చిన మరుక్షణం వృద్ధులై మరణించారు కూడా. అంగారక రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ కోసం నియమించబడిన సీనియర్ సైంటిస్టులు చాలా మంది ఈ దుర్ఘటనలకు ఊపిరి ఆగిపోయేటంతగా కలత చెంది ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు. ఇదంతా సీక్రెట్‌గా జరిగిపోతుంటుంది. ప్రజలకు ఎప్పటికీ తెలియనిది ఒక్క విషయం చెబుతాను నమ్ముతారా? భగవంతుణ్ని మరచిపోయేటంతగా సైన్సు ఎంతో అభివృద్ధి చెందింది. కానీ ఒక సైంటిస్టునైన నేను చివరికి ఆ భగవంతుని సన్నిధిలోనే ప్రశాంతంగా గడపగలుగుతున్నాను. ఇది నిజం.

ఇప్పుడు మీరు చేస్తున్న యుద్ధం భగవంతుడి మీదికి దండయాత్ర చేయడం వంటిదే. కానీ భగవంతుడి నిర్ణయాలకు వ్యతిరేకంగా మీరు పోరాడటానికి కావల్సింది ఒక్క విజ్ఞానం మాత్రమే కాదు ఆ సర్వాంతర్యామి కరుణ, కటాక్షం కూడా ఉండాలి. అప్పుడే ఆయన్ని కూడా సాధించగలరు" అని.

ఇక చెప్పేది ఏమి లేదన్నట్లు మౌనంగా మందిరం లోపలికి వెళ్లిపోయాడు సంజయ్. నోరు తెరచుకుని చూస్తున్న అశ్వద్థామ భుజం తట్టి "మిమ్మల్ని ఇక్కడికి తీసుకువచ్చింది భయపెట్టాలని కాదు. సంపూర్ణ విషయావగాహన ఉంటుంది అని, అది మీకు ఉపయోగపడుతుందేమోనని ఫ్యూచర్‌లో తప్పటడుగు వేయకుండా కాపాడుతుందని" అన్నాడు బోర్డర్.

"మిస్టర్ అశ్వద్థామా నేను లాసెంజల్స్ వెళ్లిపోతున్నానన్న సంతోషం కంటే మిమ్మల్ని వదిలి వెళ్లిపోతున్న బాధే ఎక్కువగా ఉంది. నా భవిష్యత్ ఏమిటో! తెలీదు. ఊహించలేము కూడా. కాబట్టి నాదో కోరిక. అది మీకు నచ్చుతుందో లేదో!" అన్నాడు బోర్డర్.

"చెప్పండి సార్! మీ అనుభవంలో నుండి ఆమెకు ఏ సలహా అయినా ఇవ్వొచ్చు అదే మీ కోరిక అయితే తప్పకుండా తీరుస్తాను" అన్నాడు అశ్వద్ధామ.

"మీరిద్దరు వెంటనే వివాహం చేసుకోండి" అన్నాడు బోర్దర్.

"ఒంటరి చావు కంటే జంటచావు తృప్తినిస్తుందన్న ఆలోచనతో చెప్పి ఉంటాడా!" అనుకుని నవ్వుకున్నాడు అశ్వద్ధామ.

"ప్రియాంక మాత్రం నేను రెడీ! నువ్వు రెడేనా" అంటూ కన్నులు ఎగరవేసి ఆమె నాలుక గులాబిరంగు పెదవుల మీద తాకించి మెరుస్తున్న పెదవుల మాటున దాగిన అందమైన పలువరుస కనిపించేలా నవ్వింది.

***

బహీర్‌ఖాన్‌తో మీటింగ్ అనంతరం ఢిల్లీ వచ్చేసిన హిమసమీర ఈ ఇన్ఫర్మేషన్‌ని భార్గవ్‌కి ఎలా తెలియజేయాలా అని తీవ్రంగా ఆలోచిస్తోంది. ఒకేఒక మార్గం కనిపించిందామెకు. భార్గవ్ ఊటీ రావచ్చు. కారణం! ఊటీ నేషనల్ స్కూల్‌లో చదువుతున్న కూతురు కోసం. ప్రతి సంవత్సరం అదే రోజు హిమసమీర ఉదయం పావని కలసి బర్త్‌డే సెలబ్రేట్ చేసి వెళ్లిపోతుంది. భార్గవ్ మధ్యాహ్నం తరువాత పావని కలుస్తున్నాడు. అది ఆనవాయితీగా జరుగుతుంది కాబట్టి రేపు బర్త్‌డేకి పావని తప్పనిసరిగా కలుస్తాడు. అక్కడ చెప్పాలి అనుకుంది. హిమసమీర తన భర్త భార్గవ్ గురించి ఆలోచనల్లో ఎంతో వేదనకి గురి అయింది. మాతృదేశం మీద పగతో పావని, ప్రియమైన భర్తని దూరం చేసుకుని ఖాన్ బహద్దూర్ కబంధహస్తాల్లో నలిగి మోసపోయింది.

నిజమైన ప్రేమికుడు భార్గవ్. హిమసమీర అంటే అతనికి ఎంతో ప్రేమ. చెప్పటానికి మాటలు లేవు. మళ్లీ జన్మంటూ ఉంటే మరొక్కసారి భార్గవ్‌తో కలిసి జీవితాన్ని పంచుకోవాలి కడవరకూ. అతని సాన్నిధ్యంలో సేదతీరాలని అనుకుంది.

ఇన్ఫర్మేషన్ అందిన మరుక్షణమే భార్గవ్ రంగంలోకి దిగాడు. ముష్టివాళ్ల రూపంలో అన్ని రాష్ట్రాల్లో పాగా వేసిన శత్రుదేశపు ఏజెంట్స్‌నందరినీ ఎక్కడి వారక్కడే చచ్చేలా ఏర్పాటు చేశాడు. కానీ అతని బ్రెయిన్‌లో ఓ ఆలోచన ఎక్కడో! ఏదో నిగూఢమైన చర్య జరుగుతుందన్న అనుమానం ప్రారంభమైంది.

అసలు ప్రమాదం ఈ ఏజెంట్స్ వల్ల కాకపోవచ్చు అన్న భావం కలిగింది. హిమసమీరకి కూడా తెలియనంత అతి రహస్యంగా ఖాన్ బహద్దూర్ ఆ ప్లాన్ స్వయంగా అమలుచేయడానికి పూనుకోవచ్చు అన్న ఆలోచన మనసులో మెదిలిన మరుక్షణం ఢిల్లీకి బయలుదేరాడు భార్గవ్.

***

సీక్రెట్ చాంబర్‌లోని టేబుల్ ముందు కూర్చుని ఉన్నాడు భార్గవ్. ఖాన్ బహద్దూర్ గత రెండు నెలలుగా ఏయే ప్రదేశాలకు వెళ్లాడో వాటి తాలూకా రిపోర్ట్ అన్నీ ఆ టేబుల్ మీద పడి ఉన్నాయి. వాటిని క్షుణ్ణంగా పరిశీలించడం ప్రారంభించిన భార్గవ్ కొన్ని పాయింట్స్ నోట్ చేసుకున్నాడు. శ్రీహరికోట ప్రాంతాలకు వెళ్లినట్టు మొదటి పాయింట్‌గా టిక్ చేశాడు. హిందూ మహాసముద్రం పరిసర ప్రాంతాల్లో రహస్యంగా తిరిగినట్లు రెండవ పాయింట్ టిక్ చేశాడు. అత్యంత సీక్రెట్ అయిన అండర్ వాటర్ లేబరేటరీస్‌కి సంబంధించినదేదో ఇన్ఫర్మేషన్ ఖాన్ బహద్దూర్ సేకరించినట్లు ఊహించాడు. వీటి ఆధారంగా ఒక రిపోర్ట్ తయారుచేసిన భార్గవ్ వెంటనే ప్రధానిని కలవడానికి నిశ్చయించుకున్నాడు. ఖాన్ బహద్దూర్ వల్ల ప్రమాదం వాటిల్లబోతుందని ఊహించాడు కానీ ఖాన్ బహద్దూర్ నియమించిన ఏజెంట్ అండర్ వాటర్ లాబొరేటరీస్‌లోనే ఉన్నాడని అక్కడే ఉండి అతి పెద్ద ప్రమాదం సృష్టించబోతున్నాడని వెనక్కు తిరిగి చూసే అవకాశం కూడా లేకుండా ఆస్ట్రాయిడ్స్‌ని త్రిప్పికొట్టి పవర్‌తో భారత్‌ని మసిబొగ్గుగా మార్చడానికి ప్రయత్నం చేయబోతున్నాడని భార్గవ్‌కు తెలిసే అవకాశం లేదు.

***

బోర్దర్ చిరునవ్వుతో అన్నాడు "టుడే ఈజ్ ది లాంగెస్ట్ డే!" అని.

"అవును సార్ ఈ రోజుతో మీ నుండి మేం నేర్చుకోవాల్సినదంతా పూర్తయింది. కానీ మీరు వెళ్లిపోవడం మాకు దూరమయిపోవడమే అవుతుంది. ఈ రోజుకు మరి కొన్ని గంటలైనా పెరిగితే బాగుండుననిపిస్తుంది" అన్నాడు అశ్వద్ధామ.

"బోర్దర్ సర్ నాదో డౌట్ క్లియర్ చేస్తారా?" అడిగింది ప్రియాంక.

"యస్! అడుగు."

"ఏజీజీఆర్ మిషనరీకి స్విచ్ సిస్టమ్ లేకుండా ఎలక్ట్రానిక్ సిస్టమ్స్‌లో అమర్చవచ్చుగా" అడిగింది ప్రియాంక.

"అది సాధ్యపడదు ప్రియాంకా! మనిషి చేయాల్సిన పని కంప్యూటర్స్ చేస్తున్న రోజుల్లో ఇది మాత్రం అసాధ్యం. మన మాస్టర్ కంప్యూటర్ కూడా చేయలేదు. కారణం ఏమిటో మీకు స్పేస్ సిటీలో తెలుస్తుంది" చెప్పాడు బోర్దర్.

"ఆఖరి వారం రోజులు మా ట్రైనింగ్ ఎక్కడో చెబుతారా?"

"అది చాలా సీక్రెట్ ప్లేస్ నాకు కూడా తెలియదు" అన్నాడు బోర్దర్.

"నాకు తెలుసు. అక్కడే మృత్యువు పొంచి ఉంటుంది" అని మనసులో అనుకున్నాడు అశోక్.

అశోక్ పాకిస్తాన్ ఏజెంట్ అని మాస్టర్ కంప్యూటర్‌కి కూడా తెలిసే అవకాశం లేద కారణం- ఉన్న ఒక్క అవకాశం అండర్‌వాటర్ టెక్నాలజీ యూనివర్సిటీలో పని స్తున్న ప్రొఫెసర్ విశ్వాంబర్ దృష్టిని దాటి దిగంతాలకు చేరుకుంది.

టైమ్ మిషన్‌ని పోలి ఉన్న పెద్దసైజు ఐస్‌బోట్ సైజు ఉన్న మిషన్ దగ్గరకు సైం స్టులందర్నీ తీసుకువెళ్లాడు బోర్దర్. ఆ మిషన్ ఉపరితలం మీద పెద్ద సైజు బటన్స్ ఉన్నాయి. ఇచ్చిన కోడ్ ప్రకారం దానిమీద సంకేతాలను స్టడీ చేయడం మొదలుపె ట్టారు. ఆ రోజంతా సంతోషంగా సరదాగా ముగిసింది. "ప్రియాంక తెలివై అమ్మాయి" అని చాలాసార్లు అనుకున్నాడు అశ్వద్ధామ. ఏ విషయాన్నయినా వెంట అర్థం చేసుకుని ఎన్నో విధాలుగా విశదీకరించి చెప్పగలుగుతుంది. ఆమె అద్భుతమై కంప్యూటరైజ్డ్ బ్రెయిన్‌కి విస్మయం చెందిన అశ్వద్ధామ అనుకున్నాడు బోర్దర్ లే లోటు ఈమె భర్తీచేస్తుందని.

ఆమె సాన్నిహిత్యం అశ్వద్ధామకి ఎంతో ఆహ్లాదాన్ని కలిగించేటట్లుగా ఉంటుంద గమనించాడు. భార్గవ్ ఆలోచనలకు అంతరాయం కల్గిస్తూ...

"మీ కోరికలు ఏవైనా ఉంటే చెప్పండి. తీర్చి వెళ్లాల్సిన బాధ్యత నాదే!" అన్నా బోర్దర్. మళ్లీ భూమిని చూస్తారో లేదో అన్నట్లు ఆఖరి కోరికలు ఏమిటి అన్న బోర్దర్ అడుగుతుండగా అతని కళ్లలో నీటిని గమనించాడు అశ్వద్ధామ.

"సబ్‌మెరైన్‌లో ఒక్కసారి సముద్రం మీదకు వెళ్లాలని మళ్లీ ప్రకృతిని ఒక్కసా చూడాలని" అందరూ అడిగారు.

"ఈరోజెలాగూ నేను వెళ్లిపోతున్నాను. నాకు సెండాఫ్ ఇవ్వడానికి మీరెలాగ వస్తారు. అదే మీ కోరిక అయింది థాంక్స్ మైడియర్‌ఫ్రెండ్స్" అన్నాడు బోర్దర్.

మొట్టమొదట రోజు వారందరి పరిచయ కార్యక్రమం కోసం ఏర్పాటు చేయబడి విందులాంటిది బోర్దర్ వీడ్కోలు పార్టీగా ఎరేంజ్ చేశాడు.

డిన్నర్ అయిపోయింది. అందరూ సముద్రం ఉపరితలం మీదకు వెళ్లారు. హె కాప్టర్‌లో ఎక్కిన బోర్దర్ వారిని వదలలేక వదిలి వెళ్తున్నట్లు కనిపించాడు.

మరో రెండు గంటలు సముద్రం ఉపరితలం మీద ప్రకృతిని పరవశంతో చూస గడిపారు. తిరిగి అండర్‌వాటర్ లేబొరేటరీలో ప్రవేశించేసరికి అశ్వద్ధామను చూస రోబో గమ్మత్తుగా చెప్పింది.

"కొత్త కమాండర్‌కి స్వాగతం" అని.

"రేపటి ప్రయాణం ఎక్కడికో తెలియదు. నే కమాండర్‌ని ఏంటి? హాస్యమాడకు" అన్నాడు అశ్వద్ధామ.

"రేపటి ప్రయాణం ఎక్కడికో ఎవరికీ ఆఖరికి ప్రైమ్ మినిస్టర్‌కి కూడా తెలియదు ఒక్క మాస్టర్ కంప్యూటర్‌కి తప్ప" అంది రోబో.

ఉదయం ఆరుగంటలకు అలారం మ్రోగింది. అందరూ కొత్త ప్రదేశానికి వెళ్లబో తున్న ఉత్సాహంతో ఉన్నారు. చాంబర్ నుండి బయటకు వచ్చేసరికి ఎప్పుడూ ఉండే నాలుగుచక్రాలు గల వాహనాలు కనిపించలేదు. వాటి స్థానంలో గ్లోబుల వలే ఉన్న వాహనాలు రెండుసీట్లు కలిగినవి ఫ్లోర్‌కి అడుగు ఎత్తులో ఏ ఆధారం లేకుండా నిల ఉన్నాయి.

వాటిమీద కూడా పేర్లు, బ్లడ్‌గ్రూప్ రాసి ఉన్నాయి. "ఎక్కడికో ఈ ప్రయాణం"

అనుకుంటూ వాహనం ఎక్కారు. అశ్వద్ధామతో పాటుగా అశోక్ కూర్చున్నాడు. అది అశ్వద్ధామను మృత్యువుకి సమీపంగా తీసుకువెళుతుందని ఎవరికీ తెలియదు.

ప్రియాంక పక్కన రోబో, మిగిలిన వాహనాల్లో మరో నలుగురు కూర్చున్న మరు క్షణం వాహనాలు వేగంగా పైకి లేచాయి.

***

కట్లపాము, పొడపాము, రక్తపింజరి వంటి క్రూరమైన అసహ్యకరమైన పాముల కళ్లల్లో కనబడే కాటువేసే చూపులే కాక పొడవైన దేహం కలిగిన ఆకారం కనిపించింది.

ఆమె వణికిపోతోంది. భయంతో అరుస్తోంది. కానీ ఆ అరుపు గొంతులో నుండి బయటకు రావడం లేదు. క్షణక్షణానికి నిలువెల్లా రోమాలతో నిండిన నల్లని ఆకారం మీదకి వచ్చేస్తుంది. కెవ్వుమన్న అరుపు. చెవులు చిల్లులు పడేలా ఊపిరి ఆగిపోయిందా అన్నంత భయంతో. హిమసమీరకు మెలకువ వచ్చింది అప్పటికే. వల్లంతా చెమటలతో తడిసిపోయింది. 'ఓహ్! ఎంత భయంకరమైన కల' అనుకుంది.

ఈమధ్య ఆమెలో ఆందోళన మరీ ఎక్కువై పోయింది. ఎంతో ధైర్యంగా ఉండే హిమసమీర కూడా క్షణక్షణం చిన్న చప్పుడైనా ఉలిక్కిపడుతోంది.

భర్త, కూతురు తరచూ గుర్తుకు వస్తున్నారు. ఖాన్ బహద్దూర్ భార్గవ్‌కు ఏదైనా ఆపద తలపెడతాడని భయం కూడా కలుగుతుందామెకు.

"ఇప్పటికే ఖాన్ బహద్దూర్‌కు తన మీద అనుమానం కలిగింది. ఎందుకైనా మంచిది మరింత జాగ్రత్తగా ఉండాలి" అనుకుంది. బెడ్‌మీద నుండి లేచి నిలబడింది. మెల్లగా విండో వైపు నడిచింది. కర్టెన్ కొద్దిగా ప్రక్కకి తప్పించి కిందకు చూసింది.

ఎక్కడికో తీసుకువెళ్లిపోతున్నట్లు తను భార్గవ్‌ని "పాప కావాలి" అని అడుగుతున్నట్లు రక్తం మడుగులో ఉన్న హిమసమీరను భార్గవ్ దగ్గరకు తీసుకుని "నీకేమీ కాదు సమీరా! నేనున్నాను సమీరా! నిన్ను వదలి వెళ్లను" అంటున్నట్లుగా ఏవో ఆలోచనలు.

మెదడు వేడెక్కిపోతుంది. నిద్ర రావడం లేదు. "తెల్లవారే పాప దగ్గరకు వెళ్లాలి. కానీ ఈ పరిస్థితుల్లో పాపని కలవటం అంత మంచిది కాదేమో. ఖాన్ బహద్దూర్ డేగ కన్నులు పాప మీద పడకూడదు అక్కడకి వెళ్లడం మంచిది కాదు" అనుకుంది.

అంతలో... భళ్లున శబ్దం... కిటికీ అద్దాలు పగిలిన శబ్దంలా వినిపించింది. ఓ బుల్లెట్ అద్దాన్ని చేధించుకుని బెడ్ వెనుకవైపు ఉన్న గోడను తాకి పేలింది.

ప్రమాదం అంచున ఉంది హిమసమీర.

***

సైంటిస్టులు ప్రయాణిస్తున్న గుండ్రని వాహనాలు లిఫ్ట్ ఉన్న ప్రదేశం దగ్గర ఆగిన వెంటనే కింద ఫ్లోర్ ఓపెన్ అయింది. బంకర్‌లా ఉన్న దానిలోనికి వేగంగా దూసుకుపోయాయి. వారు కూర్చున్న సీట్లు వాళ్లని పట్టి ఉంచినట్లున్న దాన్ని బట్టి చూస్తే వాహనాలు ఎంతో వేగంతో వెళుతున్నాయని గ్రహించారు.

తొమ్మిది మైళ్ల దూరం వెళ్లిన తరువాత ఉన్నటువంటి మార్గం. చాలా...చాలా...వెడల్పు అవుతూ...క్షణక్షణానికి పెద్దవుతుండగా ఒక్కసారిగా టన్నల్ నుండి బయటకు దూసుకువచ్చాయి వాహనాలు.

చల్లటి గాలులు, పక్షుల కిలకిలరావాలతో పచ్చని చెట్లతో ప్రకృతి స్వాగతం పలుకుతుందక్కడ. ఎన్నాళ్లయింది! ఈ ప్రకృతి దృశ్యాలను. పచ్చని చెట్లను చూసి కనువిందు చేస్తున్నాయే. మరో అద్భుత ప్రపంచం అనుకున్నారంతా.

"భూమి మీదకు అడుగు పెట్టాం!" అన్నాడు అశ్వద్ధామ. రోబో నవ్వుతూ చెప్పింది.

"మిస్టర్ అశ్వద్ధామ ఇది భూమి కాదు"

"మరో ఆర్టిఫిషియల్ గ్రహమా!" అన్నాడు ఆశ్చర్యంగా చూస్తూ.

"మీరు ఇప్పుడు చాలా ఎత్తయిన ప్రదేశంలో ఉన్నారు. చుట్టూ సముద్రం" రోబో చెబుతుండగా వాహనాలు పచ్చటి మైదానాలు ఉన్న ప్రదేశంలో ఆగాయి.

డోర్ తెరచుకున్న మరుక్షణం అందరు కిందికి దూకి పచ్చటి నేల మీద పడి ఆనందంగా దొర్లారు. వారి ఆనందం చూసి రోబో రెండు నిమిషాల పాటు మౌనంగా ఉండిపోయింది. తర్వాత కాసేపటికి "మిస్టర్ అశ్వద్ధామ" అంటూ రోబో పిలువుకిగానీ ఈ లోకంలోకి రాలేదు.

"మనం ఇప్పుడు అండర్‌వాటర్ లాబ్‌కి 15వేల అడుగుల ఎత్తులో ఓ పర్వతం మీద ఉన్నాం. చుట్టూ సముద్రం" అంది రోబో.

"ఈ వారం రోజులు ఎక్కడో సీక్రెట్‌గా ట్రైనింగ్ ఉంటుంది అన్నారు. అదేదో ఇక్కడే అయితే బావుంటుంది" అన్నాడు అశ్వద్ధామ.

"అవును ఆ సీక్రెట్ ప్లేస్ ఇదే. మన అండర్‌వాటర్ లాబ్‌కి ఆక్సిజన్ సప్లై జరిగేది కూడా ఇక్కడి నుండే" అంది రోబో.

"మోస్ట్ సీక్రెట్ ప్లేస్" అని నెమ్మది నెమ్మదిగా అంది. కానీ వారికి అర్థం కాలేదు.

అందరూ నిలబడి ఉన్నారు. రోబో వైపు చూస్తున్నారు. తదుపరి కార్యక్రమం ఏమిటా? అన్నట్లు. విమానం రెక్కలు గాలిని చేధించుకుని ముందుకి పోవడం వలన వచ్చే ధ్వని వినిపించి అంతలోనే ఆగిపోయింది.

స్...స్...స్...స్ అన్న శబ్దంతో వారి ముందున్న పచ్చటి ప్రదేశం షట్టర్స్ ఓపెన్ అయినట్లుగా రెండుగా విడిపోయింది. అదీ! కొంత ప్రదేశం వరకూ! ఆఫ్ రౌండ్‌లో...

గుండ్రంగా కిందికి దిగుతున్న స్టెప్స్ కనిపించాయి. కదులుతున్న మెట్లు, వాహనాలు అక్కడే వదలి రోబో వెనుగ్గా మెట్లమీద నిలబడ్డారు. చాలా కిందికి వెళ్లిన తరువాత. కాస్త దూరంలో చుట్టూ చిన్న చిన్న గేట్లు అమర్చి ఉన్నప్రదేశం లోపలి భాగంలో వారిని స్పేస్‌లోకి తీసుకువెళ్లబోయే స్పేస్‌షిప్ కనిపించింది.

గంటకు 3500 కి.మీ. వేగంతో ప్రయాణం చేసే జెట్ విమానాలు కొన్ని స్పేస్‌షిప్ చుట్టూ కాపలా కాస్తున్న సైనికుల్లా నిలచి ఉన్నాయి. పెద్ద ధ్వజ స్తంభంలా ఉన్న చోట ఓ అణుగడియారం ఫిక్స్ చేయబడి ఉంది. మరో పక్కగా వెలిగిపోతున్న గోళాకారం నుండి వచ్చే వెలుగు అక్కడ ఉన్న అణువణువుని స్పష్టంగా చూపిస్తోంది.

***

అంతరిక్షయాత్ర మరో వారం రోజుల్లో ప్రారంభం కానుంది. చెయ్యవలసింది ఏమిటో రోబో ఇంకా చెప్పలేదు. ఇక్కడికి వచ్చినప్పటి నుండి ఏదో ప్రమాదం పొంచి ఉందని సిక్స్‌సెన్స్ హెచ్చరిస్తోంది. అవును అశోక్ ప్రవర్తనలో ఏదో మార్పు కొద్దికాలంగా అనుమానం మరింత బలపడే సంఘటనలు. ఏదో సస్పెన్స్‌తో కూడిన కుట్ర అతని వల్ల జరగబోతుందని ఊహించాడు అశ్వద్ధామ.

కారణం.

ఓరోజు ప్రియాంక క్యాప్సుల్ బాక్స్ కనిపించకపోవడం ఆ సమయంలో అశోక్ ప్రవర్తన అనుమానాస్పదంగా ఉంది. ఒళ్లు జలదరించే సన్నివేశం అది.

ఆ రోజు గురువారం. అందరూ హీట్ రూమ్‌లో ఉండవలసి వచ్చింది. 60 నిమిషాలు దాటకుండానే నిద్రలేచి బయటకు వచ్చేశాడు అశ్వద్ధామ. ప్రియాంక తప్ప మిగిలిన వాళ్లందరూ వాహనాల దగ్గర కనిపించారు. "ప్రియాంక ఎక్కడ?" అని అశోక్‌ని అడిగాడు. "ఐ డోంట్ నో" అని మొరటుగా సమాధానం చెప్పాడు. అప్పుడు గుర్తించాడు అతని కళ్లలోని తేడా.

అశ్వద్ధామ పరుగున వెళ్లి ప్రియాంక రూమ్‌లోకి ప్రవేశించడానికి ప్రయత్నిస్తుండగా చెప్పాడు అశోక్ "డోన్ట్ డిస్టర్బ్ హెర్...జస్ట్ ఇప్పుడే ఆమె లోనికి వెళ్లింది" అని అనడమే కాదు. ఆపడానికి కూడా ప్రయత్నించాడు. అయినా అశ్వద్ధామ ఊరుకోలేదు. అనుమానం నివృత్తి చేసుకోవడానికి ఆమె రూమ్‌లోకి ప్రవేశించాడు.

అప్పటికే ప్రియాంక నాసిక నుండి పెదవుల చివర్ల నుండి రక్తం చిమ్ముతోంది. ఆమె పరిస్థితి ఏమిటో? అర్థం కాలేదు. రక్తం కక్కుతుంది. ఒళ్లంతా ఆవిర్లు, సెగలు క్రమ్ముతున్నాయి. ప్రియాంక శాశ్వత నిద్రలోకి వెళ్లిపోయిందా!? కోమానా? భయంతో కలిగిన కంగారులో అతనికి ఏం చేయాలో అర్థం కాలేదు. మరుక్షణంలోనే బోర్డర్ చెప్పింది జ్ఞప్తికి వచ్చింది. క్యాప్సుల్ వెయ్యాలి అని.

ఎంత వెదికినా క్యాప్సుల్ బాక్స్ కనిపించలేదు. ఏమైంది? క్షణక్షణానికి ఆమె మరణానికి దగ్గర అవుతుంటే.

అశ్వద్ధామకు టెన్షన్ పెరిగిపోతుంది. ఆమె ఏమవుతుందో? అన్న ఆలోచన అతణ్ని పిచ్చివాణ్ని చేస్తుంది. యస్...ఆమె బ్లడ్ గ్రూప్ 'ఒ' పాజిటివ్. ఇద్దరిది సేమ్ అయితే క్యాప్సుల్ ఉపయోగించవచ్చు గదా! అంతలోనే ఏదో అనుమానం.

శరీరంలోని కండరాలు, రక్తనాళాల్లోని రక్తం సరఫరాలను, మనిషితత్వాన్ని బట్టి క్యాప్సుల్ తయారుచేయబడిందని బోర్డర్ చెప్పి ఉన్నాడు. క్యాప్సుల్ వెయ్యవచ్చో కూడదో అని సంశయం...సమయానికి బోర్డర్‌గానీ, రోబో గానీ లేకపోవడం దురదృష్టం. ఏమయితే అయిందని బాక్స్ నుండి ఓ క్యాప్సుల్ తీసి అందులో సగభాగం మాత్రమే ఆమె గొంతులో వేసి వాటర్ పోశాడు. కొన్ని సెకన్ల తరువాత ఆమె కళ్లు తెరచింది. ఆమెను భుజాల మీదికి ఎత్తుకుని వాహనం మీద కూర్చోబెట్టాడు. ల్యాబ్‌లోకి ప్రవేశించిన మరుక్షణం రక్తం ఎక్కించాడు. బ్లడ్ ఎక్కించిన కొన్ని నిమిషాలకు కాస్త తేరుకుంది. అప్పుడే! ప్రత్యక్షమైన రోబో అశ్వద్ధామ కంగారు పడటం చూసి అంది. "మెయిన్ కంప్యూటర్‌ని అడిగితే ట్రీట్‌మెంట్ తెలిసేది కదా" అని.

కంగారులో ఆ విషయం మరచిపోయినందుకు సిగ్గుపడ్డాడు అశ్వద్ధామ.

"క్యాప్సుల్ సగం ఉపయోగించడం వల్ల ప్రమాదం తప్పింది. వెరీగుడ్ డెసిషన్" అని అభినందించింది కూడా.

ఆ సంభాషణ వింటున్న ప్రియాంక జరిగిందేమిటో? గ్రహించి కృతజ్ఞతా పూర్వకమైన చూపులతో అశ్వద్ధామ వైపు దృష్టి నిలిపింది. అతని హృదయంలో...మనస్సులో...వజ్రాలు పొదిగిన బంగారు ఫ్రేమ్ అప్పటికప్పుడు రూపుదిద్దుకుని ఆ చూపుల్ని చిత్రపటంలా మలచి శాశ్వతంగా నిలచిపోయేలా ఫిక్స్ చేసింది. క్యాప్సుల్ బాక్స్ ఎలా మిస్సయిందో? మిస్టరీగానే మిగిలిపోయింది. బోర్డర్ ఆ విషయాన్ని అంత సీరియస్‌గా తీసుకోలేదు. కారణం ఇక్కడికి వచ్చిన సైంటిస్ట్స్‌లో ఎవర్నీ అనుమానించవలసిన అవసరం ఎటువంటి పరిస్థితుల్లో ఉండదని కాబోలు.

***

ఫైనల్ వీక్‌లో అందరూ పర్వతప్రాంతాన్ని చేరుకున్న తరువాత అక్కడ వారికి ఉక్కుతో తయారైన భవంతులను కేటాయించారు. ప్రత్యేకంగా సైంటిస్టుల కోసం ఏర్పాటు చేసినట్లుగా ఉన్నాయవి. అశ్వద్ధామ ఆలోచనలో ఉండగా అశోక్ వచ్చాడు.

"చెప్పు అశోక్" అన్నాడు అశ్వద్ధామ.

"మీ స్పేస్ కాలుక్యులేటర్ కావాలి సార్" అన్నాడు.

ఇచ్చిన వెంటనే "థాంక్స్" చెప్పి వెళ్లిపోయాడు.

అసలీ రోజు ఉదయం ప్రియాంకను కలుద్దాం అనుకుని కూడా. కంప్యూటర్ వర్క్ పూర్తి కాలేదని రూంలోనే ఉండిపోయాడు అశ్వద్ధామ.

లంచ్ టైమ్ అయింది. కాలింగ్ బెల్ మోత వినిపించింది. స్క్రీన్ వైపు చూశాడు.

"థాంక్ గాడ్ ప్రియాంకా! ...ఓహ్" అనుకుంటూ

డోర్ తీశాడు. ఎదురుగా నవ్వుతూ ప్రియాంక.

ఎంతోప్రేమగా అతనివైపు చూస్తున్న ఆమె కన్నుల దృశ్యాన్ని అతని మనసులో ఏనాడో బంధించాడు గుండెల్లో కోటి వీణలు మ్రోగుతున్నట్లుంది ఆమె తోడు.

"రా...! ప్రియాంకా!" స్వాగతం పలికాడు. లోపలికి రావడంతోనే లంచ్ టేబుల్ మీద ఉన్న డిషెస్‌వైపు చూసి ఈ రోజు ఏ విటమిన్ ఫుడ్ అంది ప్రియాంక.

అశ్వద్ధామ ఆమె ముఖంలో మౌనంగా ఉన్న అందాలను చూస్తూ అలా ఉండిపోయాడు. స్ప్రిట్ సెకండ్ మెర్క్యురీ లైటు వెలుగులో ఆమె మెడలో మెరిసి మాయమైంది ఏమిటో? గుర్తించడానికి ప్రయత్నిస్తూ కాస్త ముందుకు వంగాడు.

ఆమె వంపుల్ని తాకుతూన్నది మంగళసూత్రమే.

ఎస్! షి ఈజ్ మ్యారీడ్.

'సారీ! ప్రియాంకా! వివాహిత స్త్రీని కూడా నాతో సగభాగంగా ఊహించుకుని ఎంత పొరపాటు చేశాను. నన్ను క్షమించగలవా?' అనుకున్నాడు మనసులో.

సరిగ్గా అప్పుడు ప్రియాంక మనసులోనే అశ్వద్ధామకు మందిరం నిర్మించి పూజ చేస్తుందని అతనికి తెలియదు. ఆమె వివాహం వెనుక ఉన్న గాథ ఏనాడో ముగిసి చరిత్ర అయిపోయిందని ఆమె చెబితే గానీ అతనికి తెలియదు కదా.

మరో మగవాణ్ని మనసులో నింపుకున్న గుర్తు ఆ మంగళసూత్రం. ఆమెని...అశ్వద్ధామ తన హృదయంలో నుండి ఎలా తొలగించాలా అని ఆర్కిమెడిస్ సూత్రం ఆధారంగా ఆలోచిస్తున్నాడు.

"మిస్టర్ అశ్వద్ధామా! అలా బయటకు వెళదాం వస్తారా!" అడిగింది.

అప్పటిదాకా ఆమె కళ్లను చుట్టి కాలివేళ్ల కొనగోటి దాకా ప్రేమగా చూస్తున్నాయి అశ్వద్ధామ కళ్లు. ఆమెను దృష్టి నుండి తప్పించి ఆమె నడుస్తుంటే వెనుకగా అడుగులు వేశాడు. "మనం వాహనం ఉపయోగించవచ్చా!" అడిగింది ప్రియాంక.

"కంట్రోల్ నిర్దేశించబడిన వాహనం అది. మనం ఎక్కడికి వెళ్లాలనుకుంటే అక్కడికి వెళ్లలేం" చెప్పాడు అశ్వద్ధామ.

"అయితే పాదాలకే పని చెబుదాం" అంది.

నవ్వుతూ "ఓకే." అన్నట్టు తల ఊపాడు అశ్వద్ధామ.

ప్రియాంకకు అప్పుడు భర్త మనసులో మెదిలాడు.

అశ్వద్ధామ సాహచర్యం ఆమెకు ఎంతో ఆనందాన్నిస్తుంది. భర్తతో అలాంటి అనుభవం పంచుకోలేకపోయింది. ప్రియాంక భర్త నుండి విడాకులు పొందాలి అనుకుంది అంతేకాదు అశ్వద్ధామను వివాహం చేసుకోవాలని కూడా అనుకుంది.

భవనం నుండి బయటకు వస్తున్నప్పుడు రెండు కళ్లు వారిని సెర్చ్ చేస్తున్నట్లు అనిపిస్తే! గిరుక్కున వెనక్కు తిరిగి పైకి చూశాడు అశ్వద్ధామ. బైనాక్యులర్స్ వంటి సాధనంతో చూస్తున్న అశోక్ స్ప్రిట్ సెకండ్‌లో బాల్కనీలో ఉన్న స్తంభం చాటుకు తప్పుకోవడం అశ్వద్ధామ దృష్టిని దాటిపోలేదు. ఇద్దరూ చాలా దూరం నడిచారు. పచ్చని తివాచీ పరచినట్లున్న ప్రాంతంలోకి అడుగుపెట్టారు.

చుట్టూ సముద్రం. అంతర్భాగాలలో కోట్ల జీవరాసుల మధ్య తామిద్దరే. అశ్వద్ధామ గురించిన ఎన్నో ఆలోచనలు ఆమెను చుట్టుముడుతున్నాయి. ఆనాటి నుండి అశ్వద్ధామ రూపం ఏమాత్రం చెరిగిపోలేదు. రోజురోజుకి అది విశ్వవ్యాప్తమవుతుంది.

ప్రియాంక తన ప్రేమను గుర్తిస్తుందని...వేచి ఉండే అశ్వద్ధామా ఆమెకు దూరంగా వెళ్లిపోవడానికి క్షణక్షణం ప్రయత్నిస్తున్నాడు. ఆమె వివాహిత అని తెలిసినప్పుటి నుండి. అశ్వద్ధామ మౌనాన్ని మరోలా అర్థం చేసుకున్న ప్రియాంక.

"నాతో రావడం మీకు ఇష్టం లేనట్లుందే" అంది.

"సారీ! ప్రియాంక అలా ఎన్నడూ అనుకోవద్దు. నేను మీ గురించే ఆలోచిస్తున్నాను" అన్నాడు. ఇంకేమనాలో తెలియని స్థితి అతనిది.

"నాదో కోరిక అశ్వద్ధామ! చెప్పాలా?" అంది.

"చెప్పు ప్రియాంకా. మీ కోసం నా ప్రాణాలైనా ఇస్తాను అమ్మ తరువాత నిన్ను అంతగా ప్రేమించింది. నా గుండె కోసి ఇమ్మన్నా ఇవ్వగలిగే అంతటి ప్రేమ ఉంది మీద"

"మీ ప్రాణాల్ని కోరేటంత క్రూరురాల్ని కాదులెండి. నా ప్రాణాలు కాపాడిన వారు మీరు. నా జీవితం నా ప్రాణం అంతా మీకే చెందుతుంది కదూ!" అంటున్న ఆమె కన్నుల్లో నుండి ఒక నీటిబొట్టు రాలి పచ్చగడ్డి ఆకు మీద పడటం గమనించాడు.

"సారీ! ప్రియాంకా! మిమ్మల్ని బాధపెట్టిన నా మాటలను తిరిగి తీసుకుంటున్నాను. నన్ను క్షమించండి" అన్నాడు.

"ఈజ్ ఇట్?" ఆశ్చర్యంగా చూసిందామె.

"ఎస్! నేను చెయ్యగలను కానీ రోబో దృష్టిని మళ్లించగలిగితేనే సాధ్యమవుతుంది" అన్నాడు.

అది ఎంత ప్రమాదానికి దారితీయబోతుందో అప్పుడు వారికి తెలీదు. ఆఖరికి ప్రైమ్ మినిస్టర్ కూడా ఈ ప్రాంతాలకు ఇష్టం వచ్చినట్లు కమ్యూనికేట్ చేయడానికి వీలు లేదు. అలాంటి కట్టుదిట్టమైన నియమాలు, ఏర్పాట్లు ఉన్నాయక్కడ.

అనుక్షణం శత్రు గూఢాచారులు, శత్రుదేశాల శాటిలైట్స్ సమాచారం కోసం ప్రయత్నిస్తుంటాయి. ఏ చిన్న కదలిక కనిపించినా రెప్పపాటు కాలంలో తమ దేశానికి చేరవేస్తాయి. అందుకే ఎంతో జాగ్రత్తగా కమ్యూనికేషన్స్ లేకుండా చేశారు. ప్రతి చెట్టుని, పుట్టని పరామర్శించడానికి వచ్చినట్లుగా ఉంది. సాయంత్రం అయిదు గంటలవుతుంది. మాటలు లేని మౌన మునుల్లా మౌనంలో పట్టభద్రుల్లా ఉండిపోయారు వారిద్దరూ. మరో ముప్పై నిమిషాలు గడిచింది. ప్రేమలో విజయం సాధించకుండానే తిరిగి వెళ్లిపోయారు. "కాసేపు మీ రూంలో ఉండాలనుకుంటున్నాను" అంది ప్రియాంక చిలిపిగా చూస్తూ.

"వెల్‌కమ్" అన్నాడు.

అశ్వద్ధామ రాసుకున్న నోట్స్‌ని పరిశీలనగా చూస్తూ కూర్చుంది. మధ్య మధ్య

అతన్ని గమనిస్తోంది.బయట రివ్వున చలిగాలి శబ్దం మొదలైంది.

"చాలా నోట్స్ ప్రిపేర్ చేశారే. మరి...మరి ఇవేమిటి?" అడిగింది ప్రియాంక అతని కళ్లల్లోకి సూటిగా చూస్తూ.

ఆమెకు దగ్గరగా జరిగాడు అశ్వద్ధామ. ఫైల్ అతని చేతిలో పెట్టి గాఢంగా అతని పెదవులపై చుంభించి మరుక్షణం బయటకు పరిగెత్తింది.

***

రాత్రి 12 గంటలవుతుండగా నిద్రపట్టని ప్రియాంక తన బెడ్‌రూమ్ నుండి బయటకు వచ్చి బాల్కనీలో నిలబడింది.

నిశ్శబ్దంలోని మౌనంలా ఉన్నాయి అక్కడి పరిసరాలు.

అశ్వద్ధామ ఫ్లాట్ వైపు చూసింది. గేటు తీసుకుని బయటకు వస్తున్న అశ్వద్ధామ కనిపించాడు. ఇంత అర్ధరాత్రి! ఎక్కడికి వెళుతున్నాడు?

అశ్వద్ధామ అశోక్ ఉన్న ఫ్లాట్‌వైపు మెల్లగా నడుస్తున్నాడు. బాల్కనీలోకి ప్రవేశించడానికి మెట్లు ఎక్కుతుండగా ప్రియాంక తన ఫ్లాట్ నుండి చకచకా బయటకు వచ్చింది. గేటు పక్కనే ఉన్న లవంగి గుబురుల చాటున నిలబడి చీకట్లో గమనిస్తుంది.

అశోక్ హాల్‌లో గాని, బెడ్‌రూమ్‌లో గాని కనబడలేదు. అశ్వద్ధామ కిందకు వచ్చేశాడు. ఫ్లాట్ ముందు భాగంలో ఎడమ ప్రక్కగా పెద్దసైజు పోస్ట్ బాక్స్‌లా ఓ మెటల్ బాక్స్ కనిపించింది. దాని ముందు నిలబడి చూస్తున్నాడు అశ్వద్ధామ. ప్రియాంక కొద్దిగా ముందుకి వచ్చి చూసింది. అశ్వద్ధామ అక్కడ లేడు. ప్రియాంక లిఫ్ట్‌లోకి వెళ్లిన తరువాత అది పైకి వెళ్లడం ప్రారంభించింది. ఆటోమేటిక్‌గా డోర్ ఓపెన్ అయింది. లిఫ్ట్‌లో నుండి బయటకు వచ్చి చుట్టూ చూసింది. చీకట్లో దేని కోసమో వెదికింది. ఫలించింది.

అక్కడి నుండి కిందికి దారి తీస్తూ మెట్లు కనిపించాయి. మెట్లకు ఓ పక్కగా నాలుగు అడుగుల పొడవు వెడల్పులు కలిగిన ద్వారం కనబడింది. అశ్వద్ధామ అందులోకి గాని ప్రవేశించి ఉంటాడా? చూద్దాం. ఏమవుతుందో అనుకుంటూ అందులోకి ప్రవేశించి నేలమీద పాకింది. కొంత దూరం వెళ్లిన తరువాత...తాను ఓ రూమ్ యొక్క సీలింగులో ప్రవేశించినట్లు గ్రహించింది.

'అశోక్ బెడ్‌రూమ్ అనుకుంటా స్పష్టంగా కనిపిస్తుంది' అనుకుంది.

అశ్వద్ధామ దేనికోసమో వెదుకుతున్నాడు. అతని ముఖంలో ఆతృత ఆమెకు స్పష్టంగా కనిపిస్తోంది. 'ఏమిటో? ఈ మిస్టరీ అనుకుంటూ' బాత్‌రూమ్ డోర్ తెరవడానికి ప్రయత్నించింది. ఓపెన్ కాలేదు. మరలా బాత్‌రూమ్ డోర్ లేన్స్ ద్వారా బయటకు చూసింది. అశ్వద్ధామ కనిపించాడు. ఓ పీలికలాంటి బ్రౌన్ పేపర్‌ని పరిశీలిస్తున్నాడు. అది చిన్న సైజు పిల్లపాములా మెలికలు తిరిగి ఉంది. దాన్ని పాకెట్లో వేసుకున్నాడు. అశ్వద్ధామ బాత్‌రూమ్‌లోకి తిరిగి ప్రవేశిస్తాడేమో అనుకున్న ప్రియాంక చకచకా పైకెక్కి మెట్లవైపు వెళ్లే మార్గం ద్వారా బయటపడింది. వేగంగా లిఫ్ట్ దగ్గరకు వచ్చి కిందకు వచ్చేసింది. గేటు దగ్గరగా పరిగెత్తి ఓ గుబురులో దాక్కుంది.

అశ్వద్ధామ బయటకు వచ్చి చకచకా నడుస్తూ అతని ఫ్లాట్‌లోకి వెళ్లి మరునిమిషంలోనే కాళ్లకు స్కేటింగ్ షూస్‌తో బయటకు వచ్చాడు. వేగంగా స్పేస్ షిప్ ఉన్న దారిలో అండర్ గ్రౌండ్ వైపు దూసుకుపోయాడు. అశ్వద్ధామను ఎలా వెంబడించాలో ప్రియాంకకేం అర్థం కాలేదు.

అతని వెనుకగా వేగంగా పరిగెత్తడం ప్రారంభించింది. దాదాపు 40 నిమిషాలు తరువాత ప్రియాంక స్పేస్‌షిప్ ఉన్న భూగర్భ ముఖద్వారం దగ్గరకు చేరింది. అప్పటికే అశ్వద్ధామ లోపలికి ప్రవేశించినట్లున్నాడు. చీకట్లోనే ప్రియాంక జాగ్రత్తగా లోపలికి ప్రవేశించింది. కదిలే మెట్లు నిలకడగా ఉన్నాయిప్పుడు. పరుగులాంటి నడకతో చకచకా స్టెప్స్ దిగి స్పేస్‌షిప్స్ నిలబడి ఉన్న ఆవరణ ముఖద్వారం దగ్గరగా వచ్చేసింది. అశ్వద్ధామ డోర్ దగ్గర నిలబడి లోపలికి వెళ్లడానికి ప్రయత్నిస్తున్నాడు. చటుక్కున వెనక్కు తిరిగాడు. ఆమె ఉచ్ఛ్వాశ నిశ్వాస శబ్దం వినిపించి ఉంటుంది. ఆమెను చూసిన అతని కళ్లు ఆశ్చర్యంతో పెద్దవయ్యాయి. "ప్రియాంకా" అన్నాడు లోగొంతుకతో.

"అశ్వద్ధామా ఏమిటిదంతా నాకు ఏమీ అర్థం కావడం లేదు. మన కోటలో శత్రువులు ప్రవేశించారా? ఏమిటి నీ ఇన్వెస్టిగేషన్ చెప్పు ప్లీజ్! ఏమీ అర్థం కాక తల బద్ధలవుతోంది"

"ష్...మెల్లగా మాట్లాడు ప్రియాంకా! అశోక్ లోపలే ఉండి ఉంటాడు. జాగ్రత్త!" అన్నాడు.

ఇద్దరూ లోపలకి ప్రవేశించారు ఓ పక్కగా చీకటిలో నిలబడ్డారు.

చీకటిలో మెరుస్తూ కనిపిస్తున్నాయి అక్కడి రాకెట్స్ లాంఛర్స్, జెట్‌విమానాలు, హెలికాప్టర్స్ తాము అధిరోహించబోయే స్పేస్‌షిప్ 'గగని' కూడా. కొద్ది నిమిషాలు చీకటిలో ఉండిపోయారిద్దరూ. చీకట్లో స్పష్టంగా చూడగలిగే ఇటాలియన్ గాగుల్స్ ధరించిన అశ్వద్ధామ దూరంగా అశోక్ చేస్తున్నదేమిటో పరిశీలనగా చూస్తున్నాడు. చిన్నసైజు వెండి రూపాయి బిళ్లలాంటిది స్పేస్‌షిప్స్ కింది భాగంలో లాంచర్స్ పక్క భాగంలో మరికొన్ని నేలమీద అడుగుభాగంలో అమరుస్తున్నాడు.

ఆపరేషన్ పూర్తయింది అన్నట్లు ఊపిరి పీల్చుకున్న అశోక్ కాటువేసి కసిగా కదులుతున్న మిన్నాగులా ఫీల్డ్ నుండి బయటకు జరజరా వెళ్లిపోయాడు. అశ్వద్ధామకు క్షణక్షణానికి టెన్షన్ పెరిగిపోతోంది. అశ్వద్ధామ చెయ్యి పట్టుకున్న ప్రియాంక అతని శరీరం నుండి వెలువడే వేడికి కాస్త కంగారు పడింది.

"అశ్వద్ధామ! కూల్ డౌన్ ప్లీజ్" అంది.

వాటన్నిటిని విధ్వంసం చేయడానికి అశోక్ పూనుకున్నాడని అర్థమైంది. పాకిస్తానీ ఏజెంట్స్ మారణహోమాలకు ఉపయోగించే క్యాయిన్ బాంబ్స్ ఇప్పుడు ఇక్కడ ఉపయోగించారు. చాలా శక్తివంతమైనవి. ఇప్పుడెలా?

అశ్వద్ధామ వేగంగా కదలి ఒక లాంఛర్ ముందు నిలబడ్డాడు.

అరక్షణంలో క్యాయిన్ బాంబ్స్‌ని ఐడెంటిఫై చెయ్యగలిగింది అతని చేతిలోని డిటెక్టర్. ప్రియాంక ఆశ్చర్యంతో నోరు తెరచి చూస్తోంది. అశ్వద్ధామ ఇంత వెల్ ప్రిపేర్డ్‌గా ఎలా రాగలిగాడా? అని. వెండి రూపాయిలా మందంగా ఉందది. దాన్ని ఎలా స్మాష్ చెయ్యాలో అని ఆలోచిస్తున్నాడు. అప్పుడు ప్రియాంక అంది "నేను ఈ సబ్జెక్ట్‌లో స్పెషలిస్ట్‌ని. మా అన్నయ్య బలవంతంగా నాకు ట్రెనింగ్ ఇచ్చాడు. మా నాన్నగారు బాంబుదాడిలో మరణించిన తరువాత అలాంటివి నేర్చుకోవడం మంచిదని కాబోలు" అంటూ అతని చేతిలో నుండి క్యాయిన్ బాంబ్ తీసుకుంది.

బాంబ్ ఆమె చేతిలోకి వచ్చిన మరుక్షణం.

బివ్...బీవ్...బీవ్‌మని శబ్దం వినిపించింది. అశ్వద్ధామ కంగారుగా చూశాడు.

ప్రియాంక! వెండి కాయిన్ మధ్య భాగాన్ని ఓపెన్ చేసింది.

మైక్రో చిప్‌ను, బ్యాటరీను స్మాష్ చేసి, సన్నటి దారాల్లా ఉన్న వైర్స్‌ని కట్ చేసింది. టప్‌మన్న చిన్న శబ్దంతో విడిపోయి మధ్యభాగంలో మూసుకుపోయింది. దాన్ని అశ్వద్ధామ చేతికి అందించింది. అశోక్ అమర్చిన ప్లేస్‌లోనే తిరిగి ఆ బాంబ్‌ని ఉంచేశాడు అశ్వద్ధామ.

పొరపాటున అశోక్ మరోసారి అక్కడకి వస్తే అనుమానం రాకుండా వాటిని అక్కడే ఉంచి "అసలు అశోక్‌ని చంపెయ్యొచ్చుగా" అంది ప్రియాంక.

"చంపెయ్యొచ్చు ప్రియాంకా! నువ్వు హీట్ చాంబర్‌లో చావుబ్రతుకుల మధ్య ఉన్నప్పుడే అతను ఇచ్చిన రాంగ్ డైరెక్షన్‌కు చంపే హక్కు ఉంది"

"వ్వాట్!! అశోక్ నన్ను చంపాలని ప్రయత్నించాడా?" అంది.

"అతనే నీ క్యాప్సుల్ బాక్స్ స్మాష్ చేసి ఉంటాడు. అతన్ని ఇప్పుడే చంపేస్తే జరగబోయే కుట్ర ఏమిటో? మనకు తెలియకపోవచ్చు. అసలు ఎంతమంది ఉన్నారో, ఎక్కడెక్కడ ఉన్నారో తెలుసుకోవాలి"

ప్రియాంక అన్ని బాంబ్స్‌ని స్మాష్ చేయడం తిరిగి వాటిని వాటి స్థానాల్లో అమర్చడం జరిగిపోయింది. ఇద్దరూ బయటకు వచ్చేశారు. అశోక్ గురించి ప్రైమ్‌మినిస్టర్‌కి రిపోర్ట్ చేయడానికి ఎటువంటి కమ్యూనికేషన్ లేకుండా పోయింది. కమ్యూనికేషన్ క్లోజయి మూడురోజులు దాటిపోయింది.

"అశ్వద్ధామా! అమ్మతో మాట్లాడతానంటే మీరేదో ఏర్పాటు చేస్తానన్నారు"

"అన్నాను ప్రియాంకా ఇక్కడి నుండి ఆ ప్రయత్నం చేస్తే మన ఉనికి బయట పడుతుంది. శత్రుదేశాల శాటిలైట్స్ అనుక్షణం అలాంటి సంకేతం కోసం వెతుకుతుంటాయి. చేయకపోతేనే మంచిది"

"శత్రువులను నిర్మూలించే బాధ్యత తానే తీసుకోవాలి. ముఖ్యంగా ప్రియాంకను

కాపాడాలి'' అనుకున్నాడు అశ్వద్ధామ.

"తెల్లవారే వరకూ నీ ఫ్లాట్‌లోనే ఉంటాను'' అంది ప్రియాంక.

ఆమెను బాధపెట్టడం ఇష్టం లేక "సరే'' అన్నాడు.

ఇద్దరూ! చెరొక స్కేటింగ్ షూ వేసుకుని వేగంగా ...ఫ్లాట్స్ వైపునకు దూసుకుపోయారు. ఫ్లాట్ చేరుకున్న వెంటనే ఇద్దరూ చల్లని నీటితో స్నానం చేశారు.

ప్రియాంక కళ్లు మూసుకుని ఏదో ఆలోచన చేస్తోంది. స్కాచ్ సిప్ చేస్తూ "ప్రియాంకా'' అని ప్రేమగా పిలిచాడు.

"అశ్వద్ధామ నీతో ఒక విషయం చెప్పాలని ఉంది. అది నా జీవితానికి సంబంధించిన గతమే కావచ్చు కానీ అది క్షణక్షణం నన్ను వెంటాడుతూ నీకు దగ్గర కాకుండా చేస్తుంది'' అంటూ చెప్పడం ప్రారంభించింది.

"రాబర్ట్ జాన్ నేను చిన్నప్పటి నుండి కలిసి చదువుకున్నాం. రాబర్ట్ జాన్ ఎవరో కాదు. నా భర్తే. నా గ్రాండ్ మదర్... రాబర్ట్ జాన్ తాతయ్య చాలా సన్నిహితంగా ఉండేవారు. అలా చిన్నప్పుడే మా పెళ్ళి జరిగిపోయింది.

అతని సాన్నిహిత్యం సోదర సంబంధంలా అనిపించేది. అతను నన్ను దగ్గరకు తీసుకుని ముద్దాడితే అన్నయ్యా, అమ్మ నన్ను చిన్నతనంలో ముద్దాడిన ఫీలింగ్ కలిగేది. రాబర్ట్ చాలా మంచివాడు. ఏనాడు నన్ను విసుక్కోలేదు. "ప్రియాంకా! కొద్దిగా మనసు పెట్టి నా గురించి ఆలోచించవా ప్లీజ్! నువ్వు నా భార్యవు నన్ను నీ భర్తగా గుర్తించావా?'' అని బ్రతిమలాడేవాడు. ఎన్నో రాత్రులు అతనికి భార్యగా సుఖాన్ని అందించలేకపోయాను.

రాబర్ట్‌తో కలిసి ఉండలేకపోతున్నానని, అతని జీవితం పాడుచేసే అధికారం నాకెక్కడిదని డైవర్స్ తీసుకుంటే అతనన్నా సుఖంగా ఉంటాడని అమ్మకు చెప్పాను.

అమ్మ నన్ను బుజ్జగించింది. కొంతకాలం దూరంగా ఉంటే అతను నీకు భర్త అనే భావం ఏర్పడుతుందేమో అంది.

నేను ఫ్యూచర్ లివింగ్ టెక్నాలజీ యూనివర్సిటీలో జాయిన్ అవుతానంటే అమ్మ, అన్నయ్య ఒప్పుకున్నారు. అదీ జరిగిన గతం అశ్వద్ధామా!'' అని గట్టిగా ఊపిరి పీల్చుకుని కళ్లు మూసుకుంది. అశ్వద్ధామ దృష్టిలో ప్రియాంక దేవత... చాలా ఉన్నతమైన కుటుంబాలలోని అత్యున్నతమైన కుటుంబానికి చెందిన యువతి ఆమె. వాళ్ల చరిత్ర ఎంత గొప్పదో తెలుసతనికి. అలాంటి వారికి కూడా ఇలాంటి విషాదకరమైన జీవితం ఉంటుందని ఇప్పటివరకూ అతనికి తెలియదు. ఆమె చెప్పిన తరువాతే బోధపడింది.

ఎంతో పేరు అంతకు మించిన ప్రతిష్టలతో పెరిగిన ప్రియాంక బాధతో కన్నీటి ధారలతో ఊపిరి బలంగా పీలుస్తూ గుండెలు బద్దలయ్యేలా ఏడుస్తుంటే చూడలేకపోయాడు అశ్వద్ధామ.

'ఆమె జీవితంలో ఇన్ని అపశృతులా? ఆమెను ఓదార్చి తన హృదయానికి హత్తుకునే తాహతు తనకి ఉందా? అసలామెను తాకే అర్హత తనకెక్కడిది? ఆమె ప్రాణం కాపాడినంత మాత్రాన' పరిపరివిధాల ఆలోచిస్తున్నాడు అశ్వద్ధామ.

ప్రియాంక లేచి నిలబడింది. ఆమె దుఃఖాన్ని ఆపడానికి అతను ఏ ప్రయత్నం చేయకపోవడం ఆమెకు మరింత బాధ కలిగించింది. అశ్వద్ధామలో కలిగే సంఘర్షణలను మాత్రం ఆమె గుర్తించలేకపోయింది. ఆమెకు కావల్సింది కాస్తంత ఓదార్పు. అమ్మ, నాన్న, అక్క, చెల్లి ఇవ్వలేనటువంటి ఓదార్పు కావాలేమో. ఏమయితే అది కానియ్యి అన్నట్లు ఆమెకు దగ్గరగా నడచిన అశ్వద్ధామ ఆమె కన్నులు తుడిచి హృదయాన్ని హత్తుకుని పెదవులపై చుంబించాడు.

"ప్రియాంకా! ఐ లవ్‌యూ! ప్రియాంకా'' అంటూ ఆమె కన్నులను ముద్దాడాడు.

ఆమెలోని బాధను తగ్గించడానికి అది ఓ ప్రయత్నం. ఆమె కాస్త తేరుకున్నట్లనిపించింది. అప్పుడు చెప్పాడు అశ్వద్ధామ. "సారీ ప్రియాంకా! ఇంత మేధస్సు కలిగిన నీ బ్రెయిన్‌లో ఓ పక్క అంత ట్రాజెడీ దాచుకున్నావని ఊహించలేదు'' అని.

ఆమె తలమీద చెయ్యి ఉంచి అన్నాడు "ప్రియాంకా! నీ బాధను పోగొట్టడానికి నన్ను ఏం చేయమంటావో చెప్పు'' అని.

"నీవు నన్ను తాకిన మరుక్షణమే నా బాధ మాయమైంది అశ్వద్ధామా. ఇప్పుడు నేను ఆలోచిస్తోంది జరగబోయే ప్రమాదాన్ని గురించి. యావత్ ప్రపంచం నమ్ముకున్న సైంటిస్టులం మనం. మనమీద ఆధారపడిన కోట్ల జీవులు కోట్లు ఖర్చు పెట్టిన ప్రభుత్వం ఏమైపోతుందా?'' అని బాధపడింది.

"పొంచి ఉన్న శత్రువులకు అవకాశం ఇవ్వకుండా మనం విజయం సాధించాలి. అంతేగా అది మనం చెయ్యగలం'' అన్నాడు నిబ్బరంగా. అతని మాటలు పూర్తి అవుతుండగానే ప్రియాంక నిద్దరలోకి జారిపోయింది. ఆమె శరీరం మీద బ్లాంకెట్ కప్పి పక్కనే ఉన్న బెడ్ మీద పడుకున్నాడు.

***

శత్రువు తుపాకి సూదిగా తనవైపే గురిపెట్టబడి ఉందని గ్రహించిన హిమసమీర రివాల్వర్ పొజిషన్‌లోకి తీసుకుంది. దిండు కింద అరలో ఉన్న క్యాయిన్ బాంబ్స్‌ని గుప్పెటతో తీసుకుని సైడ్ పాకెట్‌లో వేసుకుంది. శత్రువులు ఎంతమందో తెలియడం లేదు. బాత్‌రూమ్‌లో ప్రవేశించి లోపలి నుండి లాక్ చేసింది. బాత్ టబ్‌ని పక్కకు జరిపింది. మెట్లున్నాయక్కడ. మెట్లమీద అడుగుపెట్టిన వెంటనే టబ్‌ని యథాస్థానంలోకి చేర్చింది. చీకటిలో తడుముకుంటూ మెట్లు దిగింది. 10 మెట్లు దిగిన తరువాత మెట్లు మీదుగా పక్కకు తిరిగి బిల్డింగ్ పైకి చేరుకుంది. వానచినుకులు ఆమె ధరించిన హెల్మెట్‌ను తాకి వింత శబ్దం చేస్తుంటే వెంటనే గుండెల్లో ఏదో అలజడి. హెల్మెట్ తీసి వేసింది. ఒక్కసారిగా చలిగాలి చెవుల్లో ప్రవేశించింది. శరీరం కాస్త వణికింది. ఏ చిన్న కదలికనైనా పసిగట్టకలదిప్పుడు. కానీ ఆమె ఊహించిన వైపుల నుండి శత్రువు దాడి చేయలేదు. మేఘాన్ని చీల్చుకుంటూ టప...టపమని రెక్కల ధ్వనితో వేగంగా వచ్చిన హెలీకాప్టర్ ఆమెకు వంద అడుగుల ఎత్తులో ఆగింది. నిప్పుల వర్షం కురిసింది.

ఆమెలో ప్రతిస్పందన కలిగేలోగా ఆమె వళ్లంతా బుల్లెట్ రంధ్రాలతో నిండిపోయింది. వచ్చినంత వేగంగా హెలికాప్టర్ తిరిగి వెళ్లిపోవడం స్ప్లిట్ సెకండ్‌లో జరిగిపోయింది. రక్తపు మడుగులో పడి ఉందామె.

చివరి క్షణంలో ఆమె మేధస్సు బాగా పనిచేస్తున్నట్లుంది. మెడలో ఉన్న గొలుసుకి వేలాడుతుంది. భార్గవ్‌ని చూడాలనిపిస్తే లవ్ సింబల్ ఆకారంలో ఉన్న సెన్సార్‌ని టచ్ చేస్తే అతను ఎక్కడ ఉన్నా వెంటనే వచ్చేవాడు.

అది ఉపయోగించి అతన్ని ఎన్నోసార్లు రప్పించుకుని చిలిపిగా ముద్దులాడిన గతంలోని సన్నివేశాలు కదలాడాయి. చివరిక్షణంలో బాబుని, భార్గవ్‌ని చూడాలన్న కోరికతో స్పృహ కోల్పోయే ముందు అతి ప్రయత్నం మీద సెన్సార్‌ని టచ్ చేయగలిగింది. అదృష్టం ఆమెవైపు ఉంటే భార్గవ్ ఆ సిగ్నల్‌ని అతని దగ్గరలో ఉన్న ఇన్‌స్ట్రుమెంట్ ద్వారా వినగలుగుతాడు. భగవంతుణ్ని మనసులో ప్రార్థిస్తూ స్పృహ తప్పి పడిపోయింది హిమసమీర. అప్పుడు భార్గవ్ హిమసమీర ఊహించలేనంత దూరంలో ఉన్నాడు.

***

గాఢమైన నిద్రలో నుండి మేల్కొంది ప్రియాంక.

కేవలం అతను తన ప్రాణాలు కాపాడటం వల్లే ప్రేమిస్తుందా తను. అది నిజమైన ప్రేమే అవుతుందా? అమ్మ చెప్పినట్లు రాబర్ట్‌తో కొన్నాళ్ల ఎడబాటు తరువాత అతన్ని తన భర్తగా అంగీకరించగలుగుతుందా? మనసు రాబర్ట్ మీద నుండి అశ్వద్ధామ మీదకే ఎక్కువగా మరలుతుందే. రాబర్ట్ రూపం చెరిగిపోయి తన హృదయంలో అశ్వద్ధామ రూపం పూర్తిగా అలుముకుంటుందే, అశ్వద్ధామ వ్యక్తిత్వం, మేధస్సు, దేశభక్తి కంటే అతనిలో ఎక్కువగా తనకు నచ్చినదేమిటి?

గతం గుర్తొచ్చిందామెకు.

***

అశ్వద్ధామ...వానలో తడుస్తూనే.

ప్రియాంక ఆలోచనలకు అంతరాయం కల్గిస్తూ బీప్ బీప్ మన్న శబ్దం వినిపించింది. టీవీ స్క్రీన్ మీద రోబో విష్ చేస్తూ ప్రత్యక్షమైంది.

స్పేస్‌షిప్‌ని కంట్రోల్ చేసే ప్రాక్టికల్స్ ఉన్నాయని చెప్పింది. అప్పటికి అశ్వద్ధామ కూడా నిద్ర లేచాడు. ప్రియాంక తన రూమ్‌కి వెళ్లకుండా అక్కడే స్నానం చేసింది. అశ్వద్ధామతో కలసి బయటకు వచ్చేసరికి అశోక్‌తో సహా మరో నలుగురు సైంటిస్టులు

గోళాకారం వలే ఉన్న వాహనాలను అధిరోహిస్తూ కనిపించారు.

రోబో మాత్రం అశోక్ ఎక్కిన వాహనంలో ఉంది. ప్రియాంక, అశ్వద్ధామ కూడా మరో వాహనంలో ఎక్కిన మరుక్షణం వాహనాలన్నీ స్పేస్‌షిప్ ఉన్న గ్రౌండ్ వైపు దూసుకుపోయాయి భూమికి పది అడుగుల ఎత్తులో ప్రయాణిస్తున్నాయవి.

దాదాపు 180 అడుగుల పొడవున్న ఆ ఆకాశ నౌక సైంటిస్టుల ట్రైనింగ్ కోసం ఏర్పాటు చేయబడింది. ప్రియాంక, అశ్వద్ధామలు విహారయాత్రలో ఉండగా అశోక్ మరో పెద్ద ప్రమాదం కలుగజేసే సంఘటనకు అంకురార్పణ చేయబోతున్నాడని వారికి తెలిసే అవకాశం లేదు.

***

ఏజెంట్ భార్గవ్ ప్రైమినిస్టర్‌ని కలిసి ముఖ్యమైన సమాచారాన్ని అందించాడు. ఖాన్ బహద్దూర్‌ని చంపడానికి వెళుతున్నానని చెప్పిన భార్గవ్ ప్రధాని దగ్గర సెలవు తీసుకున్నాడు. చివరికి "మిస్టర్ భార్గవ్...ఖాన్ బహద్దూర్‌ని ప్రాణాలతో బంధించడానికి ప్రయత్నించు" అన్నారు ప్రధాని.

భార్గవ్ అంచనాల ప్రకారం ఖాన్ బహద్దూర్ ముంబాయిలో ఉండాలి. కానీ ముంబాయిలో ఉంటాడని భార్గవ్ ఊహించే సమయానికే ఖాన్ బహద్దూర్ రాజస్థాన్ ఎడారిలో ప్రయాణం చేస్తున్నాడు. భార్గవ్ ఊహల ప్రకారం ఖాన్ బహద్దూర్ జాడ తెలుసుకోవడానికి ఒకే ఒక మార్గం వైపు బయలుదేరాడు.

***

ముంబాయి...

నారిమన్ పాయింట్...

టైమ్ హౌస్ ఎదురుగా వెడల్పాటి రోడ్‌లో హోటల్ మధుర ఐదవ ఫ్లోర్‌లోని రూం నెం.909లో ఉన్నాడు భార్గవ్. భార్గవ్‌కి అత్యంత సన్నిహితుడు ప్రతాప్‌సింగ్ అతని ఎదురుగా కూర్చుని ఉన్నాడు. ప్రతాప్ సింగ్‌కు కొన్ని మాఫియాగాంగులతో సంబంధం ఉండటం నిజం. అందుకే అతన్ని పిలిపించిన కారణం.

భార్గవ్ కోరిన మరుక్షణం సిటీలో ప్రతి అంగుళంలో ఖాన్ బహద్దూర్ కోసం ప్రతాప్‌సింగ్ అనుచరుల వేట ప్రారంభించడానికి సిద్ధం అయ్యారు.

ఖాన్ బహద్దూర్ జాడ కనిపెట్టడానికి ప్రతాప్‌సింగ్‌తో అవసరం తప్పనిసరైంది. జాడ తెలిసిన మరుక్షణం తెలియజేస్తానని ప్రామిస్ చేసి ప్రతాప్ సింగ్ సెలవు తీసుకుని వెళ్లిపోయాడు.

భార్గవ్ సరిగ్గా నిద్రపోయి రెండు రోజులైంది. స్నానం చేసి రిలాక్స్ అవుదాం అనుకుని బాత్‌రూంలోకి వెళ్లాడు. స్నానం ముగించి డ్రెస్ చేసుకుంటుండగా అతని వాచ్‌లో నుండి చిన్న శబ్దం "ఐ లవ్‌యూ" అన్న మ్యూజిక్ అతని చెవుల్ని తాకింది.

యస్!! హి...మ...స...మీ...ర... పిలుస్తోంది.

ఎక్కడి నుండి? ఆపదలో ఉందా? ఎన్నో ప్రశ్నలు

***

"నా మిత్రుడు ఇప్పుడు మరో అవతారం ఎత్తబోతున్నాడు. ఇప్పుడు ఈ అడవిలోనే ఉన్నాడు. అతనికి కాబోయే సఖిని నేనేనని అతనికి ఇంకా తెలియదు" అంటూ గులాబి రంగు పెదవులతో అతన్ని చుంబించింది.

అతని మనసు ఆమె ప్రేమను సొంతం చేసుకోవాలని ఆరాటపడుతున్నా అతని మేధస్సు మాత్రం అది తప్పని హెచ్చరిస్తోంది.

"ఆకలి వేస్తుందా! ప్రియాంకా!" అన్నాడు ఆమెను డైవర్ట్ చేయడానికి ప్రయత్నిస్తూ అంత అర్థం చేసుకోలేని పిచ్చిదేం కాదు. అశ్వద్ధామకు ఇష్టం లేదని గ్రహించింది.

"వేస్తుంది కానీ!"

"ఏమిటి?"

"తిండి లేకుండా వారం రోజులైనా ఉండగలను" అంది. నవ్వాడు అశ్వద్ధామ.

"ఇది ఎవరో కాదు ప్రియాంకా! ఇక్కడ ఏదో ఒకటి తినడానికి దొరుకుతుంది" రోబోని కాంటాక్ట్ చేయడానికి ఎటువంటి అవకాశం లేదని తెలుసు.

దట్టమైన అడవిలో నుండి బయటపడటానికి ఏదైనా మార్గం దొరుకుతుందేమోనని ఆలోచిస్తున్నారు.

"ప్రియాంకా! నువ్వు ఇంత ప్రశాంతంగా ఎలా ఆలోచిస్తున్నావు? ఈ వాతావరణం నీకు నచ్చిందా! ఇక్కడి నుండి ఎలా బయటపడాలా! అని నేను సతమతమవుతుంటే" అశ్వద్ధామా అన్నాడు.

"నా ప్రశాంతతకి కారణం! ఇక్కడ నిశ్చలంగా ఉండే గాలీ కాదు. పచ్చదనము కాదు"

"మరేమిటి?"

"నీతో కలసి ఉన్నానన్న తృప్తి అదీ! జంటగా మనం తప్ప ఎవరూ లేని ఈ ఏకాంతం అంతకు మించి నా మనసు ఏమీ కోరుకోవటం లేదు" అంది.

అంతలో...నిశ్చలంగా ఉన్న గాలిని చీలుస్తున్న శబ్దం వినిపించింది. హ్యూమన్ డిటెక్టర్ సహాయంతో దచ్చి ఐస్ బోట్‌లాంటి వాహనం గాలి కన్నా ఎన్నో రెట్ల వేగంతో దూసుకువచ్చి వారి ముందు ఆగింది. దానిలో నుండి రోబో కిందికి దిగింది.

ఆనందంగా కేకలు వేశాడు అశ్వద్ధామ. అంత విపత్కర పరిస్థితిలో కూడా ప్రియాంక ముఖం చూస్తే ఆశ్చర్యం అనిపించింది. రోబో రావడం వల్ల తమ ఏకాంతానికి భగ్నం కలిగిందన్నట్లు చూస్తోంది ప్రియాంక.

రోబో ముందుగా వారి గాయాలను పరీక్షగా చూసింది. "ఇక్కడి చెట్లకు విషపూరితమైన ముళ్లు ఉంటాయి. తాకితే ప్రాణానికి ప్రమాదం" అంటూ ఓ పిరమిడ్ ఆకారంలో ఉన్న బాటిల్‌ను గాయాలకు దగ్గరగా ఉంచి స్ప్రే బటన్ ప్రెస్ చేసింది. వెచ్చటి ద్రవం గాయాలకు తాకినప్పుడు గానీ తెలియలేదు. వారిద్దరికి పెద్ద పెద్ద గాయాలు లోతుగా అయ్యాయని.

***

కాశ్మీర్‌లో అడుగుపెట్టిన భార్గవ్ హిమసమీర ఫ్లాట్‌లోనే ఉండి ఉంటుందన్న ఊహతో ముందుగా అక్కడికే వెళ్లాడు. హిమసమీరకు ప్రమాదం జరిగి ఉండవచ్చని మనసు ఘోషిస్తుంది. దూరంగా నిలబడి కొన్ని నిమిషాల పాటు ఇంటి పరిసరాలను గమనించాడు. చీకటి, నిశ్శబ్దం తప్ప మరేమీ లేదు. తక్కున కాంపౌండ్ వాల్ దూకి లోనికి ప్రవేశించాడు. ఫస్ట్ ఫ్లోర్‌లోకి వెళ్లాడు. మెల్లిగా డోర్ ఓపెన్ చేసి హాల్లో నడచి ఎడమవైపు ఉన్న బెడ్‌రూమ్‌లోకి ప్రవేశించాడు. అక్కడ హిమసమీర బెడ్‌రూమ్‌లో కనబడుతున్న ఒక్కొక్క దృశ్యానికి కదలిపోతున్నాడు భార్గవ్. కన్నీరు జలజలా రాలుతుంది. ఆమె బెడ్‌రూమ్‌లో ఎటుచూసినా తనది, పావ ఫోటోలు అంగుళం ఖాళీ లేకుండా అంటించి ఉన్నాయి. ఆఖరికి ఆమె బెడ్‌వైపు ఉన్న సీలింగు మీద కూడా కాలేజీలో చదువుతుండగా తను సమీరతో కలసి దిగిన కాశ్మీర్ యాపిల్ తోటలు బ్యాక్ గ్రౌండ్‌గా ఉన్న ఫోటోగ్రాఫ్ ఫిక్స్ చేసింది.

ఆమె నిరంతరం అతన్ని ఆరాధిస్తుందన్న ఆలోచనతో అతని హృదయం ఆనందంతో నిండిపోయింది. ఆమె ఎక్కడ ఉందని వెతకాలి.

"సమీరా" పిలిచాడు. తన గొంతు అరచిన శబ్దం నిశ్శబ్దంలో హోరుగా వినిపించింది.

బాత్‌రూమ్ తలుపు లోపలివైపు నుండి లాక్ చేసి ఉన్నట్లు గ్రహించాడు. కొన్ని క్షణాల్లో తలుపు తెరవగలిగాడు. లోపలికి ప్రవేశించాడు. బాత్‌టబ్ కొద్దిగా పక్కకు జరిపిన ఆనవాళ్లు కనిపించాయి. దాన్ని పూర్తిగా పక్కకు జరిపాడు. కిందికి మెట్లు కనిపించాయి. చీకటిలో కొంతమేర కిందకు దిగినమెట్లు కుడివక్కకు తిరిగి పైకె ఉన్నాయి. అది బిల్డింగ్ పైభాగానికి చేరుకునే దారి.

ఆఖరిమెట్టు ఎక్కి బిల్డింగ్ మీదకి ప్రవేశించాడు. తెలతెలవారుతున్న వెలుగుల్లో రక్తం చారికలు గుర్తించాడు. కాస్త ముందుకు నడిచాడు. స్ప్రే చేసినట్లు విరచిమ్మిన ఎర్రటి రక్తం. ప్రమాదం జరిగి చాలా సేపు అయినట్లు తెలుస్తోంది.

హిమసమీర ప్రమాదానికి గురి అయిందన్న విషయం స్పష్టంగా తెలుస్తోంది. బ్రతికి ఉంటే ఆమె ఎక్కడ ఉందో తాను తెలుసుకోగలిగే ఆధారం వదిలే ఉండాలి. అణువణువు క్షుణ్ణంగా పరిశీలిస్తూ బిల్డింగ్ పై భాగాన్నంతటిని పూర్తిగా పరిశీలిం

చాడు. వెనుక భాగంలో అమర్చిన పైపుల దగ్గరకు వచ్చాడు. వేలిముద్రలు అక్కడక్కడా రక్తం చారికలు మధ్య లేబ్ అన్న అక్షరాలు.

యస్. ఆమె లేబ్‌లో సురక్షితంగా ఉండి ఉంటుంది. అది ఆమె తండ్రి లేబొరేటరీ. ప్రస్తుతానికి డాక్టర్ మేఘన ఆధీనంలో ఉందది. 'లేబ్‌లోకి ప్రవేశించగలిగితే ఆమె సురక్షితంగా ఉన్నట్లే' అన్న ఆలోచన భార్గవ్‌లోని కొంత టెన్షన్‌ని తగ్గించింది.

హిమసమీర తను వస్తానని ఊహించి ఉంటే లాక్‌చేసి కోడ్ మార్చదు. కోడ్‌మార్చి ఉంటే ఆ ద్వారం గుండా ప్రవేశించడం ఎవరి వల్లా కాదు. కోడ్ ఉపయోగించిన మరుక్షణం తలుపు తెరచుకోవడం లోనికి ప్రవేశించి లాక్ చేయడం క్షణంలో జరిగిపోయింది. లోపల దుమ్ము పేరుకుపోయి అదో రకమైన వాసన కలిగిస్తోంది. డాక్టర్ మేఘన ఈ మధ్యకాలంలో ఇక్కడ లేకపోవడం వల్ల లేబ్ గురించి పెద్దగా పట్టించుకోవడం లేదన్నది స్పష్టంగా తెలుస్తున్నది. అడుగుజాడలు...అందమైన పాదముద్రలు అవును ఆమెవే. వాటి ననుసరించి ముందుకు నడుస్తున్న భార్గవ్‌కి మూలుగుతున్న శబ్దం వినిపించింది. శబ్దం వినిపించిన దిశగా పరిగెత్తాడు.

రక్తం తడిసి మాంసం ముద్దలా పడి ఉన్న హిమసమీర కనిపించింది. ఎ.సి. చాంబర్‌లోకి ప్రవేశించడానికి ప్రయత్నిస్తూ అక్కడ పడిపోయి ఉండాలి. చావుతో పోరాడుతున్నది. పరిస్థితి చాలా సీరియస్‌గా ఉన్నట్లే నాడి బలహీనంగా కొట్టుకుంటోంది. మెడికల్ కిట్ కోసం వెదికాడు. అది హిమసమీర పక్కనే నేలమీద కనిపించింది.

బుల్లెట్ గాయాలు ఇన్ఫెక్షన్‌కి గురికాక ముందే ఆమె టి.టి.యాంటి బయాటిక్ ఇంజెక్షన్స్ చేసుకున్నట్లు అక్కడ పడి ఉన్న యాంపిల్స్ చూసి తెలుసుకున్నాడు.

శరీరంలోని బుల్లెట్స్ తీసివేసి గాయాలకు ఆయింట్‌మెంట్ రాసి బాండేజ్ చుట్టాడు. బెడ్‌మీదకు చేర్చిన తరువాత రిలీఫ్‌గా ఫీలయ్యాడు.

ఆమెకు రక్తం ఎక్కించాలి.

వెంటనే అతను ఆ పని ప్రారంభించాడు. అతని బ్లడ్‌గ్రూప్ సమీర గ్రూప్ ఒకటే కావడం ఆమె ప్రాణాలు నిలవడానికి ఒక ప్రయత్నంగా జరిగింది.

'24 గంటల్లో హిమసమీర కోలుకుంటుంది' అన్న నమ్మకం కలిగింది. అక్కడి నుండి ఆమెను తీసుకుని వెళ్లిపోవాలి అనుకున్నాడు. కానీ ప్రమాదం ఖాన్ బహద్దూర్ వేట ప్రారంభించాడు. హిమసమీరను చంపడానికి అత్యాధునికమైన ఆయుధాలు వాడాడు. బుల్లెట్ ప్రూఫ్ ధరించిన హిమసమీర శరీరాన్ని అవి గాయపరచగలిగాయి.

హిమసమీర ప్రాణాలు నిలచి ఉండాలంటే ఇంతకంటే సేఫ్టీప్లేస్ మరొకటి కనిపించలేదు. అతని ఆలోచనల్ని తరిమేస్తూ ఆమెలో కదలిక.

మరుక్షణం "భార్గవ్" అన్న పిలుపు ఎక్కడో నూతిలో నుండి వచ్చినట్లుగా అనిపించింది. అంత బాధలో కూడా అతన్ని చూసి చిరునవ్వు నవ్వడానికి ప్రయత్నించి విఫలమై మూగగా రోదిస్తోంది. అతన్ని చూసిన ఆనందాన్ని వ్యక్తపరచడానికి కూడా ఆమెలో శక్తి లేదు. ఎన్నో రక్తపాతాలు చూశాడు భార్గవ్. ఎంతమందో శత్రువుల్ని అతని చేతుల్తో పీకలుకోసి చంపాడు. హిమసమీరను కూడా చిత్రహింసలకు గురిచేశాడు. అలాంటి క్రూరమైన గూఢాచారికే ఇప్పుడు గుండెజారి కరిగిపోయినట్లుంది. ధైర్యం సడలిపోయింది. భార్య ప్రేమను తిరిగి పొందాలని పరితపిస్తోంది.

మరణానికి దగ్గరగా హిమసమీరను చూస్తున్న అతనిలో ఎక్కడో గూడు కట్టుకుని నిద్రాణమైన భయం రెక్కలొచ్చి ఎగురుతున్నట్లుంది. భయం భయంగా చూస్తున్నాడామెను. రక్తంతో తడిసిన పెదవులను ప్రేమగా చుంబించాడు.

'సమీరా! నిన్ను రక్షించుకుంటాను' అని చిన్న పిల్లాడిలా ఏడుస్తున్నాడు. 'గుండెలు తీసే గూఢాచారి భార్గవ్ ఏడవడమా' అన్నట్లు ఆమె కన్నులు ఆశ్చర్యంగా చూస్తున్నాయి. "పావని చూడాలని ఉంది" అన్న ఒకే ఒక మాట మాట్లాడి స్పృహ తప్పి పడిపోయింది.

పాప కోసం తాను వెళ్లాలంటే హిమసమీరను ఒంటరిగా వదలాలి డాక్టర్ మేఘనను ఇక్కడకు రప్పించి సమీరను అప్పగిస్తే.

"కాశ్మీర్‌లో డాక్టర్స్‌ని కాంటాక్ట్ చేద్దాం" అనుకున్న ఆలోచనని పక్కకు తప్పించి ఆఖరికి మేఘననే ప్రిఫర్ చేశాడు.

కారణం! బుల్లెట్ గాయాలపాలైన హిమసమీర మీద ఆచూకీ కోసం ఖాన్ బహద్దూర్ అనుచరుల డేగకన్నులు హాస్పిటల్‌ని వాచ్ చేస్తుంటాయి.

డాక్టర్ మేఘనని కాంటాక్ట్ చేశాడు. మేఘన వెంటనే లైన్‌లోకి వచ్చింది. విషయం మూడు ముక్కల్లో చెప్పాడు భార్గవ్.

"కంగారుపడకండి వెంటనే బయలుదేరి వస్తున్నానని" చెప్పింది డాక్టర్ మేఘన.

★★★

"మీరు అంగారక రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు బయలుదేరే సమయం ఆసన్నమైంది. ఇప్పుడో ముఖ్యమైన విషయం ప్రస్తావించక తప్పదు" అంది రోబో. ఏడుగురు సైంటిస్టుల వైపు చూస్తూ కాస్త విచారంగానే ధ్వనించాయి ఆ మాటలు.

ఎప్పుడు సంగీతపు జల్లులా నవ్వుతూ మాట్లాడే రోబోకి కూడా మానవుడిలా విచారమా! 'రోబో చెప్పే విషయం ఏమిటా?' అన్న ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

"అంగారక రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ లోకి మీరు ప్రవేశించిన తరువాత అనూహ్యమైన సంఘటనలు జరగవచ్చు. అప్పుడు మీ మేధస్సుతో వాటిని ఎదుర్కోవాలి" అంటూ ప్రారంభించింది రోబో.

రోబో చెప్పడం ఆపిన మరుక్షణం అశ్వద్ధామ అడిగాడు. "నువ్వు మాతో వస్తున్నావా?" అని.

సంగీతజల్లులా నవ్వింది. "వస్తున్నాను ఫ్రెండ్. కానీ" అని ఏదో చెప్పబోతుంటే!

అశ్వద్ధామ ఆ మాటలను కట్ చేస్తూ అన్నాడు.

"నువ్వొక్కదానివి మాకు తోడు ఉంటే చాలు అంగారక గ్రహంలోని ఎన్ని అవాంతరాలనైనా ఎదుర్కొంటాం" అని.

అక్కడి వాతావరణంలో అలుముకున్న ఉత్సాహాన్ని భగ్నం చేయడం ఇష్టం లేక రోబో అసలు విషయాన్ని దాచేసింది.

వారి శిక్షణ పూర్తి అయింది. "అశోక్‌ని చంపాలా! ప్రభుత్వానికి అప్పగించాలా" అని అందరూ ఆలోచించారు. మాస్టర్ కంప్యూటర్ అశోక్‌ని దోషిగా నిలబెట్టిన తరువాత ఏ చర్య తీసుకోవాలో కమాండర్ అశ్వద్ధామ సలహా మేరకే చేయాలని వారి ఆలోచన. చాలాసేపు ఆలోచించి అశోక్‌ని ప్రభుత్వానికి అప్పగించడానికే నిర్ణయించుకున్నాడు అశ్వద్ధామ.

స్టీల్ చాంబర్‌లో అశోక్‌ని బంధించి అతని నోట్లోకి పైపు ద్వారా లిక్విడ్ ఫుడ్ అరేంజ్ చేశారు. అశోక్ అసలు పేరు "బుస్సీఖాన్" అని మాస్టర్ కంప్యూటర్ గుర్తించటం వల్ల అశోక్‌ని ఈ ఆపరేషన్‌లోకి ప్రవేశపెట్టడానికి 20 సంవత్సరాల క్రిందటే ప్లాన్ జరిగిందని తెలిసింది. తరతరాల బ్యాక్ గ్రౌండ్ అతని వెనుక సృష్టించిన శత్రువులు, మేధావులు. అయినా చిన్న తప్పుచేయడం వల్ల కంప్యూటర్‌కి దొరికిపోయాడు.

అశోక్‌ని అక్కడే బంధించి ఉంచినా ప్రమాదం తప్పలేదు. అతని వల్ల మరో ప్రమాదం ముందుగానే సృష్టించబడిందని వారికి తెలీదు. స్పేస్‌షిప్ గగని ప్రయాణానికి సిద్ధంగా ఉంది. కౌంట్‌డౌన్ ప్రారంభం అయింది.

వేగంగా ఆకాశంలోకి దూసుకుపోయింది. కొద్దిసేపట్లో వాహనం మబ్బుల వెనక్కు వెళ్లిపోయింది. గగని బయలుదేరిన కొన్ని నిమిషాల్లోనే స్పేస్‌షిప్‌లో విడిచిపెట్టిన మెటల్ స్నేక్స్ దాడి ప్రారంభించాయి.

కంటికి కనిపించనంత వేగంతో తిరుగుతూ అందుబాటులో ఉన్న పరికరాలను పాడుచేయడానికి ప్రయత్నిస్తున్నాయి. స్క్రీన్‌వైపు చూస్తోంది రోబో. కంట్రోల్ ముందు కూర్చుని ప్రియాంక కూడా స్క్రీన్ మీద కనిపించే దృశ్యాలను చూస్తూ ఊహల్లో విహరిస్తోంది. అశ్వద్ధామ తయారుచేసుకున్న నోట్స్ మరోసారి చదివి కంప్యూటర్‌లో ఫీడ్ చేయాలని వెంట తెచ్చుకున్న సామగ్రి కోసం స్టోర్ రూమ్‌లోకి ప్రవేశించాడు. కొన్ని నిమిషాలు గడిచాయి.ఎక్కడో దూరంగా. మినుకుమినుకుమన్నట్లుగా చిన్న స్పాట్‌లా ఉన్న వెలుగుతో పాటు ఏదో పిలుపు చాలా తక్కువ స్థాయి ధ్వని తరంగం అది పూర్తిగా అతని చెవులను చేరలేదు.కన్నులు తెరిచే ఉన్నాయి. కానీ ఏమీ కనిపించడం లేదు. తెరచి ఉన్న కన్నులనే తిరిగి తెరవడానికి మళ్లీ ప్రయత్నిస్తున్నట్లుగా ఉంది అతని స్థితి. ఎర్రని చిన్న స్పాట్‌లా వెలుతురు, చుట్టూ చీకటి తప్ప మరేమి కనిపించడం లేదు.

అప్పుడు అశ్వద్ధామకు "నేనెవర్ని?" అన్న ఆలోచన ప్రారంభం అయింది. గుర్తుకు రావటం లేదు. తానెవరో తెలియడం లేదు. శరీరం 10 అంగుళాలు ఉండవ

చ్చున్న ఊహ జనించింది. చటుక్కున ఏదో గుచ్చుకున్నట్లనిపించింది. ఒక్కసారిగా దేహం ఆరు అడుగుల పొడుగు పెరిగిపోతున్న అనుభూతి కలిగింది.

అవును తనెవరో తెలుస్తోంది.

తను ఓ సైంటిస్ట్ యస్...గుర్తుకు వచ్చింది. పేరు అశ్వద్ధామ. యస్ తను స్పేస్ ప్‌లో ప్రయాణిస్తుండగా. ఏదో వింత కాంతి. కళ్లల్లోకి దూసుకుపోయింది. అవును ఇప్పుడిలా అయిపోయాను. పూర్తి జ్ఞానం కల్గిన అశ్వద్ధామ. కళ్లు తెరిచాడు.

ప్రియాంక ఒడిలో ఉన్నాడు.

కళ్లు తెరచిన మరుక్షణం కనిపించిన దృశ్యమది. ఆమె ముఖంలో కంగారు ాయమైంది. అప్పుడే పుట్టిన బిడ్డ...క్యార్‌మంటే! తల్లికి కలిగే ఆనందం కనిపిస్తుం 'మె కన్నుల్లో...

తానున్న పరిస్థితికి మొట్టమొదటిసారిగా సిగ్గుపడ్డాడు. వెంటనే ఆమె ఒడిలో నుండి ు పక్కన కూర్చున్నాడు.

"అసలేం జరిగింది?'' అంటున్న అశ్వద్ధామ ప్రశ్నకు సమాధానంగా...

చూపుడు వ్రేలితో ఓ మూలకు చూపించింది ప్రియాంక.

నాలుగు అంగుళాల పొడవు ఉన్న మెటల్ స్నేక్స్ అవి.

"అసలివి! ఈ షిప్‌లోకి ఎలా వచ్చాయి? యస్ అశోక్ కల్గించిన మరో ప్రమాదం'' నుకుంటూ కదలక మెదలక పడి ఉన్న వాటిని చూస్తూ అడిగాడు. "వాటిని ఎలా ్రష్ చేశావు ప్రియాంకా'' అని.

"అన్నయ్య నాకు నేర్పించిన విద్యల్లో ఇది కూడా ఓ భాగం. కనుకనే ్ను ప్రాణాలతో చూడగలిగాను'' అంది.

"అసలేం జరిగింది?'' అడిగాను.

"నేను[స్క్రీన్ వైపు చూస్తూ ఉండిపోయాను. నువ్వెంత సేపటికి లేదు. నిన్ను వెతుక్కుంటూ స్టోర్‌రూమ్‌లోకి వచ్చాను. అప్పటికే నేల ద పాకుతున్నాయి డజన్లకొద్దీ పిల్లపాముల్లాంటి ఆకారాలు. మరికొన్ని మీద తిరుగుతూ నీ శరీరం లోపలికి చొచ్చుకుపోవడానికి ప్రయత్నిస్తు ్నయి. నన్ను చూడగానే ఒక్కసారిగా నా మీదకు వచ్చాయి. ఏదో రేస్ ళ్లోకి చొచ్చుకుపోయినట్లనిపించింది. కానీ నేను ధరించిన గాగుల్స్ ు ప్రయోగించిన రేస్‌ని నా మెదడుని చేర్చకుండా అడ్డగించాయి. ాకుమ్మడిగా దూసుకువస్తూ దాడి చేయబోతున్న వాటిని ఈ ప్లాటి మ్ గన్ రేస్ ద్వారా స్మాష్ చేశాను. తర్వాత నువ్వు పడి ఉన్న చోటుకు చ్చాను. నీ శరీరం మీద ఎటువంటి గాయాలు లేవు. కానీ పూర్తిగా ండుచుకుని ఉన్నావు. క్షణక్షణానికి బలహీనంగా ఊపిరి పీలుస్తున్న ్ను నా ఒడిలోకి తీసుకున్నాను. ఇంజెక్షన్స్ వెనువెంటనే చేశాను. తరు ాత కొద్దిసేపటికి ముడుచుకుని ఉన్న నీ శరీరం మామూలుగా ుయింది''

"థాంక్యూ ప్రియాంకా, థాంక్ గాడ్'' అన్నాడు అశ్వద్ధామ.

మౌనంగా అతన్ని చూస్తుందామె.

ఆమె మనసంతా అతని ఊహలతో నిండిపోయింది.

***

స్పేస్‌షిప్ భూమి వాతావరణాన్ని దాటి శూన్యంలోకి ప్రవేశించింది. ఇప్పుడు రోబో స్క్రీన్ వైపు చూపిస్తూ అంది. "మిస్టర్ అశ్వద్ధామ! అదిగో ు శాటిలైట్ చూడు స్వర్ణాంధ్ర 2010. అది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పేస్ ోకి ప్రవేశపెట్టింది'' అంది.

"ఈ శాటిలైట్ పంపించిన తరువాత...

భూమి మీద ఎక్కడ ఏ మూలైనా ఏ అంతర్భాగంలోనైనా ఉన్న ఎలు ళ్ని, ఈగల్ని, దోమల్ని క్షణంలో మాడ్చి మసిచేసి ఆ పదార్థాన్ని వాతా వరణంలోకి వదలకుండా కాలుష్యం లేకుండా అత్యంత అద్భుతంగా ఆ ాటిలైట్ గ్రహిస్తుంది.

ఎప్పుడైతే ఎలుకలు, దోమలు నశించిపోయాయో పంటలు విరగ పండాయి. తరగని ధాన్య సంపద. ఏం చేసుకోవాలో తెలియని పరిస్థితి కూడా ఏర్ప డింది'' చెప్పాడు అశ్వద్ధామ.

"బాగానే స్టడీ చేశారే. మిస్టర్ అశ్వద్ధామ!'' అంది ప్రియాంక. అప్పుడు చెప్పింది రోబో. "ఈ పరిశోధన చేసిందెవరో తెలుసా! సంజయ్... ఆంధ్రాకాలేజీలో చదువుతూ ఉండగానే తన పరిశోధన ప్రారంభించి తరువాత హైదరాబాద్ సైన్సు వరల్డ్‌లో జాయిన్ అయి ఈ శాటిలైట్‌కు రూపం కల్పించాడు''

సంజయ్ వృద్ధరూపం గుర్తుకు వచ్చి అశ్వద్ధామకు బాధ కలిగింది. అతని కనుకొ నలలో నీరు నిండింది.

స్క్రీన్‌మీద కనిపించింది మరో శాటిలైట్. బంగారు రంగులో వెలిగిపోతోంది. దాన్ని చూపిస్తూ...

రోబో చెప్పింది.

"కోనసీమలో సంభవించిన విపరీతాలను అడ్డుకోవడానికి ప్రయోగించబడిందా శాటిలైట్. లక్షమంది సైంటిస్టులు అయిదు రోజుల్లో తయారుచేసి ప్రయోగించారు దాన్ని. ఆ శాటిలైట్ సృష్టికర్త డాక్టర్ మేఘన''

"మెయిన్ కంప్యూటర్‌లో అశోక్ జాతకం పరిశీలిస్తున్నప్పుడు నాకేదో ఆలోచన వచ్చి అందరి జాతకాలు పరిశీలించాను. నువ్వు స్పేస్‌సిటీలో ప్రవేశించిన గంటల్లో నిర్జీవం అవుతావని తెలిసింది. మరలా నిన్ను పునరుద్ధరించడానికి కావల్సింది ఏమిటో మెయిన్ కంప్యూటర్ చెప్పింది. ఆ మెటీరియల్ నా దగ్గర కావల్సినంత ఉంది'' అంది



ప్రియాంక నవ్వుతూ.

అందరూ అభినందించారు ప్రియాంకను.

రోబో తమతోటే ఉండబోతుందన్న ఆనందం అందరి ముఖాల్లో తాండవించి చప్పట్లు కొట్టారు. స్క్రీన్ మీద అక్షరాలు...స్పేస్‌షిప్ చంద్రుడికి దగ్గరగా ఉన్నట్లు తెలుపుతున్నాయి. మరికొద్ది సేపట్లో మూన్‌ని దాటిపోయింది స్పేస్‌షిప్.

మూన్‌ని దాటిన తరువాత కొన్ని నిమిషాలకు ఏవో సాంకేతిక లోపాలు షిప్‌కు ఏర్పడ్డాయని గ్రహించింది రోబో. చకచకా కంట్రోల్ బోర్డ్‌లోని స్విచెస్‌ని ఆపరేట్ చేసింది. స్క్రీన్ మీద లోపం ఎక్కడ ఉందో తెలిపే దృశ్యం కనిపించింది.

స్పేస్‌షిప్‌కి అడుగుభాగంలో కుడివక్కగా అమర్చబడి ఉన్న షిఫ్ట్ చానెల్స్‌లో పగుళ్లు ఏర్పడ్డాయి. ఇది ఊహించని ప్రమాదం.

ఎటువంటి పరిస్థితిలోనూ అలా పగుళ్లు ఏర్పడే అవకాశం లేని అత్యంత ఆధునికమైన స్పేస్‌షిప్ అది. కానీ అశోక్ వదిలి వెళ్లిన మెటల్ స్నేక్స్ సృష్టించిన డ్యామేజ్ అది.అశ్వద్ధామకు కొంత తెలుసు. దాన్ని ఏ విధంగా సరిచేయాలో నిర్ధారణ కోసం ప్రియాంకతో పాటు మిగిలిన వారితో కూడా చర్చించాడు.

"మానవమాత్రులు చేయలేని పని అది" చెప్పింది రోబో.

అశ్వద్ధామ తాను చేస్తానన్నాడు. రోబో అశ్వద్ధామను వారించి "నేను చేయగలనా పని కానీ అక్కడ ప్రొడ్యూస్ అయ్యే రేస్ వల్ల నాలో కొన్ని ముఖ్యమైన భాగాలు శాశ్వతంగా పనిచేయకుండా పోవచ్చు. అయినా ఆ అవకాశం నాకు ఇవ్వండి" అంది రోబో.

చాలా వేగంగా...కొన్ని నిమిషాల్లోనే షిఫ్ట్ ఛానెళ్లలోని పగుళ్లను సరిచేసింది రోబో. పర్యవసానంగా రోబోకున్న అతి ముఖ్యమైన వాయిస్ క్లోజ్ అయిపోయింది. ఇప్పుడు రోబో మాట్లాడలేదు. మూగగా అయిపోయింది. ఏదైనా చెప్పాలనుకుంటే చాతికి అమర్చబడి ఉన్న మానిటర్ మీద డిస్‌ప్లే చేసి చూపిస్తుంది. సంగీతం జల్లులాంటి ఆ నవ్వు ఇక వినిపించదని తెలిసి అందరూ బాధపడ్డారు. రోబోకి కూడా కన్నీరు అనేది ఉంటే తాను మూగదైనందుకు పొగిలి..పొగిలి ఏడ్చి ఉండేదేమో అనుకుంది ప్రియాంక.

***

చలితో కూడిన ఈదురుగాలులు వీస్తున్నా చెమటతో తడిసి ముద్దయిపోతున్నాడు భార్గవ్. అక్కడ చల్లచల్లగా మెల్లమెల్లగా ప్రాణాలు హరించే మంచు మృత్యువు వాత పడ్డట్టు ఉంది హిమసమీర పరిస్థితి.

ఈ పరిస్థితిలో హిమసమీరను ఒంటరిగా వదిలి కూతురు కోసం వెళ్లడానికి మనస్కరించలేదు. పాపని చూడాలి అన్న ఒక్కమాట మాటలాడి స్పృహ తప్పి పడిపోయిన ఆమె కోరిక తీర్చాలి అన్న తపన అతను ఊటీ బయలుదేరడానికి కావల్సినంత ధైర్యాన్నిచ్చింది. కళ్లు మంటలు పుడుతున్నాయి. అతను నిద్రపోయి 48 గంటలు దాటింది. ఒక్కోసారి రోజుల తరబడి కనురెప్ప వేయకుండా ఉండాల్సిన పరిస్థితులు కూడా అనుభవించాడు. కానీ ఇప్పుడు అనుభవించే ఓర్పు లేదు. విపరీతమైన టెన్షన్, అతని ఇంద్రియాలు సహకరించడం లేదు.

డాక్టర్ మేఘన హిమసమీరను బ్రతికించడానికి తప్పకుండా వస్తుంది అన్న ఆలోచన అతనికి కొండంత ధైర్యాన్నిస్తోంది. అదే అతన్ని ప్రశాంతతలోకి నెట్టడానికి ప్రయత్నిస్తోంది. నెహ్రూ నేషనల్ స్కూల్ ఆఫ్ ఇండియా గేటు ముందు కారు ఆగిన మరుక్షణం తక్కున కారు దిగి పరిగెత్తుతున్నట్లుగా నడుస్తూ లోపలికి వెళ్లాడు భార్గవ్.

"పాప వాళ్ల మమ్మీకి చాలా ప్రమాదం సంభవించిందని చెప్పి ఎవరో ఇద్దరు ఆడవాళ్లు తెల్లవారుజామున పాపని తీసుకు వెళ్లారు సార్!" చెప్పాడు వార్డెన్. ఖాన్‌బహద్దూర్ పంజా విసిరాడు అని మనసులో అనుకున్న భార్గవ్ వార్డెన్‌ని అడిగాడు. "సంతకం తీసుకున్నారా!?" అని.

"తీసుకున్నాను సార్!" అంటూ బుక్ తీసుకువచ్చి చూపించాడు.

'కాశ్మీర్' అన్న అందమైన సంతకం యస్!! ఇది ఖాన్ బహద్దూర్ పనే.

"సార్! వాళ్ల ఆందోళన చూసి పాప వెళతానని పట్టుపట్టింది" అన్నాడు వార్డెన్ భయంకరంగా భార్గవ్‌ని చూస్తూ.

పర్వాలేదులే. నువ్వేం చేయగలవ్ అన్నట్లు అతని భుజం తట్టాడు.

ఖాన్‌బహద్దూర్ తలచుకుంటే వార్డెన్‌ని ముక్కలుగా నరికైనా తీసుకువెళ్లగలడు కానీ గొడవ జరగకుండా చేస్తున్నాడంటే అతని ఉనికి మరింత జాగ్రత్తగా కాపాడుకు ప్రయత్నం చేస్తున్నాడన్నమాట. ఖాన్ బహద్దూర్ కబంధహస్తాల్లో పాప ఇరుక్కు దన్న సత్యం తెలిసి మరింత కృంగిపోయాడు భార్గవ్.

ఎలా? ఇప్పుడెలా? ఖాన్ బహద్దూర్ కోసం భారతదేశం మొత్తం అంగుళం అంగుళం జల్లెడ పట్టాలా అతని ఆలోచనలకు అంతరాయం కల్గిస్తూ వార్డెన్ వేసిన నల్లని కవరు అందించాడు.

కవర్‌లో నుండి తీసిన తెల్లని పేపర్ మీద ఎర్రని అక్షరాలు ముద్రించి ఉన్నా

"పాప కావాలంటే హిమసమీరను అప్పగించాలి. కనీసం ఆమె శవమైనా సరే. కాం కోహిమా హోటల్ 202, జైపూర్..."

చదివిన వెంటనే భార్గవ్ మనసులో అనుకున్నాడు.

ఖాన్‌బహద్దూర్‌ని వెంటనే చంపెయ్యాలి. ఏ మాత్రం సమయం పెరిగినా వాన కురిపిస్తాడు అని.

***

మార్స్ గ్రహానికి దూరంగా ఉన్న స్పేస్‌సిటీ కనిపిస్తుంది స్క్రీన్ మీద.

ఎంతో చదువు...మరెంతో మేధస్సు...అంతకు మించిన కృషి, పట్టుదల కాదు. జీవించి ఉండే అదృష్టం కూడా ఉండాలి.

ఆకాశంలో ఎగురుతున్న సముద్రంలా ఉందా స్పేస్ సిటీ. స్పేస్ సిటీ అంచు తమ స్పేస్‌షిప్‌ని అనుసంధానం చేసింది రోబో.

స్పేస్ సిటీలోకి ప్రవేశించారందరూ. ఆశ్చర్యాన్ని కలుగచేస్తున్న అద్భుత దృ కనిపించింది. లేత నీలిరంగు అలలు. సముద్రం ఒడ్డున క్షణక్షణం సృష్టించబడే పెద్ద అలలు సముద్ర ఘోష అరేబియా సముద్రపు బీచ్ నుండి చూస్తే కనబడే అ కన్నా పెద్దవిగా అనిపిస్తున్నాయి.

ఉవ్వెత్తున ఎగసిపడే అలలకు దూరంగా మధ్యభాగంలో పిరమిడ్ ఆకార చాలా ఎత్తయిన కట్టడం కనిపించింది. కఠినమైన పదార్థంతో చేసినట్లుందది.

గోళాకార వాహనం ముఖద్వారాన్ని సమీపించిన మరుక్షణం ద్వారం ము తిరుగుతున్న చక్రభ్రమణం ఆగిపోయింది. రెక్కల మధ్య ఉన్న ఖాళీ గుండా లో ప్రవేశించారందరూ. ప్రవేశించిన మరుక్షణం ప్రొఫెల్లర్ వేగంగా తిరగడం మొదల ట్టింది. మరుక్షణం -

పెద్ద విస్ఫోటనం జరిగినట్లుగా శబ్దం వినిపించింది. వాళ్లందర్నీ అక్కడికి చే వాహనం పేలిపోయిన శబ్దం అది.

ఆశ్చర్యంతో రోబో వైపు చూశారందరూ. వాహనం పేలిపోవడానికి గల కార ఏమిటా అన్నట్లు.

"ఒక్కసారి మాత్రమే ఉపయోగపడి పేలిపోయేలా దాన్ని తయారుచేశ మనల్ని లోపలికి చేర్చడంతో దాని డ్యూటీ అయిపోయింది. మనకు దాని అవస ఇక ఉండదని ఆత్మహత్య చేసుకుంది మీ భాషలో..." చెప్పింది రోబో.

రోబో మాటలు రాని మూగలా అయిపోయిన తరువాత దాని చెస్ట్‌మీద అవ వున్న మానిటర్ ద్వారా విషయాలు తెలియజేస్తుంది.

పిరమిడ్ కట్టడం లోపల ఫ్లోర్‌మీద వెండి, బంగారం, ప్లాటినమ్ కలసి ఉన్న సన్న ఇసుక పరచి ఉంది. అలా ఎందుకు ఉందో కూడా చెప్పింది రోబో.

బయట సముద్రంలో ఉన్నది మెడికేటెడ్ వాటర్ అని, దాని వలన ఇక్కడి వాతారణం కంట్రోల్ చేయబడుతుందని ఫ్లోర్‌మీద పరచిన ఇసుక ఎడారి ఖరీదు కొ లక్షల కోట్ల రూపాయలుంటుందని అది ఇక్కడి వాతావరణాన్ని మీ ఆరోగ్యాన్ని సతుల్యం చేస్తుందని చెప్పింది.

ఇక్కడ మేం చేయవలసినది ఏమిటి?

అసలు చేయవలసిన ముఖ్యమైన ఆపరేషన్ ఇక్కడ నుండే ప్రారంభం అ తుంది. పెద్ద హాల్‌లా ఉన్న దానిలోకి ప్రవేశించారందరూ. ఎటుచూసినా వంద అం గుల ఎత్తులో ఎలక్ట్రానిక్ పరికరాలు, కంప్యూటర్స్ పెద్ద పెద్ద స్క్రీన్స్ వాటికి వేలక వైర్ల కనెక్షన్స్. ప్రపంచంలో ఉన్న అత్యాధునిక పరికరాలన్నీ అక్కడ సమావేశం అ

నట్లుగా కనిపిస్తుంది. ఎలక్ట్రానిక్స్‌లో ఎంతో ప్రవేశం ఉన్నవారికి కూడా అర్థం కానటు వంటి ఆశ్చర్యకరమైన పెద్ద యూనిట్‌లా కనబడుతుందది.

బంగారువన్నెలో మెరిసిపోతూ కైలాస శిఖరాగ్రాన్ని పోలి ఉన్న మెషిన్ కనిపించింది. దాని మీద ఎర్రని అక్షరాలు రాయబడి ఉన్నాయి. ప్రొడ్యూస్ చేసే మిషనరీగా గుర్తించారందరూ. ప్రళయకాలంలో భూమిని కాపాడుకోవడం కోసం. మానవుడు కోట్ల టన్నుల బంగారాన్ని శక్తిగా ఉపయోగించబోతున్న మిషన్ నమూనా అది.

అది శివుని పాసుపతాస్త్రంలా రాముడి బ్రహ్మాస్త్రంలా, విష్ణుచక్రంలా అత్యంత శక్తివంతమైన ఆయుధంలా కనిపిస్తుంది. మూసుకున్న వెయ్యి రేకుల కమలం ఆకారంలో ఉందది. ఆ మిషన్‌లోని బ్లాక్ బాడీ. సూర్యరశ్మిని హైఇంటెన్సిటీలో అబ్జార్బ్ చేసుకుంటుంది. ఈ బ్లాక్ బాడీ లోపల అమర్చి ఉన్న 24 కోట్ల టన్నుల గోల్డ్ ఫాయిల్స్ మీద ఆ కిరణాలు పడి అందులోని న్యూట్రాన్స్ యాక్టివేట్ అయి న్యూట్రాన్ ఆర్సినల్ లోనికి పంపించబడతాయి. థియరీలో ఎన్నోసార్లు రీసెర్చి చేసినా ప్రాక్టికల్ ఒకే ఒక్కసారి మాత్రమే చేయగలరు. కారణం మరోసారి అంత ఖర్చు చేయలేని స్థితిలో బంగారం నిల్వలు ఖాళీ అయ్యాయి. రోబో చెప్పిన విషయాలన్నీ అవగాహన చేసుకున్నారందరూ వాళ్లకు ఎరేంజ్ చేయబడిన రూములోకి వెళ్లిపోయారు.

★★★

జైపూర్... హోటల్ కోహిమా

రిసెప్షన్‌లో అందమైన కళ్లున్న గులాబి బుగ్గల చిన్నది కూర్చున్నది. ఆమె ఎర్రని పెదవులతో, తెల్లని పలువరుస కనిపించేలా నవ్వుతుంది.

"మీకేదైనా సాయం చేయగలనా?'' అంది భార్గవ్‌ను చూస్తూ.

"నా పేరు భార్గవ్'' చెప్పాడు నెమ్మదిగా.

"రూమ్ నెంబర్ 202 సర్! అంటూ నెయిల్ పాలిష్ మెరుస్తున్న వేళ్లతో కీబోర్డ్ లోని తాళం తీసి అందించింది.

లిఫ్ట్‌లోకి ప్రవేశించి చెప్పాడు. "202'' అని.

రెండవ ఫ్లోర్‌లో ఆగిన వెంటనే లిఫ్ట్ డోర్ ఓపెన్ అయింది.

చకచకా రూమ్ దగ్గరకు నడచి లాక్ ఓపెన్ చేసి రూమ్‌లోకి ప్రవేశించాడు భార్గవ్. ఖాన్ బహద్దూర్ నుండి ఫోన్ వచ్చేలోగా స్నానం ముగించాలి అనుకున్నంతలో మృత్యువు తలుపు తట్టినట్లుగా ఫోన్ మ్రోగింది. పరుగున వెళ్లి ఫోన్ ఎత్తాడు.

"సమీర లేకుండా వస్తే పాప దక్కదు'' ఒకే ఒక్కమాట చెప్పి ఫోన్ కట్ చేశాడు ఖాన్‌బహద్దూర్.

"ఏజెంట్! మాధవీ ప్రియ మెసేజ్ అందుకుని ఉంటుంది. బయలుదేరి కూడా ఉండవచ్చు. అత్యవసర సమయాల్లో మాధవీప్రియను హిమసమీర ప్లేస్‌లో సంచరించడానికి ఉపయోగిస్తుంటారు సీక్రెట్ గాంగ్స్. ఇప్పుడు అలాగే ఉపయోగించబోతున్నారు.

హిమసమీరకు బదులుగా మాధవీప్రియను ఖాన్‌బహద్దూర్‌కి అప్పగించాలి. పాప కోసం హిమసమీర ఆఖరి కోరిక మేరకు తప్పు చేస్తున్నానేమో అనిపించింది భార్గవ్‌కి.

మాధవీప్రియను హిమసమీరగా నమ్మించాలి అంటే ఆమె శరీరం నిండా గాయాలు చేసి కుట్లు వేయాలి. ఓహ్ ఎంతటి దారుణం జరగబోతుంది.

ఓహ్! భగవంతుడా మాధవీప్రియను కాపాడు. ఆ భగవంతుడి తలపే రాని భార్గవ్ కూడా పరిస్థితులకు లొంగిపోయి ఆ సర్వాంతర్యామిని ప్రార్థిస్తున్నాడు. అది ఆశ్చర్యమే. స్వశక్తిని నమ్ముకునే మేధావి కూడా ఆఖరికి ఒక్కసారైనా ఆ పరమాత్ముణ్ని తలచుకోవలసిందే. ఇది నిజం. రివాల్వర్ సైడ్ పాకెట్‌లో ఉంచుకున్నాడు. బాక్ పాకెట్‌లో మెటల్ గోలీల మాదిరి ఉన్న లిటిల్ మాస్టర్ బాంబ్స్‌ని ఉంచుకున్నాడు. ఇండియాలో మొట్టమొదటిసారిగా అతి చిన్న సైజులో మారణాయుధాన్ని కనుగొన్న ఘనత ప్రొఫెసర్ విమల్‌పాండేకే దక్కుతుంది. మొట్టమొదటిసారిగా వాటిని భార్గవ్ ఉపయోగించాడు.

పాకిస్తాన్ సి.ఐ.ఎ. ఏజెంట్స్ సిల్వర్ కాయిన్ బాంబ్స్ తయారుచేసి వాడటం మొదలుపెట్టిన తరువాత దానికి 100 రెట్లు విస్ఫోటన శక్తి కలిగిన ఈ మినిమాస్టర్ బాంబ్స్ విల్‌పాండే కనుగొన్నారు.ఈ బాంబుని ప్రయోగించడానికి చిన్నసైజు పిస్టల్ వంటి ట్రోయర్ ఉంటుంది. లేదా చేతితో బలంగా విసరాలి. లాక్‌రిలీజ్ అయిన 20 సెకన్లలో విస్ఫోటనం సంభవిస్తుంది.

ఎంతో బలంగా చాలా దూరంగా విసరగలిగితేనే విసిరిన వ్యక్తి ప్రాణాలతో ఉంటాడు.

భార్గవ్‌కు మాత్రమే ఈ మెటల్ బాంబ్స్‌ని ఉపయోగించే అనుభవం ఉంది. ఖాన్ బహద్దూర్‌ని మట్టుబెట్టాలి అన్న ఒకేఒక్క నిర్ణయంతో ప్రమాదకరమైన ఆయుధాలను తోడు తెచ్చుకుని చీకటి యుద్ధానికి సిద్ధంగా ఉన్నాడు.రిసెప్షన్‌లోని యువతికి కీస్ ఇచ్చి బయటకు అడుగులు వేశాడు భార్గవ్. టాక్సీ ఎక్కి చెప్పాడు "భారత్ కల్టివేషన్స్'' అని. పదినిముషాల్లో భార్గవ్ చెప్పిన ప్రదేశంలో టాక్సీ ఆగింది. టాక్సీ దిగిన పదినిమిషాల వరకు అక్కడే నిలబడ్డాడు. తానొచ్చిన టాక్సీ కనుమరుగైపోయిన తరువాత మెల్లగా నడవటం ప్రారంభించారు. ఎత్తయిన కాంపౌండ్‌వాల్ పెద్ద...పెద్ద గేట్లు, వాటి ముందు సెక్యూరిటీ గార్డ్స్ అది దాటి కుడిపక్కన ఉన్న స్ట్రీట్‌లో నడిచి మెయిన్ రోడ్డు మీదకు వచ్చాడు వేగంగా. పరిగెడుతున్న ట్రామ్ ఎక్కి యానిమల్ ట్రావెలర్స్‌కి టికెట్టు తీసుకున్నాడు.

అక్కడినించి ప్రయాణమై ఓ ప్రదేశానికి చేరుకున్నాడు. ఖాన్ బహద్దూర్ చేతిలో బుల్లెట్ గాయాలు తిన్న హిమసమీరలా ఉందామె. భార్గవ్‌ని చూసి నవ్వింది. "బాధపడుతున్నావా అన్నయ్యా!'' అంది. భార్గవ్ ఆమె తలమీద చెయ్యి ఉంచి నిలబడ్డాడు.

"ఖాన్ బహద్దూర్‌ని చంపడానికి ఇంతకంటే మంచి అవకాశం రాదు. నువ్వు అర్థం లేని సెంటిమెంట్స్ పెట్టమని అధైర్యపడితే నా పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించు'' అంది

'సెంటిమెంట్స్‌కు తావులేని ఉద్యోగంలో ఉన్నా మనసున్న మనిషినే కదా. ఇక ముందు ఇలాంటి జాబ్స్ రోబోతో చేయిస్తే బావుంటుందేమో' అనుకున్నాడు భార్గవ్.

మనసు అనేది రోబోకు ఉండదనే ఉద్దేశంతో భార్గవ్ అనుకున్నాడు. కానీ దానికి వ్యతిరేకంగా అక్కడ స్పేస్‌షిప్‌లో రోబో మనసున్న మనిషిలా అశ్వద్ధామ, ప్రియాంకలను రక్షించబోతుందని అతనికి తెలిసే అవకాశం లేదు. డ్రెస్ చేసుకున్న మాధవీ ప్రియ నుదుటి మీద చుంబించి జాగ్రత్త సుమా అంటూ కళ్లతోనే హెచ్చరించాడు.

"నువ్వు ధైర్యంగా ఉండు అన్నయ్యా! వాడి తోలు నేను తీసుకు వస్తాను'' అంటూ నవ్వింది. అతని కనుకొనల నుండి జారబోతున్న కన్నీటి చుక్కలను చిటికన వేలితో తాకింది.

★★★

కోహిమా హోటల్‌కి వెయ్యి గజాల దూరంలో అంబులెన్స్ ఆపాడు భార్గవ్. కుడి పక్కగా ఉన్న డిఫెన్స్ కార్యాలయంలోకి ప్రవేశించాడు.మరో పది నిమిషాల తరువాత బయటకు వచ్చిన భార్గవ్ హోటల్ వైపు నడచి వెళ్లాడు. 202 రూమ్‌లో ప్రవేశించిన పది నిమిషాల్లో ఫోన్ మోగింది. ఫోన్ ఎత్తాడు. అవతల ఖాన్ బహద్దూర్ అని గ్రహించాడు "భార్గవ్ స్పీకింగ్'' అన్నాడు.

అవతల్నుంచి వినిపించింది. "సాంబార్ సాల్ట్ లేక్'' అని ఫోన్ పెట్టేసి రూమ్ ఖాళీ చేసి బయటకు వచ్చాడు. దాదాపు ఎనిమిది గంటలు అంబులెన్స్‌లో ప్రయాణం చేశారు. సాయంత్రం ఆరవుతుండగా సాల్ట్ లేక్ ప్రాంతాలకు చేరుకున్నారు. మట్టి రోడ్డులో ప్రయాణం చేసిన తెల్లని అంబులెన్స్ బూడిద రంగులోకి మారింది. ఇక అక్కడి నుండి వేన్‌తో పనిలేదు అన్నట్లు ప్రారంభమైంది ఆ కచ్చా రోడ్డు.

రాత్రి ఎనిమిదిగంటల వరకూ వేన్‌లోనే కూర్చుని ఎదురుచూశారు. ఖాన్ బహద్దూర్ జాడ లేదు. "బాస్టర్డ్'' అనుకున్నాడు భార్గవ్. మరో పదిహేను సెకన్లు గడిచింది. అప్పుడు వినబడింది గాలిని చీల్చుకుని వచ్చే టప...టప..రెక్కల ధ్వని భూమికి 20 అడుగుల ఎత్తులో ఆగింది హెలికాప్టర్. పై నుండి నైలాన్ తాడుతో చేసిన నిచ్చెన జారవేయబడింది. వేన్‌లో నుండి దిగిన భార్గవ్ మాధవీప్రియను భుజానికి ఎత్తుకుని నిచ్చెన ద్వారా హెలికాప్టర్‌లోకి చేరుకున్నాడు. హెల్మెట్ ధరించి కంట్రోల్ దగ్గర కూర్చున్న ఆగంతకుని ముఖం కనబడటం లేదు. ఖాన్ బహద్దూర్ ముఖ్య అనుచరుడై ఉంటాడని అనుకున్నాడు భార్గవ్. భార్గవ్ పక్కనే మాధవీప్రియను కూర్చోబెట్టుకు

న్నాడు. గాలి కంటే వేగంగా కదిలిందా హెలీకాప్టర్. గ్రేట్ ఇండియా డెజర్ట్ ప్రాంతాల్లో ఎగురుతుందని గ్రహించాడు భార్గవ్. మృత్యువు నోట్లోకి స్వయంగా వెళుతున్నాడు భార్గవ్. ఖాన్ బహద్దూర్ పిచ్చి పనులు చేయడని ఏ మూలో నమ్మకం. అతి తెలివిగా ప్రవర్తిస్తే ఖాన్ బహద్దూర్ శవం కూడా తమ శవాలతో పాటు భయంకరమైన ఎడారిలో రాక్షస రాబందుల ముక్కుల కుత్తలకు చిన్నాభిన్నమైపోతాయని తెలుసతనికి.

***

"మేము భూమికి చేరుకోలేకపోయినా నువ్వు మాత్రం చేరే విధంగా తయారుచేస్తున్నా!" అంది ప్రియాంక రోబో బాడీలోని రేంజ్ ఫైండర్స్‌ని లాజిక్ యూనిట్‌ని చెక్ చేస్తూ. అప్పటికే మూగబోయిన రోబోని పలికించడంలో సఫలీకృతం అయింది.

"మీరు లేకుండా నేనెలా వెళతాను" అంది రోబో.

"ఆకాశంలో అద్భుతాలు మా ఫోటోగ్రాఫ్స్, చివరి సందేశాలు భూమికి చేర్చాల్సిన బాధ్యత నీదే రోబో. అందుకే నువ్వొక్కదానివైనా భూమికి చేరుకునే విధంగా నిన్ను తయారుచేస్తున్నాను" అంది ప్రియాంక.

***

"ఈరోజు మనం మరో అద్భుత ప్రదేశానికి వెళ్లబోతున్నాం. మీ కోసం ఆకాశంలో అద్భుతం సృష్టించారు మన సైంటిస్టులు. ఈ రోజు నుండి మీ వసతి అక్కడే" అంది రోబో. అత్యాధునికమైన లిఫ్ట్‌లో ప్రవేశించారందరూ. లిఫ్ట్ పైకి వెళ్లిన తరువాత ఓ హాల్ లోకి ఎంటర్ అయ్యారు."ఆకాశంలో అద్భుతం" అంది ప్రియాంక.

అత్యంత ఖరీదైన బెడ్ రూమ్స్...ప్రపంచంలో మరెక్కడా ఇంత ఖరీదైనవి ఉండవేమో అనిపిస్తుంది.

"రోజుకు 12 గంటల పాటు హాయిగా నిద్రపోవచ్చు. ఎందుకో తెలుసా? చెప్పాలా?" అన్నట్లు చూసింది రోబో.

చెప్పాడు అశ్వద్ధామ. "అంగారక రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కి వెళ్లిన తరువాత నిద్రపోకూడదు. ఒకవేళ గంటకు మించి నిద్రపోతే కోమా.. ఆ తరువాత మరణం" అని.

"దట్స్ కరెక్ట్" అంది ప్రియాంక.

అందరూ ఎవరికి కేటాయించిన రూమ్స్‌లోకి వారు వెళ్లిపోయారు.

అక్కడ బాత్‌రూమ్ సీలింగ్‌కు వజ్రాల మూటకట్టి పెట్టినట్లు కాంతిపుంజాలా విరజిమ్ముతున్నాయి. ప్రియాంక మెరుస్తున్న నున్నని శరీరం మీద నుండి ఒక్కొక్కటిగా బ్రా, పెటీకోట్, అండర్‌వేర్ సిగ్గుపడకుండా జారిపోయాయి. చాతి మీద నుండి బ్రా తప్పుకున్న మరుక్షణం బంగారువన్నెలో ఉన్న గుండ్రని వక్షోజాలు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుని మరింత సైజు పెరిగి మత్తుగా చూస్తున్నాయి.

ఆమె అస్సలు సిగ్గుపడటం లేదు. ఆమె అందాల్ని, ఒంపుల్ని చూసి మొట్టమొదటిసారి ఉలిక్కిపడింది ఓ వెలుగురేఖ. క్షణంపాటు రేఖ మాయమై మరింత వెలుగు నింపుకుని తొంగి చూసింది. ఎక్కడెక్కడో మారుమూల దాక్కున్న యవ్వన సంపదల్ని పరామర్శించడానికి ఓ కిరణం ప్రయత్నం చేస్తున్నట్లుగా ఉంది.

పిరుదుల పైభాగంలో సన్నని నడుముని అలవోకగా తాకుతున్న వెంట్రుకల్ని పైకి ముడివేసి, నున్నని వీపు మీద అందినంత వరకూ అందమైన గులాబి రంగు చేతులతో రుద్దుకుంది. ఇప్పుడు ఆమె వీపు భాగం మరింత నున్నగా మెరుస్తోంది.

ఆమె స్నానం పూర్తయిందన్నట్లు లేచి నిలబడింది. ఐదుఅడుగుల పది అంగుళాల కదులుతున్న అందమైన పాలరాతి శిల్పంలా ఉందామె. ఎక్కడో భూమికి లక్షల మైళ్ల దూరంలో ఇంత ఆనందంగా జలకాలాడటం ఆమెకు ఎంతో తృప్తిని కల్గించింది. ఈ ఏర్పాటు ఎందుకు చేశారో? అనుభవించాల్సింది ఏమైనా ఉంటే ఇప్పుడే అనుభవించండి ఇక మీకు చివరి రోజులు దగ్గరపడ్డాయి అన్న జోస్యం నిజమా! ఎన్నో ప్రశ్నలు మనస్సులో మెదిలాయి. ఎన్నో శృంగార కోరికలతో సతమతమవుతున్న ప్రియాంక విరహంతో రగిలిపోతోంది. తీరని కోరికలతో నిస్సహాయంగా బెడ్‌మీద వాలిపోయింది.

***

చీకటిని చీల్చుకుంటూ ముందుకు దూసుకుపోతున్న హెలీకాప్టర్ వేగం సడన్‌గా తగ్గి కిందకి దిగటం ప్రారంభించింది. కిందికి చూశాడు భార్గవ్. తెల్లగా వర్తకుల గుడారాల్లాంటివి అస్పష్టంగా కనిపించాయి.

భూమికి 40 అడుగుల ఎత్తులో ఆగిపోయిందా వాహనం. కింద నుండి ఖాన్ బహద్దూర్ ఇచ్చిన సిగ్నల్ చూసుకుని భూమికి 20 అడుగుల ఎత్తులో వాహనాన్ని నిలిపాడు ఆగంతకుడు. మాధవీప్రియను భుజంమీద ఉంచుకుని కిందికి దిగాడు భార్గవ్.

"వెల్‌కమ్ మిస్టర్ భార్గవ్ ది గ్రేట్ ఇండియన్ ఏజెంట్! పాకిస్తాన్ సింహం ముందు చిట్టి ఉడతలా దీనంగా వావ్" అంటూ పగలబడి నవ్వాడు ఖాన్ బహద్దూర్.

"నా మాట మన్నించి నన్ను నమ్మి హిమసమీరను తీసుకువచ్చావ్. యూ ఆర్ గ్రేట్ ఒప్పుకుంటాను. కానీ నా మాట నిలుపుకోలేకపోతున్నాను సారీ! మైడియర్ ఎనిమీ! నీ కూతురుని రెండు గంటల క్రితం ఒంటెకు కట్టి ఎడారిలోకి పరిగెత్తించాను. ఈ ఖాన్ బహద్దూర్ ఇచ్చే అవకాశం ఒక్కటే. నిన్ను చంపకుండా ప్రాణాలతో వదిలిపెడుతున్నాను. త్వరగా వెళ్లు! పరిగెత్తు ఎడారి తోడేళ్ల మధ్య చిక్కుకోక ముందే నీ కూతుర్ని రక్షించుకో"

ఖాన్ బహద్దూర్‌ని ఆ క్షణమే చంపేయాలి అనుకున్నాడు భార్గవ్. కానీ అతని ఎత్తేమిటో తెలియనిదే. అందరి ప్రాణాలు పోతాయి. ఎలా? అనుకుంటూ భుజంమీద నుండి మాధవీప్రియను కిందకు దించాడు.

"అదిగో అటు వెళ్లు" అంటూ ఖాన్ బహద్దూర్ చూపించిన దిశగా చీకటిలో పరిగెత్తాడు భార్గవ్.

ఇసుకలో పరిగెత్తగలిగే షూస్ ధరించడం మంచిదయింది. వేగంగా పరిగెత్తగలుగుతున్నాడు.

"హేయ్ భార్గవ్" పిలిచాడు ఖాన్ బహద్దూర్ ఒక్క క్షణం ఆగాడు భార్గవ్. "గొంతు ఎండిపోయి ఛస్తావ్! వాటర్ బాటిల్ తీసుకో" అంటూ అతను విసిరిన బాటిల్‌ని అందుకుని మరింత వేగంగా ముందుకు దూసుకుపోయాడు.

భయంకరమైన తోడేళ్లు సంచరించే ప్రాంతం అది. ఎడారి పాములు, రకరకాల విషజంతువులతో నిండిన మృత్యు ఎడారి అది. పైగా చీకటి రాత్రిలో వెదుకులాట.

ఖాన్ బహద్దూర్ ట్రిక్ కాదుకదా? నా కూతుర్ని అక్కడే ఉంచుకుని నన్ను దూరంగా పంపించి వాళ్లిద్దర్నీ తీసుకుని ఉడాయించడానికే ప్లాన్‌వేశాడా?

అంత అవసరం లేదు. అతనికి నా కూతుర్ని దాచుకోవడం వల్ల అతనికి ఏమాత్రం ఉపయోగం? యస్ నన్ను వ్యధకు గురిచేసి అతని పనులు సాఫీగా జరిగేలా చూసుకుంటూ! శవాల వాన కురిపించడం మొదలుపెడతాడన్న మాట.

ఆలోచిస్తూనే పరిగెడుతున్నాడు భార్గవ్.

చుక్క మంచినీళ్లు లేకుండా రెండురోజులు గడపగలడు భార్గవ్. 48 గంటల్లో పాపని దక్కించుకోగలడా? తన కూతురు మంచినీళ్ల కోసం అలమటించి ఒంటరిగా ఎడారిలో సమాధి అయిపోతుందా? ఖాన్ బహద్దూర్ నీటిలో ఏదో కలిపే ఈ బాటిల్ ఇచ్చి ఉంటాడు. అయినా బాటిల్ పారవేయలేదు. మృత్యువుని భుజానికి తగిలించుకుని పరిగెడుతున్నట్లుంది. భుజం మీద కాలకూట విషసర్పంలా ఆ బాటిల్ కదులుతోంది.

***

మాధవీప్రియ స్పృహ లేకుండా పడి ఉన్నట్లుగా ఉండిపోయింది. ఖాన్ బహద్దూర్ ఆమెను భుజంమీద వేసుకుని గుడారంలోకి తీసుకెళ్లాడు.

బాటిల్‌లోని నీటిని కొద్దిగా చేతిలో పోసుకుని ఆమె ముఖం మీద చల్లాడు.

అప్పుడే మెలకువ వచ్చిందానిలా కళ్లు తెరచింది మాధవీప్రియ.

వేటాడిన లేడిని తినడానికి సిద్ధంగా ఉన్న తోడేలులా ఉన్న ఖాన్ బహద్దూర్ ఎదురుగా కనిపించాడు. అతన్ని చూసి నవ్వింది హిమసమీరలా నటిస్తున్న మాధవీప్రియ.

అసందర్భ ప్రేలాపన లేకుండానే సూటిగా విషయంలోకి వచ్చేశాడు ఖాన్‌బహద్దూర్.

"బషీర్‌ఖాన్ చెప్పిన ప్లాన్. భార్గవ్‌కి ఎలా తెలిసింది? అతని చనువుకి నువ్వే కారణం. శిక్షేమిటో తెలుసా? చెప్పను అనుభవిద్దువుగానీ! భారతీయురాలివైనా నిన్ను

నమ్మి అలాంటి ఎసైన్‌మెంట్ అప్పగిస్తే నన్ను మోసం చేశావ్. నా సమాధి నేనే కట్టుకునేలా ఉచ్చులు బిగించావ్'' ఒంటికోర సర్పంలా బుసకొడుతూ అన్నాడు ఖాన్ బహద్దూర్.

"మిస్టర్ ఎ2 (ఖాన్ బహద్దూర్ కోడ్‌నేమ్ అది) నువ్వు ఊహించినట్లుగా నేను ప్లాన్ లీక్ చేయలేదు. నేను బషీర్‌ఖాన్‌ని వైజాగ్‌లోని సన్ అండ్ సీ హోటల్‌లో కలిశాను. ఆ తరువాత మన ఏజెంట్స్ అందరికీ కాయిన్ బాంబ్స్ అందజేసే ప్రయత్నంలో ఉండగా ఈలోపే నా మీద దాడి జరిపావ్. నిన్ను నమ్మినందుకు నన్ను చంపాలనుకున్నావ్ నువ్వు మూర్ఖుడివి'' అంది. "ముందు నువ్వు ఢిల్లీ వెళ్లావ్. ఆ తరువాత పంజాబ్ వెళ్లకుండా కాశ్మీర్ వెళ్లావ్. కాశ్మీర్ వెళ్లాలని ప్లాన్‌లో లేదే అది మోసం కదూ!'' అన్నాడు ఖాన్ బహద్దూర్.

"కాశ్మీర్ వెళ్లడానికి వేరే కారణం ఏముంటుంది? ఎ2...ఆ రోజు నాన్నగారి బర్త్‌డే. ప్రతి సంవత్సరం ఆ రోజు నేను ఏం చేస్తానో నీకు తెలిసినదేగా!''

"రాక్షసీ! అది నన్ను నమ్మమంటావ్. ఎసైన్‌మెంట్ మధ్యలో ఆపి ఎప్పుడో చచ్చిపోయిన మీ నాన్న బర్త్‌డే రోజు కోసం ఢిల్లీ నుండి కాశ్మీర్ వెళ్లి మొక్కలు పాతానంటావ్. గ్రీన్, గ్రీన్, గ్రీన్ పర్యావరణం సంరక్షణ అంతా వచ్చుదనం అంటావ్. ఖాన్ బహద్దూర్ పిచ్చివాడని నీ అభిప్రాయమా! అంతేనా! ఇదిగో మిస్ కె. (హిమసమీరా) నా చేతుల్తో నిన్ను చంపను. భార్గవే తిరిగి వచ్చి నిన్ను శవంగా మార్చే ఏర్పాటుచేస్తాను. ఆతురు కోసం తిరిగి తిరిగి భార్గవ్ మళ్లీ ఇక్కడకే వస్తాడు'' అని.

ఇంకేదో చెప్పబోతూ ఏదో అనుమానం వచ్చిన వాడిలా ఆగిపోయాడు మాధవీప్రియ ముఖం పరీక్షగా చూస్తూ "అసలు నువ్వు మిస్.కె.వేనా?'' అన్నాడు.

మాధవీప్రియ నవ్వుతుంది. రెవరెవలాడే ఒంటికొవ్వు దీపపు వెలుగులో తళతళలాడుతున్న పదునైన కత్తిని సైడ్‌పాకెట్‌లో నుండి బయటకు తీశాడు ఖాన్ బహద్దూర్.

ఆమెకు దగ్గరగా నిలబడి తొడభాగం మీద చెయ్యి వేశాడు. ఒళ్లు ఝల్లుమందామెకు. తొడలోకి కత్తి దించాడు. కెవ్వు మంది మాధవీప్రియ. అప్పటికే తొడమీద రెండు వేళ్లు పట్టేటంత గాయం చేసేశాడు.

తెగిన భాగంలో వేళ్లు పెట్టాడు. విచిత్రమైన రంగులో మెరిసే ఓ వస్తువుని ఆమె తొడలో నుండి బయటకు వచ్చింది మరుక్షణం.

"యస్...యూ ఆర్ మిస్.కె. నో డౌట్'' అన్నాడు.

తీసిన ఆ వస్తువుని ఏం చేస్తాడా అని ఆతృతగా చూస్తుంది మాధవీప్రియ.

అది అక్కడే పారేసి ఉంటే చాలా ప్రమాదం జరిగి ఉండేది.

కాని దాన్ని వైన్‌తో కడిగి పాకెట్‌లో వేసుకున్నాడు. అదే అతను చేసిన తప్పు. అది మృత్యువు అని తెలీదు. మాధవీప్రియ నోటికి ప్లాస్టర్ వేశాడు. కాళ్లు, చేతులు, తలకు కుమ్మకి కలిపి గొలుసులు వేసి రింగులకు మెటల్ లాక్స్ వేశాడు.

"వెళుతున్నాను హిమ. సారీ! మిస్.కె మీ బేడ్ లక్'' అంటూ వేగంగా అక్కడి నుండి వెళ్లిపోయాడు.

మాధవీప్రియ కళ్లు చిట్లించి చూస్తోంది. గుడారానికి ఎదురుగా దూరంగా ఎడారి ఇసుకలోని చూడడానికి ప్రయత్నిస్తోంది.

చీకట్లో అస్పష్టంగా ఓ తల.. పీకలదాకా ఇసుకలో పాతిపెట్టినట్లుగా కనిపిస్తుంది అప్పుడు. ఖాన్ బహద్దూర్ వెళ్లిపోతున్న సూచనలేమీ కనబడటం లేదు. అతను ఇక్కడే దాంచి ఉన్నాడా! భార్గవ్ తిరిగి రాగానే దాడి చేస్తాడా? ఆలోచిస్తోంది.

భార్గవ్‌ని పిలవడానికి సంకోచిస్తుంది.

అయినా తప్పదు అనుకుంటూ తన మెడలో ఉన్న గొలుసుతో భార్గవ్ అమర్చిన ఎలక్ట్రానిక్ వైర్‌లెస్ సిగ్నలైజర్ బటన్ ప్రెస్ చేయడానికి పూనుకుంది. భార్గవ్ ఎక్కడ ఉన్నా ఈ సిగ్నల్ అందుకుని తన కోసం పరిగెత్తుకు వస్తాడు.

అతి కష్టం మీద మెడలోని గొలుసుని పెదవులతో అందుకుని పంటితో బటన్ నొక్కింది. అంతే!

***

సముద్రం అంతర్భాగంలో వేల అడుగుల లోతుల్లో బర్ముడా ట్రయాంగల్ ఆవరించి ఉన్న ప్రాంతంలో మానవునికి అంతుపట్టని మరొక జాతి జీవులు భూమి మీదకు వచ్చే ప్రయత్నం జరుగుతోంది. ఎనిమిదడుగుల శరీరంతో చేప మొప్పలు కలిగి ఉన్న చెవులతో నివాతకవచులనే రాక్షసజాతికి చెందిన సంతతిలా ఉన్నారు.

వారి సర్వసభ్య సమావేశం అత్యాధునికంగా జరుగుతుందక్కడ.

న్యూట్రిసిటీ అధ్యక్ష పీఠం మీద దాదాపు తొమ్మిది అడుగుల పొడవున్న బలిష్టమైన ఆకారం కూర్చుని ఉంది. ఎదురుగా సభ్యులు కూర్చుని ఉన్నారు.

ప్రతి ఒక్కరి చేతిలో జేగురు రంగులో మెటల్ ప్లేట్లు ఉన్నాయి. వాటి నుండి సన్నటి వైరు మొప్పల్లాంటి చెవులకు కనెక్ట్ చేయబడి ఉన్నాయి.

వారి చేతికున్న రెండే రెండు వేళ్లతో ప్లేట్ మీద ఉన్న చేపకళ్లలాంటి చుక్కల్ని ఆపరేట్ చేస్తున్నారు.

అధ్యక్షుడు సోలియోన్యూట్రో "డియర్ ఫ్రెండ్స్'' అంటూ ప్రారంభించాడు.

చక్కటి ఇంగ్లీషులో సాగుతుంది స్పీచ్.

"ఇప్పటి వరకు మనం ఇలా అంతర్భాగాలలో బ్రతకగలిగి ఉన్నాం. అంటే కారణం మీకు తెలుసు. అయినా మరోసారి చెబుతున్నాను. భూమి మీద నుండి భూమి అంతర్భాగాల నుండి ప్రాణవాయువును గ్రహించి తిరిగి మనకు అందజేసే అత్యంత ఆధునికమైన రేస్ అబ్జార్బర్స్ ఉత్పత్తి క్రమక్రమంగా తగ్గిపోతోంది. మన ప్రాణవాయువుని కాపాడే వాయువు కొంత కాలానికి శూన్యమైపోతుంది. ఉత్పత్తి తగ్గడానికి గల కారణం మానవులు. మనం ఈ ప్రాణవాయువును భూమిమీద ఉన్న భూమి పొరల్లో ఉన్న అత్యంత ఖరీదైన బంగారం నుండి ప్రసారం అయ్యే కిరణాల ద్వారా పొందగలుగుతున్నాం. కారణం! మన ఆధునిక రేస్ అబ్జార్బర్స్ భూమ్మీద ఎక్కడి నుండైనా ప్రసారం అయ్యే కిరణాలను గ్రహించగల్గే శక్తి కలవి.

మనం మానవుడిలా బంగారం కోసం ఆశపడటం లేదు. కేవలం ఆ ఖనిజం నుండి వచ్చే కిరణాల్ని మాత్రమే ఆశించాం. ఇప్పటికే మన జనాభా కోట్లను దాటింది. భూమ్మీద, భూమి పొరల్లో బంగారం నిల్వలు తగ్గి మనకు కావల్సినంత ప్రాణవాయువు సరఫరా కావడం లేదు. మనకు ఉపయోగపడుతున్న బంగారాన్ని వేరొక గ్రహానికి చేర్చడమే గాక పెరగబోతున్న మన జలపరిధిని పెరగనివ్వకుండా చేస్తున్న మానవులను దెబ్బతీయాలి. మరో వారం రోజుల్లో వారు బంగారాన్ని మనకు ఏ విధంగానూ పనికిరాని స్థాయికి ఖర్చు చేసి భూమిని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తారు. భూమి మీద ప్రజల మనుగడను కాపాడుకోవడానికని చేసే ప్రయత్నంలో మనం నశించబోతున్నాం. ఈ పరిస్థితి నుండి మనల్ని మనం కాపాడుకోవడానికి మన సైంటిస్టులు నిరంతరం శ్రమించి ఈ వాహనాన్ని తయారుచేశారు'' అంటూ దాన్ని చూపించాడు అధ్యక్షుడు.

పెద్దసైజు తిమింగలం ఆకారంలో ఉందా వాహనం.

"నీటిని దాటి భూమిని దాటి గగనతలంలో ప్రవేశించి గ్రహాంతరయానం చేయగలిగే శక్తి కలది. మానవుల వాహనం కంటే ఏడు రెట్లు వేగంతో ప్రయాణిస్తుంది. సరిగ్గా 24 గంటల్లో మన సైంటిస్టులు ప్రయాణం అవుతున్నారు. మానవ సైంటిస్టులు ఇప్పుడు స్పేస్‌సిటీలో జలక్రీడలాడుతున్నారు చూడండి'' అంటూనే గ్లాస్‌మీద దృశ్యాన్ని చూపించాడు అధ్యక్షుడు సోలియోన్యూట్రో.

"వారి కంటే ముందుగా అంగారకను చేరి ఎ.జి.జి.ఆర్.కోసం శుద్ధి చేసిన గోల్డ్ ఫాయిల్స్‌ని వీలైతే ఆ సైంటిస్టులను కూడా మనం త్రిముఖ వాహనంలో ఇక్కడికి తీసుకురావాలి. ఆ బంగారాన్ని తిరిగి భూమిలో మానవునికి అందని అగాథపు పొరల్లో మనకు ఉపయోగపడే విధంగా నిక్షిప్తం చేయాలి''

ఓ సభ్యుడు అడిగాడు. "ఆ బంగారాన్ని మనతో పాటు ఉంచుకోవచ్చుగా'' అని.

"అధ్యక్షుడు నవ్వి సూర్యునితో అవసరం ఉందని మానవులు సూర్యున్ని తెచ్చుకుంటారా!'' అన్నాడు.

"మనం సముద్ర ఉపరితలానికి 5000 అడుగుల లోపల ఉండగానే సూర్యకిరణాల ఉనికికి మరణిస్తాం కదా. మరి గ్రహాంతర యానం ఎలా చేస్తాం'' అడిగాడు మరో సభ్యుడు.

"గుడ్ క్వశ్చన్'' అంటూ చెప్పాడు అధ్యక్షుడు.

***

ప్రశాంతంగా నిద్రిస్తున్న ప్రియాంక అశ్వద్ధామని చూసి "ఓహ్ అశ్వద్ధామా ఏమిటి? ఏమయింది?" అందామె.

జుట్టు చెదిరిపోయి ముఖమంతా స్వేదంతో నిండిపోయి ఉంది. అతని కళ్లల్లో భయం...వేగంగా ఊపిరి తీస్తున్న శబ్దం. అతని భుజంమీద చెయ్యి వేసి దగ్గరగా తీసుకుని హృదయానికి హత్తుకుని చెప్పింది.

"ప్లీజ్ రిలాక్స్ అశ్వద్ధామ...రిలాక్స్" అంది.

అప్పుడే ఈ లోకంలోకి వచ్చిన వాడిలా తల విదిలించి "ఓహ్ ప్రియాంకా అతి భయంకరమైన కల...అది ఓహ్!" అన్నాడు.

ఓ బాటిల్‌లోని ద్రవాన్ని బంగారు గ్లాసులో పోసి స్ట్రా వేసి అతని నోటికి అందించింది. సగం పీల్చిన తరువాత మామూలు మనిషయ్యాడు అశ్వద్ధామ.

"అశ్వద్ధామ ఏం జరిగిందో వివరంగా చెప్పు" అంది

చెప్పాడు.

"ఓహ్! జలాంతరవాసులు బావుంది భయంకర జానపదకథలా ఊహకే అందని అసలూహించలేని విచిత్రమైన కల" అంది ప్రియాంక.

కల అని సరిపెట్టుకున్నారు. కానీ! అది భవిష్యత్ సూచన అని వారికి తెలియదు.

జల అంతర్భాగంలో ఏదో జరగబోతోంది. తరచూ వచ్చే ఈ భూకంపాలకు కూడా కారణం అదే. అది ఇప్పుడే మానవజాతికి తెలియకపోవచ్చు..

***

చీకటిలో పరిగెడుతున్న భార్గవ్ ఠక్కున ఆగిపోయాడు.

'యస్! మాధవీప్రియ సిగ్నల్ ఇచ్చింది.

ఎందుకు? ఆమె అపాయంలో ఉందా? నన్ను రమ్మని పిలుస్తోందా?

ఖాన్ బహద్దూర్ మోసం చేశాడా? పాప అక్కడే ఉండి ఉంటుందా? ఏ స్థితిలో?'

వెనక్కు తిరిగాడు భార్గవ్. వచ్చిన దారినే వేగంగా పరిగెడుతున్నాడు.

యస్ ఇటువైపే వెళ్లాలి అనుకుంటూ మధ్యమధ్యలో దారిని గుర్తు చేసుకుంటూ పరిగెడుతున్నాడు.

తాను తిరిగి చేరవలసిన ప్రదేశానికి దగ్గరగా వచ్చేశాడు. గుడారాలు కనిపిస్తున్నాయి. అస్పష్టంగా...మిణుకుమిణుకుమంటూ చిన్నచుక్కలా వెలుగు కూడా కనిపించింది. ఒక్క క్షణం ఆగాడు.

అప్పుడు వచ్చింది అనుమానం. ఇదంతా ఖాన్‌బహద్దూర్ కుట్ర కాదుక దా! మాధవీప్రియ నుండి పరికరం స్వాధీనం చేసుకుని తన్ను పిలిచాడా!

చీకటిలో శబ్దం లేకుండా మెల్లగా కదులుతున్నాడు. ఏ విధమైన శబ్దం లేదు. కనీసం ఉచ్ఛ్వాశ, నిశ్వాసల శబ్దం కూడా.

చిక్కని చీకటిలో ఖాన్ బహద్దూర్ పొంచి ఉన్నాడా? పాపని, మాధవిని తీసుకెళ్లిపోయాడా? ఎన్నో అనుమానాలు మనస్సును తొలిచేస్తున్నాయి.

మెటల్ బాంబ్ ఉపయోగించి శత్రువుని బాధపెడితే! ఎంత పొరపాటు...తన వాళ్లిద్దరు అక్కడే ఉండి ఉంటే! మాడిమసైపోరూ బాంబ్ ఉపయోగించే ఆలోచనను పక్కకు నెట్టి మెల్లిగా కదిలాడు.

కాలికి ఏదో మెత్తగా తగిలింది. ఎడారి విష సర్పమా. చటుక్కున కాలు పక్కకు తీసి పిస్టల్ గురిపెట్టి కాల్చబోయి ఆఖరిక్షణంలో ఆగిపోయాడు. తల చిన్నతల నరికి విసిరిపారేసినట్లుగా ఉంది. ఇసుకలో కూరుకుపోయి పక్కకు ఒరిగిపోయి ఉంది.

భార్గవ్ కళ్లల్లోంచి రక్తం చిమ్మింది. చటుక్కున వంగి చూశాడు. పాప. పీకల వరకూ ఇసుకలో కూరుకుపోయి ఉంది. ఇసుక తవ్వి పాపను భుజం మీద వేసుకున్నాడు. శరీరం వేడిగా కాలిపోతోంది. బలంగా ఊపిరి పీలుస్తోంది. వెక్కి వెక్కి ఎంతగానో ఏడ్చినట్లు బుగ్గల మీద ఎండిపోయిన కన్నీటి చారలు గరుకుగా తగులుతున్నాయి. గుడారం ముందు భాగంలో నిలబడి లోపలికి చూశాడు. ఎవరూ లేరు.

ఖాన్ బహదూర్ మాధవీప్రియను తీసుకెళ్లిపోయాడా!?

పాపని గుడారం లోపల పడుకోబెట్టి నడుం చుట్టూ ఉన్న ఓ సన్నటి పొడవాటి బేగ్ ఓపెన్ చేశాడు. రెండు ఇంజెక్షన్స్ బయటకు తీసి పాపకి చేశాడు. పల్స్ చూశాడు. ప్రమాదం ఏమీ లేదు. గుడారం వెనుకభాగంలో ఏదో...కదలిక...అస్పష్టంగా చెవులను తాకింది. పిస్టల్ పొజిషన్‌లో ఉంచుకుని పాపని భుజానికి ఎత్తుకుని చటుక్కున గుడారం వెనుకభాగానికి చేరాడు. పిస్టల్ గురిపెట్టి కళ్లు చిట్లించి చూశాడు.

చీకట్లో...పల్లంలోకి దొర్లిపోతున్న ఆకారం కనిపించింది. ఇనుప సంకెళ్ల ధ్వని అది

అవును మాధవీప్రియే చంపేశాడా? ఆమెకు దగ్గరగా పరుగెత్తాడు. ముక్కు దగ్గ వేలుంచాడు. ఊపిరి పీలుస్తున్నట్టు తెలుస్తుంది. కాళ్లు, చేతులు, మెడ గొలుసులత బంధించబడి ఉంది. ఆమెను భుజానికి ఎత్తుకున్నాడు. ఆమె తొడల దగ్గర కారి వెచ్చటి రక్తం అతని చేతులను తడిపేస్తోంది. ఆమెను హింసించాడా? ఖాన్ బహద్దూ ఏమై ఉంటాడు? అంతలో...హెలికాప్టర్ పైకి ఎగురుతున్న శబ్దం వినిపించింది. అం ఖాన్ బహద్దూర్ ఇప్పటివరకు ఇక్కడే ఉన్నాడా? ఎందుకు? బాంబింగ్ చే ప్రయత్నం ఏదైనా చేస్తాడా? ఆలోచిస్తూనే మాధవీప్రియను తీసుకువచ్చి గుడారం పడుకోబెట్టి గాయాలకు ఫస్ట్ ఎయిడ్ చేసి ఇంజక్షన్ కూడా చేశాడు. సిరెంజ్ ద్రవం ఆమె రక్తంలోకి ప్రవేశించిన మరుక్షణం కళ్లు తెరిచింది. ఆమె కూడా వెళ్తున్న హెలికాప్టర్ శబ్దాన్ని విని పైకి చూస్తూ నవ్వింది.

తెరలుతెరలుగా నవ్వింది.

ఆశ్చర్యంగా ఆమెను చూస్తూ "ఏమైంది మాధవీ చెప్పు ప్లీజ్ నవ్వకు" అన్నా

నా తొడ చీల్చి హిమసమీరను నేనేని నిర్ధారణ చేసుకున్నాడు. బాగానే ఉ హిమసమీర తొడలో ఖాన్ బహద్దూర్ అమర్చిన క్యాప్సుల్ లాంటిదే నా తొడలో అమర్చారు మన డాక్టర్స్. కానీ అది మినీ టైంబాంబ్. ఆ ప్లేస్ నుండి తొలగించిన 2 నిమిషాల్లో పేలిపోతోంది. వాడు దాన్ని జేబులో వేసుకున్నాడు. తను మృత్యువ జేబులో దాచుకుని పైకి ఎగిరిపోతున్నాడు. అంటుండగానే దూరంగా ఎగురుతు హెలికాప్టర్‌లో పేలిన విస్ఫోటనం వినిపించింది. మండుతున్న హెలికాప్టర్ శకలా ఎడారి ప్రాంతంలో చిందరవందరగా పడుతూ కనిపించాయి. ఖాన్ బహద్దూర్ ముగిసిపోయింది అంది మాధవీప్రియ.

***

"అశ్వద్ధామా!"

"ఊ"

"ఇక్కడే ఉండూ ప్లీజ్..."

"ఉండాలనే ఉంది...కానీ!"

"చెప్పు అశ్వద్ధామా ఏమిటి?"

మౌనంగా...నిశ్శబ్దంగా...ఉండిపోయాడు. ఏదో తెలియని అలసట. అత ఎంతో శక్తి కోల్పోయినట్లుగా అనుభూతి అతని శక్తిని ఎవరో అదృశ్యంగా తోడేట్లుగా ఉంది. ప్రియాంకను చూడగానే చాలా రిలీఫ్ అనిపించింది.

ఆమెతో చాలా ఫ్రీగా గడపాలని మనసు మూల ఎక్కడో ప్రపోజ్ చేస్తున్నా అపశృతి అడ్డుగా నిలుస్తోంది.

"మరీ! ఏమిటంత దీర్ఘాలోచన! దేని గురించి కలత నిద్రలోని కల గురించేనా అంది ప్రియాంక.

"మరచిపో మిత్రమా ఎక్కడో ఉన్న శత్రువు గురించిన ఆలోచనతో మ పాడుచేసుకోకు. నన్ను మరీ బాధించకు" అంది ప్రియాంక.

"సారీ!" చెప్పాడు అశ్వద్ధామ.

అతని పక్కనే మరింత దగ్గరగా జరిగి కూర్చుంది. అతని చేతిని తన చేతిలోకి తీ కుంది. మృదువుగా నిమిరింది మరో చేత్తో.

తానిక్కడికి వచ్చిన కొత్తల్లో తరచూ అమ్మ, అన్నయ్యా, భర్త రాబర్ట్ జ్ఞాపకా వచ్చేవారు. కానీ ఇప్పుడు అశ్వద్ధామ రూపం తప్ప మరో ఆలోచన రాకుండా మ స్సుని కంట్రోల్ చేసుకుంటోంది. భూమిని దాటి సుదూర తీరాలకు వచ్చినా...ఎన వింతలు చూసినా వాటన్నిటికి అతీతమైనది ప్రేమే అని మనస్సు రుజువు చేసిం కాలం దాన్ని పరిష్కరించాలి. ఎవరి ఆలోచనలు వారివి. ఒకే బెడ్ మీద పక్కపక్క కూర్చుని చేతిలో చేయి వేసుకుని దీర్ఘాలోచనలో మిగిలిన రాత్రి కూడా గడచి తెల్ల రింది. స్పేస్ సిటీలో కృత్రిమంగా ఏర్పాటు చేసుకున్న ఉదయం ఏర్పడింది.

రోబో చేసిన అనౌన్స్‌మెంట్ విని ఆలోచనల నుండి బయటపడ్డారు.

"స్నానం చేసి బ్రేక్‌ఫాస్ట్ తీసుకోకుండా మెడికల్ హాల్‌కి రండి" అని మరోసారి చెప్పింది రోబో.

"అశ్వద్ధామ! చిన్న కోరిక తీరుస్తారా!" అంది ప్రియాంక.

చెప్పు! అన్నాడు.

"కలిసి స్నానం చేద్దాం" అంది. అదేదో మామూలు విషయం అన్నట్లుగా!

"ప్రియాంకా! ఇక్కడ జరిగే ప్రతీది ప్రతి చిన్న విషయం రికార్డు అవుతుంది. ప్రతి ...శ్యాన్ని అనుక్షణం కెమేరాలు చిత్రీకరిస్తున్నాయి. మరోపక్క స్క్రీన్ మీద అనుక్షణం ...నల్ని రోబో చూస్తూనే ఉంటుంది" అన్నాడు.

నవ్వింది ప్రియాంక. "రోబో చూస్తే ఏమవుతుంది. నేను కూడా మీతో కలిసి ...నం చేస్తాను అంటుందా?"

"నువ్వు ఒప్పుకోవలసిందే!" అంటూ దగ్గరకు లాక్కుని అతని నుదుటి మీద ...బించింది.

"సారీ! ప్రియాంకా! నా మనసు అంగీకరించడం లేదు. నేను నా రూమ్‌కి వెళ...ప" అని ఆమె చేతిని ప్రేమగా స్పృశించి బయటకు అడుగులు వేశాడు.

ప్రియాంక ప్రేమగా అతన్నే చూస్తోంది.

"ఈ రోజే కాదు మరో వారం దాకా. మాకు ఏవిధమైన ఆహారం ఉండదు" అంది ...బో.

"వ్వాట్!" అన్నారందరూ.

"అవును. మీ కడుపులోని అవయవాలన్నీ క్లీన్‌గా ఉండాలి. ఆఖరికి ఎంజైమ్స్ ...డా తయారుకాకుండా ఉండటానికి ఇప్పుడు ట్రీట్‌మెంటు ప్రారంభించబడింది. ...మీ భోజనం తిరిగి భూమ్మీదే! అన్న సంగతి మరచిపోకండి"

"నిన్నే చెప్పి ఉంటే పీకలదాకా తినేవాళ్లం కదా!" అన్నాడు అశ్వద్ధామ.

రోబో నవ్వింది. అందరి బాడీలోని పదార్థాలు పూర్తిగా క్లీన్ అయినట్లు కంప్యూటర్ ...చించింది. అప్పటి వరకు బాక్సుల్లాంటి వాటిలో ఉన్న సైంటిస్టులంతా కిందకి దిగి ...చ్చి రోబో ఎదురుగా నిలబడ్డారు.

"మీరు గతంలో అండర్‌వాటర్ టెక్నాలజీ కోర్సుల్లో నేర్చుకున్న థియరీకి సంబంచిన ప్రాక్టికల్స్ ఇప్పుడు ప్రారంభం కాబోతున్నాయి"

రోబో వెనుకగా క్రమశిక్షణ కలిగిన సైనికుల్లా నడిచారు.

కాస్త దూరంలో హోవర్‌క్రాఫ్ట్ వంటి అత్యాధునిక రవాణా సాధనం వలె ఉన్న ...హనం నిలిచి ఉంది. దగ్గరగా వెళ్లిన మరుక్షణం డోర్స్ ఓపెన్ అయ్యాయి. రోబోతో ...ో అందరూ దానిలో కూర్చున్నారు.

ఇరవై నిమిషాల అనంతరం చాలా ఎత్తయిన ప్రదేశానికి చేర్చబడ్డాయి.

అక్కడ వారికి ఓ వండర్ కనిపించింది. ఏ ఆధారం లేకుండా కొన్ని గ్లోబ్స్ చాలా ...ంతో ప్రదక్షిణలు చేస్తున్నాయి. చిన్నసైజు ఏనుగుపిల్ల కూర్చుంటే సరిపోయేటంత ...ా ఉన్నాయవి. ఏడు గ్లోబులున్నాయి. కానీ ఆరు మాత్రమే తిరుగుతున్నాయి.

అంటే అశోక్ లేడని రోబో ఒక్కదానిని నిలిపివేసిందా అనుకున్నాడు అశ్వద్ధామ.

సైంటిస్టులకు వాటిని చూడగానే గుర్తుకొచ్చింది. అండర్ వాటర్ టెక్నాలజీ ...యూనివర్సిటీలో చాలాసార్లు వాటిలో కూర్చుని ఆ ద్రావణంలో మునిగి ప్రాక్టీస్ చేసిన ...షయం. యూనివర్సిటీ లాబ్స్‌లో అవి వ్రేలాడేవి కావు. కింద ఫిక్స్ చేసిన చట్రంలో ...రిగేవి. కోల్డ్ మెడికేటెడ్ వాటర్ అది.

రోబో అందించిన కాప్సుల్స్ తలా ఒకటి గొంతులో వేసుకున్నారు. వాటర్ లేకపో...శం వల్ల అతి కష్టం మీద మింగగలిగారు.

"ఈ రోజు 16 గంటలు గ్లోబులో ఉండవలసి ఉంటుంది. ఆ వాటర్ మీ బాడీ ...ోపలి ప్రదేశాల్లో ప్రవేశిస్తూ ఉంటుంది. ప్రత్యేకించి ఆక్సిజన్ మాస్క్ ఏదీ అవసరం ...దని మీకు తెలిసిందే కదా! మీరింత వరకు మహా అయితే ఐదుగంటలు ఉండగల...ం ప్రాక్టీస్ చేసి ఉంటారు. ఈరోజు 16 గంటలు ఉండాలి. రేపు 24 గంటలు ...ండాల్సి ఉంటుంది. తరువాత ఒకరోజు రెస్ట్. తరువాత రెండు రోజులు అంటే 48 ...టలు కంటిన్యూగా అందులో ఉండిపోవాల్సి ఉంటుంది. అతి ముఖ్యమైనది ఈ ...ట్టం. ఇదే మీ చావుబ్రతుకులను నిర్దేశిస్తుంది" అంటూ ముగించింది రోబో.

అర్థం కానట్లు చూస్తున్న ప్రియాంక వైపు తిరిగి చెప్పాడు అశ్వద్ధామ. "అంగారక లాబ్‌కి వెళ్లిన తరువాత గతంలో అక్కడ ఉన్న బాచ్‌కి కల్పించిన ఫెసిలిటీస్ మనకు ఉండవు. ఎందుకంటే ఆ గ్రహం మీద ఓపెన్ ఎయిర్‌లో ఎ.జి.జి.ఆర్. ఆపరేట్ చేయాల్సి ఉంటుంది" అని

"ఇప్పటివరకూ అంగారక గ్రహం మీద ఉన్న వారందరూ లాబ్స్‌లోనే గడిపారు. మనకు అటువంటి అవకాశం లేదా?" అంది ప్రియాంక.

"అవును ప్రియాంకా అంతేకాదు. ఈ రోజు నుండి మనం ఈ గ్లోబ్ వాటర్‌లో బందీలుగా ఉన్నట్లే" అన్నాడు అశ్వద్ధామ.

"అంటే ఈ క్షణం నుండి తిరిగి భూమిని చేరే వరకూ ఎవరికి వారే. గ్లోబుల్లో బందీలుగా ఓహ్" అంది ప్రియాంక.

ఎర్రని ద్రవం శరీరాల్లోని అన్ని రంధ్రాల్లోకి చొచ్చుకుని పోయిందని గ్రహించాడు అశ్వద్ధామ. గమ్మత్తుగా ఊపిరి సమస్య లేకుండా హృదయస్పందన జరుగుతుంది. ప్రియాంక లాబ్‌లో బెడ్‌మీద పడుకుని ఉంది. దాదాపు మూడు బాటిల్స్ బ్లడ్ ఎక్కించింది రోబో. మిగిలిన వారి పరిస్థితి కూడా అలా ఉంది. 16 గంటలు గ్లోబ్‌లో ఉండి కూడా అశ్వద్ధామలో తగ్గిన శక్తిని చూసి రోబో మొట్టమొదటిసారిగా ఆశ్చర్యపోయింది.

"ఈ ప్రయోగశాలలో ఈ పరిస్థితికి...ఇలా నిలబడగలిగిన ధీరుడువి నువ్వే మిస్టర్ అశ్వద్ధామ. యువర్ లైఫ్ ఈజ్ నాట్ డేంజర్, డెఫినెట్లీ యు విల్ సీ ద ఎర్త్, ఆఫ్టర్ కంప్లీషన్ ఆఫ్ డిస్పరేషన్" అంటూ అభినందించింది రోబో.

ప్రియాంక కళ్లు తెరచింది. ఆమె తల నిమురుతున్న అశ్వద్ధామను చూసి నవ్వింది. ఆ నవ్వుకి అర్థం ఏమిటో గ్రహించాడు అశ్వద్ధామ.

***

"ఈ రోజు మీకు కొన్ని దృశ్యాలు చూపిస్తాను నోట్స్ ప్రిపేర్ చేసుకోండి. ఉపయోగపడవచ్చు" అంది రోబో.

సైంటిస్టులంతా చుట్టూ పెద్ద పెద్ద స్క్రీన్స్ ఉన్న హాల్‌లోకి ప్రవేశించి చైర్స్‌లో కూర్చున్నారు. ప్రియాంక మొఖంలో నవ్వు మాయమైంది. ఎందుకో సీరియస్‌గా ఉంటుంది. కారణం తెలీదు. అలకా! కోపమా! ఆమె అలా ఉండటంతో అశ్వద్ధామ చాలా అనీజీగా ఫీల్ అయ్యాడు. ఏపని చేయబుద్ధి కావడం లేదు. కానీ ఆమెను నవ్వించడానికి కూడా అతనే ప్రయత్నం చేయలేదు.

అతని ఆలోచనలకు అంతరాయం కల్గిస్తూ స్క్రీన్ మీద దృశ్యాలతో పాటు డాక్టర్ వేదవ్యాస్ ఐ.ఎ.ఎస్.కంఠం గంభీరంగా వినిపించింది.

అశ్వద్ధామ నోట్స్ ప్రిపేర్ చేసుకోవడం కోసం తన కంప్యూటర్ ఉపయోగిస్తున్నాడు.

***

భూగర్భ శాస్త్రజ్ఞులు, వాతావరణ శాస్త్రజ్ఞులు, అంతరిక్ష శాస్త్రజ్ఞులు చేసిన ఆధునిక సైన్సు పరిశోధనకు సంబంధించిన దృశ్యాలను చూపిస్తూ ఎన్నో ఆశ్చర్యకరమైన విషయాలు సైంటిస్టులకు చెబుతోంది రోబో.

"భూమి నుండి కాకుండా బయట స్టేజ్ నుండి సూర్యుడు, మిగతా గ్రహాల ఆకర్షణ శక్తికి మించిన శక్తిని భూమి మీదకు ఆపోజిట్ డైరెక్షన్‌లో ప్రయోగించగలిగితే టోటల్ ఫోర్స్ బేలన్స్ అయి ముప్పు తప్పడానికి అవకాశం ఉంది. ఈ పరిణామం సంభవించిన 60 సెకన్లలో సరిచేయడం జరిగిపోవాలి. 60 సెకన్ల కాలంలో మనం ఉపయోగించే శక్తిని భూమధ్యరేఖ మీదికి ప్రయోగిస్తూ ఈ మార్పుని బేలెన్స్ చేయాలి. రేస్ యాంగిల్ చేంజ్ అవ్వకుండా క్షణక్షణం బ్యాలెన్స్ చేసుకోవాలి. అరవై సెకన్లు దాటిన మరుక్షణం మనం ఎంచుకున్న స్టేజ్ పొజిషన్ కూడా మారిపోయే అవకాశం ఉంది. అందువల్ల మన ఆపరేషన్‌కు కావల్సిన యాంగిల్, డిస్టెన్స్‌లలో మార్పు రావడం సంభవిస్తుంది. అప్పుడు టార్గెట్ మిస్ అయితే మన ద్వారానే మనం ఉపయోగించే ఫోర్స్‌రివర్స్ అయి భూమి తిరుగుడును గల్లంతు చేస్తుంది. టైం, పొజిషన్ ఈ రెండు ఫ్యాక్టర్స్ మీద మనం కాన్సన్‌ట్రేట్ చేయా."

"సూర్యాకర్షణ శక్తిని ఎదుర్కొనగలిగే శక్తి ఏమిటి?" అడిగింది ప్రియాంక."మనకున్న సైన్స్ అండ్ టెక్నాలజీ నాలెడ్జ్‌తో ఒక థియరీ తయారుచేయగలిగారు మన

సైంటిస్టులు. అఫ్‌కోర్స్! ప్రాక్టికల్‌గా అది సాధ్యమో కాదో ఎవరికీ తెలియదు. కానీ అదే ఏకైక మార్గం. దాని ద్వారా మనం ఆకర్షణ శక్తిని మించిన శక్తిని సృష్టించగలుగుతాం" చెప్పింది రోబో.

"అదేమిటి?" అడిగింది ప్రియాంక.

"మీకు ఫిజిక్స్‌లో తెలిసే ఉంటుంది. అదే న్యూట్రాన్ పవర్. ఏదో ఒక మెథడ్‌లో న్యూట్రాన్స్‌ని బాంబార్డ్ (పరమాణువులను వత్తిడికి గురి చేయగలిగితే) దాని నుండి వచ్చే ఎనర్జీ మనకు ఉపయోగపడుతుంది. మనకున్న యురేనియం, రేడియం, కోబాల్ట్, గోల్డ్...ఇదినాలుగు హెవీ వెయిట్ ఎలిమెంట్స్, తక్కువ ఇన్‌పుట్ శక్తితో వాటిని ఫిజన్ చేయగలం. అందులో ఉన్న న్యూట్రాన్స్‌ని తెలిగ్గా బయటకు తీసి యాక్సిలరేట్ చేయగలం. మన సైంటిస్టుల ఉమ్మడి నిర్ణయం గోల్డ్ మీదే ఉంచారు.

"అందుకు గల కారణాలు...?" అడిగింది ప్రియాంక.

"సైంటిస్టులు చేయవలసిన ఎక్స్‌పెరిమెంట్స్‌కు చాలా రీసెర్చ్ అవసరం. చాలా మంది సైంటిస్టులు చాలా సమయం ప్రయోగాల దగ్గర వినియోగించవలసి ఉంటుంది. యురేనియం, రేడియం, కోబాల్ట్. ఈ మూడు ఎలిమెంట్స్ రేడియో ధార్మిక శక్తిగల లోహం అవడం వల్ల వాటి ద్వారా ఉత్పన్నమయ్యే రేడియేషన్స్ (ఆల్ఫా, బీటా, గామా, ఎక్స్‌రేస్) లైఫ్‌కి చాలా ప్రమాదం. రేడియో ధార్మికత కానిది మనకు మిగిలినది గోల్డ్ ఒక్కటే" చెప్పింది రోబో.

"24 కోట్ల టన్నుల గోల్డ్... సెకనుకి 40 లక్షల టన్నుల ద్రవ్యరాశి శక్తిగా మారు తుంది. మనకు కావల్సిన శక్తి కాలం 60 సెకన్లు. అంటే మనకు 24 కోట్ల టన్నుల ద్రవ్య రాశి సరిపోతుంది" అన్నాడు అశ్వద్ధామ.

"అవును అది నిజమే"

"24 కోట్ల టన్నుల గోల్డ్ స్పేస్‌లోకి తీసుకుపోవటం వలన మన భూమి ద్రవ్యరా శిలో మార్పు సంభవించదా?" అడిగింది ప్రియాంక.

"యస్...తగ్గుతుంది. అందువలనే మనం ఉపయోగించిన ఫోర్స్‌తో మనం ధృవాల గల్లంతు ఆపగలుగుతాం. ద్రవ్యరాశి తగ్గడం మనకు అడ్వాంటేజీ. ఆల్ మోస్ట్ భూమి 30 శాతం ద్రవ్యరాశిని కోల్పోతుంది. అలా కోల్పోవడం వల్ల ఇప్పుడు మనం ఉపయోగించిన ఫోలర్స్ భూమిని 90 డిగ్రీలకు తిరగకుండా అడ్డుకుంటుంది. పొజి షన్ మారకుండా చేయగలుగుతుంది. ద్రవ్యరాశి తగ్గి ఉండకపోతే మనం ఉపయో గించే మెటీరియల్ సరిపోదు. సరిపడా ఫోర్స్ కావాలంటే భూమి ద్రవ్యరాశిలో 90 శాతం బరువుగల ద్రవ్యరాశిని శక్తిగా కన్వర్ట్ చేయవలసి ఉంటుంది. అలా అయితే మనకు భూమి మిగలదు. ఈ భూమి ద్రవ్యరాశి తగ్గడం వలన కూడా చాలా సమ స్యల్ని మనం ఎదుర్కొనవలసి వస్తుంది" అంటూ ముగించింది రోబో.

***

సైంటిస్టులు భూమిని చేరుకున్నా లేకపోయినా వారి ఫోటోగ్రాఫ్స్, చివరి సందే శాలు పొందుపరచిన బాక్స్ రాకెట్‌తో భూమిమీదకు పంపడానికి ఎరేంజ్‌మెంట్స్ కూడా జరిగిపోయాయి.

***

అంగారక రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కి ప్రయాణం అవ్వడానికి ముందు ప్రియాంక తన మౌనానికి సమాధానం చెప్పింది.

"అశ్వద్ధామ నా ఆలోచనల నుండి నిన్ను తప్పించాలని ప్రయత్నించాను"

"ఫలించిందా!" అడిగాడు అశ్వద్ధామ ఎగ్జైటింగ్‌గా.

"ఫలించింది. దాని పర్యవసానం ఏమిటో తెలుసా! అంటూ గులాబి రంగు పెదవు లను అతని బుగ్గలకు తాకిస్తూ చెవిలో చెప్పింది. భారరహిత స్థితిలో...నీతో శృంగారం చేయాలని తిరిగి భూమికి చేరకుండా నీతో కలిసి అదే స్థితిలో ఉండిపోవాలని"

అశ్వద్ధామ హృదయంలో ఆమె పూర్తిగా నిండిపోయింది. ప్రియాంకకు దూరంగా ఉండాలని ప్రయత్నించడం ఫూలిష్‌నెస్ అనుకున్నాడు అయినా తాను మొండిత నంగా ప్రవర్తించి ఆమెను మరింత బాధపెట్టడం ఎంత పొరపాటో అర్థం అయింది.

ఈ రోజు రాత్రితో ఈ స్పేస్‌సిటీ మీద హక్కుని, ఆనందాన్ని అందమైన నిద్రని కోల్పోతున్నాడు. ప్రియాంక కోరిక తీర్చాలని గాఢంగా అనిపిస్తోంది. సెక్స్ ఆలోచ నలు చేయడం వలన కలిగే దుష్ఫలితాలేమిటో గతంలో బోర్డర్ హెచ్చరించి ఉన్నాడు. అందుకే అతను చాలావరకూ ప్రియాంక అందమైన వంపులకి దూరంగా ఉంటూ వచ్చాడు. ఏమైనా మరణించబోతున్న వారికి శృంగారంలో పరాకాష్ఠకు చేరుకోవాలని అనుకోవడం తప్పుకాదేమో. అశ్వద్ధామ ఆలోచనల నుండి తేరుకొనక ముందే అతని పెదవులకు వెచ్చని స్పర్శ. ప్రియాంక ఎర్రని అందమైన పెదవులు అతని పెదవుల్ని తాకాయి. తరువాత ఆమె నాలుక అతని మెడమీద గిలిగింతలు పెట్టింది. ఆమె నున్న వీపు మీద అతని చేతులు నాట్యం చేస్తున్నాయి. అతని ఛాతికి ఆమె ఛాతిని హ కుంటూ ఆమె చెవిలో ఏదో గుస గుసగా చెప్పాడు.

ఆమె పెదవులతో...అతని పెదవుల్ని ప్రెస్ చేస్తూ గాఢంగా చుంబిస్తూ రకరకా రుచులు ఆస్వాదిస్తున్నారు. తామిద్దరూ ఎన్నటికీ విడిపోకుండా ఒక్కటిగా మిగిలి వాలన్న తపన ఎక్కువైంది. చెవి వెనుక భాగాన్ని స్పృశిస్తున్న అశ్వద్ధామ మెల్లగా ఆ చెంపల పై భాగంలో కన్నుల చివరి భాగంలో గాఢంగా చుంబించాడు. ఆమె వె మీద ముద్దుల ముద్రలు వత్తుగా వేశాడు.

ఆమె గుసగుసగా ఏదో చెబుతోంది. అది అతనికి అర్థమవుతుందో లేదో కా ఆమె గుసగుసలకు అతనిలో మరింత వేడి పుట్టినట్లు రగిలిపోతున్నాడు.

'ఈ దృశ్యం రోబో స్క్రీన్‌లో చూస్తూ ఉండి ఉంటుంది' అనుకుంది ప్రియాం 'రికార్డ్ కాకుండా చేస్తే బాగుండును' అనుకుంది మనసులో.

"మిస్టర్ అశ్వద్ధామ మిస్ ప్రియాంకా!" రోబో పిలుపు. సన్నగా అలారం లాం ధ్వని.

పక్కపక్కనే కూర్చుని ఎవరి ఆలోచనలో వాళ్లున్న ప్రేమికులిద్దరూ ఉలిక్కిప కళ్లు తెరిచారు. ప్రియాంక బెడ్‌మీద కూర్చుని ఉంది. ఎదురుగా చైర్‌లో అశ్వద్ధా ప్రియాంక చేతిలో నలిగిపోయి ఉన్న ఫైల్ తాలూకు కాగితాలు. 'అంటే తామిద్ద శృంగారం కేవలం ఊహ మాత్రమేనా అయినా ఎంతో అనుభూతి ఎంతో ఆనం అనుభవించాం' అనుకున్నారు.

అశ్వద్ధామ ముఖంవైపు చూడటానికి కాస్త సిగ్గుపడింది ప్రియాంక. ఆమె ము లోకి చూడటానికి మరింత సిగ్గనిపించింది అశ్వద్ధామకు.

ఆమె గురించి అలా ఊహించుకున్నందుకు మనసులోనే క్షమాపణలు చెప్పు న్నాడు. ఆమె మాత్రం అది ఊహైనా ఎంత బాగుందన్న తృప్తితో అలా ఉండి యింది. మరోసారి రోబో పిలుపు వినిపించింది. "గంటలో మనం స్పేస్‌షిప్‌లోకి ప్ర శించబోతున్నాం" అని హెచ్చరించింది.

"మరో గంటలో...మనం ప్రమాదకరమైన ప్లేస్‌కి వెళ్లబోతున్నాం" అం ప్రియాంక.

"ప్రమాదం అంచునే సర్వమానవాళి ఉంది" అన్నాడు అశ్వద్ధామ.

"నేను చెప్పేది మన గురించే అశ్వద్ధామ" అంది.

మరో పది నిమిషాల తరువాత... డ్రెస్ చేసుకుని బయటకు వచ్చారిద్దరూ.

సిద్ధంగా ఉన్న వాహనంలోకి ఎక్కి స్పేస్ దగ్గరకు చేరారు.

అప్పటికే తమ కోసం ఎదురుచూస్తున్న సైంటిస్టులతో కలసి స్పేస్‌షిప్‌లోకి ప్ర శించారు.

***

"రోబో మన స్పేస్‌షిప్ అడుగుభాగాన షిఫ్ట్ చానెల్స్‌లో పగుళ్లు ఏర్పడ్డాయి గుర్తుందా. నువ్వప్పుడు రిపేర్ కూడా చేశావు. మరిప్పుడు మనం వెళ్లబోయేది అంగా రక గ్రహానికి అంటే ఇక్కడి నుండి దాదాపు 260 లక్షల కి.మీ. దూరం ఉంటుంది దెబ్బతిన్న వాహనంలో ప్రయాణించడం శ్రేయస్కరమా? అంగారక గ్రహానికి చేరగ లమా?" అన్నాడు అశ్వద్ధామ.

"మిస్టర్ అశ్వద్ధామా!

మనం ప్రయాణం చేసేది మరో అత్యాధునికమైన స్పేస్‌షిప్‌లో. మనం భూ మీద నుండి ఇక్కడికి వచ్చిన స్పేస్‌షిప్ బాగుచేయబడింది కూడా. ఇప్పుడు మన ప్రయాణం చేస్తున్న షిప్‌లో రాత్రే మన సైంటిస్టులు అంగారక గ్రహం నుండి ఇక్కడ

వచ్చారు. గగని స్పేస్‌షిప్‌లో వాళ్లు తిరిగి భూమి మీదకు ప్రయాణం అయి కూడా ఆరుగంటలు దాటింది. మనం అంగారకను చేరుకోకముందే వారు భూమిని చేరబోతున్నారు''

"ఇదంతా మాకు తెలియకుండానే జరిగిపోయింది రోబో'

అంగారక గ్రహం మీద ఎ.జి.జి.ఆర్. అసెంబిల్ చేసిన సైంటిస్టులను తాను చూడలేకపోయానన్న బాధ కొద్దీ అడిగాడు అశ్వద్ధామ.

సమాధానం చెప్పలేదు రోబో.

"మాకెందుకు తెలియజేయలేదు. వాళ్లు వెళ్లిపోతున్నారని?'' ప్రియాంక కూడా అడిగింది.

"మిస్టర్ అశ్వద్ధామ సైంటిస్టు సంజయ్‌ని నువ్వు చూసే ఉంటావు. వాళ్లు కూడా ౦రికొన్ని గంటలు అక్కడో, ఇక్కడో ఉండిపోతే సంజయ్ లా వృద్ధులుగా మారిపో ౦రు''

"ఏంటీ?'' అన్నాడు అశ్వద్ధామ.

"ఔను'' అంటూ రోబో అందించిన కొన్ని చిత్రాలను ఎ.జి.జి.ఆర్. ఆపరేటింగ్‌కి ౦ంబంధించిన నోట్స్‌ని అందుకున్నాడు.

"పురాతన గ్రంథాల్లో రాసి ఉందట. ఓ ఉల్క ప్రచండంగా చెలరేగి పంచ భూతా ౦ను కల్లోలం సృష్టించిందని, ఈ ఉల్కని నాశనం చేసి భూమికి ప్రశాంతతను తీసుకువచ్చింది కార్తికేయుడు అనబడే కుగ్రహం లేక అంగారక గ్రహం అట. అది నిజమా!'' ప్రశ్నించింది ప్రియాంక.

"అప్పటి వాళ్లకు తెలిసిన అంతరిక్ష రహస్యం అది'' అంది రోబో.

అంగారక గ్రహం భూమికి సుమారు 560 లక్షల కిలో ౦టర్ల దూరంలో ఉంది. గ్రహం అప్పుడప్పుడు మాత్రమే ౦ూమి మీద నుండి కనబడుతుంది. ఎరుపు, నారింజ ౦ంగుతో కనిపిస్తుంది.

అంగారక గ్రహం వాతావరణంలో 95 శాతము కార్బ ౦డైయాక్సైడ్, 0.3శాతం ఆక్సిజన్, 2 శాతము ఆర్గాన్, .3 శాతం నత్రజని, కొంచెం నీటి ఆవిరి ఉంది. ఇక్కడ ౦కనుకి 150 కి.మీ వేగంతో గాలులు వీస్తాయి.

★★★

మార్స్ వాతావరణంలోకి స్పేస్‌షిప్ ప్రవేశించింది.

ప్రపంచానికి ప్రమాదం తప్పింది అన్న కల నిజం ౦యడానికి సిద్ధంగా ఉంది. అతి పెద్ద సైజు సర్కస్ గుడా ౦లు వేయి కలిపినంతటి మెటల్ గుడారం. దానికున్న ౦యి తలుపులు ఒక్కసారిగా తెరచుకున్నాయి. వారికి ౦్వాగతం పలుకుతున్నట్లుగా.

వేయి రేకలు విచ్చుకున్న అతిపెద్ద కమలం ఆకా ౦ంలో ఉందది.

ఆకాశంలోకి తెరచుకున్న తలుపుల మధ్య వెయ్యి బోఫోర్స్ శతఘ్నులు ఒక్కసారిగా ఎక్కుపెట్టినట్లున్న పెద్ద పెద్ద గొట్టాలు బంగారు రంగుతో మెరిసిపోతూ కనిపిం౦ాయి. అవి ఒకదానికి మరొకటి అనుసంధానం చేసి ఉన్నాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఆ గొట్టాలు బేస్ ఎక్కడా కనిపించడం లేదు. వేయి తలుపుల మధ్య భాగంలో గాలిలో తేలుతున్నట్లుగా ఉన్నాయి.

ఊహకే అందని ఆశ్చర్యంలా ఉందది.

దాని టార్గెట్‌ని వృత్తాకారంలో ఏ పక్కకైనా తిప్పుకునే ౦ధంగా అమర్చి ఉంది. వాటి చుట్టూ ఉన్న మెటల్ రక్షణ వచాలు జేగురు రంగు కిరణాలను ప్రసారం చేస్తు ౦్నాయి. చాలా దూరం నుండి స్పేస్‌షిప్‌లో ఉన్న స్క్రీన్ మీద కనిపిస్తున్న ఈ దృశ్యాన్ని చూస్తున్నారు రోబో, ప్రియాంక, అశ్వద్ధామ తదితరులు.

అత్యంత పెద్దదైన ఈ మిషనరీకి వెనుకభాగంలో టర్బైన్స్ అడుగుభాగంలో ఉండే చక్రం మాదిరి మెటల్ హాండిల్ ఉంది.

దానిమీద ఎ.జి.జి.ఆర్. అన్న గోల్డ్ లెటర్స్ చెక్కిన బంగారు రంగు బటన్స్‌లా కనిపిస్తున్నాయి. బటన్స్ కింద భాగంలో బంగారం, వెండి కలసిన రంగులో కన్ను మాదిరి మరో బటన్ అమర్చబడి ఉంది. హాండిల్‌కి కాస్త పక్కగా ఏ ఆధారం లేకుండా తిరుగుతున్న మెటల్ గ్లోబ్ ఉంది. దానిలో ఓ మనిషి కూర్చోవచ్చు. ఆ గ్లోబు శరవేగంతో తిరుగుతోంది. దానిలో ఎర్రని ద్రవం పొగలు కక్కుతున్నట్లుగా ఉంది.

"మిస్టర్ అశ్వద్ధామ అదే నీ ప్లేస్'' చెప్పింది రోబో గ్లోబుని చూపిస్తూ.

ఎ.జి.జి.ఆర్.మిషనరీకి కాస్త దూరంలో అమర్చి ఉన్న స్విచ్ బోర్డ్‌ని చూపిస్తూ "అదే నీ ప్లేస్ ప్రియాంకా''అంది రోబో.

మరో పక్కగా అమర్చిన అర్ధచంద్రాకారపు లిక్విడ్ చాంబర్ చూపిస్తూ "ఇది మీ ప్లేస్. మీరు నలుగురు టార్గెట్‌ని గురితప్పకుండా చూడాలి'' చెప్పింది రోబో.

"ఎ.జి.జి.ఆర్. టార్గెట్ ఎప్పుడూ భూమధ్యరేఖ మీదుగా ఉండేటట్లు సరిచూసుకోవాలి'' అంతేగా అన్నారు నలుగురు సైంటిస్టులు.

'ఎస్! సెకన్లో వెయ్యో వంతు కూడా తేడా రాకుండా మీ నలుగురు ఎనిమిది కళ్లతో సునిశితంగా వీక్షిస్తూ ఆపరేట్ చేయాలి'' చెప్పింది రోబో.

భూమికి మధ్య భాగంలో భూమధ్యరేఖ వద్ద ఏర్పాటు చేసిన కొన్ని మైళ్ల వ్యాసార్థం కలిగినటువంటి భూ అయస్కాంత పరిధికి మధ్య భాగంలో మాత్రమే



ఎ.జి.జి.ఆర్ దూసుకుపోవాలి. అంతకుమించి ఒక్క అంగుళం పక్కకు జరిగినా భూమి పెల్లున ప్రేలిపోతుంది. అగ్నిపరీక్ష అనేది అతి చిన్న మాట.

ఇది భగవంతునితో అంతిమ పోరాటమే అనుకోవాలి.

***

సంపూర్ణ సూర్యగ్రహణం రోజే మరికొన్ని గ్రహాలు ఏకరాశిలోకి ప్రవేశించడం అనూహ్యమైన అద్భుత పరిణామం. గగనాద్భుతం మానవప్రాణి సంకటం. కోట్ల టన్నుల బంగారంతో భూమిని కాపాడుకునే ప్రయత్నం ఏమవుతుందో చూడాలి.

***

సమయం ఆసన్నమయిందన్న సూచనగా స్తంభించిపోయింది జనజీవనం. హెచ్చరిక లేకుండానే ఎక్కడివారక్కడ శిలాప్రతిమల్లా ఉండిపోయారు.

ఉత్సాహం ఉన్నవారు మాత్రం తమ తమ ఆధునిక టెలిస్కోప్‌లలో ఆకాశంలోని సుదూర తీరాలను తిలకిస్తున్నారు. సంపూర్ణ సూర్యగ్రహణం సంభవించబోతోంది.

గ్రహాలన్నీ ఏకరాశిలోకి ప్రవేశించబోతున్నాయి.

గ్రహాలు ఏకరాశిలోకి రావడం ప్రారంభం అయింది. సైంటిస్టులందరూ వారివారి స్థానాల్లో పోరాటానికి సంసిద్ధంగా ఉన్నారు. కౌంట్ డౌన్ ప్రారంభమైంది.

"స్టార్ట్ చెయ్యి ప్రియాంకా'' అరిచింది రోబో. ప్రియాంక గాలికంటే వేగంగా కదులుతూ ఆపరేట్ చేసింది. అప్పుడు అక్కడ చీకటి నీడ ఏర్పడింది.

టార్గెట్‌ని భూమధ్యరేఖ మధ్యలో ప్రతిక్షణం ఉండేటట్లుగా చూస్తున్నారు నలుగురు సైంటిస్టులు.

ప్రియాంక బటన్స్ ఆపరేట్ చేయడం మొదలైన 30 సెకన్లలో సిగ్నల్ వినిపించింది. ఒక్కసారిగా పదార్థం మండిపోయింది. అక్కడి వాతావరణం మారిపోయింది. అగ్నిపర్వతాలు బద్దలైనప్పుడు పుట్టే వేడిని వెదజల్లింది.

అప్పటికే సైంటిస్టుల శరీరాల్లో సగం రక్తం ఆవిరైపోయినట్లు కంప్యూటర్ సూచిస్తోంది. ఇంకెంత. 20 సెకన్లు అప్పటివరకూ బ్రతికి ఉంటే చాలు. ప్రపంచాన్ని పెనుప్రమాదం నుండి రక్షించవచ్చు అన్న ఆలోచన అందరిలో. అప్పటిదాకా గ్లోబులో ఉన్న అశ్వద్థామ గ్లోబు నుండి బయటకు వచ్చాడు. బయట వాతావరణం వేడిగా అగ్నిపర్వతంలా ఉంది. స్ప్లిట్ సెకండ్. 'ఎ.జి.జి.ఆర్.' బటన్స్‌ను చకచకా ఓ పద్ధతిలో ఆపరేట్ చేశాడు. చెవులు తట్టుకోలేనంత శబ్దం కర్ణభేరి పగిలిపోయి ఉంటుంది. చెవుల్లో నుండి ముక్కుల్లో నుండి రక్తం కారి ఆవిరై పోతుండగా తిరిగి గ్లోబులోకి ప్రవేశించాడు.

అప్పటికే! ప్రియాంక డ్యూటీ అయిపోయింది. వాటర్ గ్లోబులోకి ప్రవేశించి స్పృహ తప్పి పడిపోవడం జరిగింది.

100 అగ్నిపర్వతాలు బద్దలైనంత వెలుగు, ఎంతో వేడి, మరెంతో శబ్దం మాడిమసైపోయి ఉండేవాళ్లే. వాళ్లున్న గ్లోబ్‌కి అతి చిన్న సూక్ష్మాతిసూక్ష్మమైన రంధ్రంగాని ఉండి ఉంటే. సైంటిస్టులు ధరించిన సూట్లు కరిగిపోయి రక్తం ఆవిరైపోయి స్పృహ తప్పి పడి చావుకు చాలా దగ్గరగా.

***

ఎ.జి.జి.ఆర్. ప్రాజెక్టయిల్ ట్రిగ్గర్ అయిన వెంటనే అమితమైన ఫోర్స్ ప్రెజర్, హీట్‌తో న్యూట్రాన్స్ బయటకు షూట్ చేయబడ్డాయి. భూమధ్యరేఖ భాగంలోని అయస్కాంత క్షేత్రాన్ని తాకాయి.

అప్పటికే ఏకరాశిలోకి గ్రహాలన్నీ ప్రవేశించాయి. భూమి భ్రమణం తలకిందులైనట్లు వింతగా తిరుగుతోంది. చంద్రుడు వ్యతిరేఖ దిశలో తిరుగుతున్నాడు. ఆపరేషన్ సక్సెస్ అని కంప్యూటర్ సూచించింది. కానీ భూమి ధృవాలు గల్లంతుపడి హిమమంతా కరగడం ప్రారంభించింది.

కొన్ని కోట్ల కళ్లు ఈ పరిస్థితిని ఊహిస్తున్నాయి. కొన్ని వందల సైంటిస్టులు కళ్లు ఈ దృశ్యాన్ని శాటిలైట్ ఛానెల్స్‌లో చూస్తున్నాయి. ఆకాశంలో ఏదో మాయ కమ్మినట్లయింది. ఒక్కసారిగా బంగారు వెలుగులు వెదజల్లబడ్డాయి. భగవంతుని విశ్వరూప దర్శనం లాంటి వెలుగేమో అన్నట్లుంది.

అంతలో మంచు కరగడం ఆగిపోయింది. భూమి తన భ్రమణాన్ని సవ్యదిశలోకి సరిచేసుకుంది. చంద్రుడు కూడా సవ్యదిశలో తిరగడం ప్రారంభించాడు. గ్రహాలన్నీ తిరిగి తమతమ కక్ష్యల్లోకి ప్రవేశిస్తున్నాయి.

భూమి చుట్టూ వాతావరణంలో వింతకాంతులతో వెలుగుతున్న బంగారు పూత అట్మాస్ఫియర్‌లో ఓజోన్ పొరతో పాటు ఏర్పడింది.

అది ఎ.జి.జి.ఆర్. మిషన్ వేసిన బంగారు పూత. కోట్ల టన్నుల బంగారు పూత వాతావరణంలో ఏర్పడింది. భగవంతుని సందర్శన వెలుగులో ఉందది.

అదే భూమిని కాపాడింది. జలప్రళయానికి చేరువుగా ఉన్న భూమిని కాపాడింది.

***

అంగారకంలో అశ్వద్ధామ స్పృహ కోల్పోయి చాలా సేపయింది.

ప్రియాంకా ఎర్రగా మారిన గులాబిలా ఉంది.

మిగిలిన నలుగురు సైంటిస్టుల స్థితి అంతే. మృత్యువు వారిని కబళించాలని చూస్తోంది.

***

అప్పటికే మూన్ స్పేస్‌సిటీ నుండి అంగారక గ్రహం దగ్గరగా ఉన్న స్పేస్ లోపలకి చేర్చబడిన బ్లడ్ బాటిల్ కంటైనర్స్ గ్రహకక్ష్యల మార్పుల వల్ల వాడిపోయాయి. బ్లడ్ పాయిజన్‌గా మారిపోయింది. కేవలం మూడు బాటిల్స్ రక్తం ఉన్న కంటైనర్ మాత్రమే సురక్షితంగా ఉంది. అందులో ప్రియాంక, అశ్వద్ధామల బ్లడ్ గ్రూప్ ఒక బాటిల్ మిగిలిన సైంటిస్టుల గ్రూప్ బ్లడ్ ఉన్న బాటిల్స్ రెండు ఉన్నాయి.

ఆ బాటిల్స్ తీసుకువచ్చిన రోబో ముందుగా అశ్వద్ధామను చూసింది. అతనొక్కడు బ్రతికి ఉంటే చాలు మిగిలిన వారందరూ జీవించగలరు అన్న ఊహ జనించింది. అశ్వద్ధామ, ప్రియాంకలది ఒకే బ్లడ్ గ్రూప్ కావడం వల్ల వారిద్దరికి ఒక్క బాటిల్ ఎరేంజ్ చేసింది. మిగిలిన రెండు బాటిల్స్ ఆ నలుగురు సైంటిస్టులకు అరేంజ్ చేసింది

కొన్ని గంటల పాటు వాళ్లని బ్రతికించగలిగితే స్పేస్ సిటీకి చేర్చవచ్చు. అక్కడికి చేరితే ప్రమాదం కొంత గట్టెక్కినట్లే అనుకుంది.

దురదృష్టం వారి వెంటే నీడలా వెంటాడుతున్నట్లుంది. స్పేస్ సిటీలో బ్లడ్ కూడా స్పాయిల్ అయినట్లు కంప్యూటర్ తెలిపింది. కానీ ఏదో చిన్న ఆశ చిన్న ఆలోచనతో రోబో కొన్ని బ్లడ్ బాటిల్స్‌ని లిక్విడ్ గ్లోబ్‌లో దాచి ఉంచింది. ఒక వంతు అవకాశం ఉన్న ఆ రక్తం ఉపయోగపడవచ్చు. అది కేవలం రోబోకి వచ్చిన ఆలోచన వల్ల తీసుకున్న నిర్ణయం. అదే సైంటిస్టుల ప్రాణాలు...

***

చుక్కచుక్కగా రక్తం ఎక్కుతోంది సైంటిస్టుల శరీరాల్లోని నాళాల్లోకి. 'ఎ.జి.జి.ఆర్ ప్రయోగం జరిగిన 24 గంటల పాటు అక్కడి వాతావరణం భగ్గుమనేదే. కానీ మన సైంటిస్టులు సాధించిన ఘనవిజయం అది. ఎ.జి.జి.ఆర్. ఆపరేషన్ పూర్తయిన మరుక్షణం అట్మాస్ఫియర్ కంట్రోల్ అయ్యేలా అరేంజ్ చేశారు.

ముందుగా అశ్వద్ధామ లేచి కూర్చున్నాడు.

రోబోని చూస్తూ విష్ చేశాడు. నలుగురు సైంటిస్టులు మెల్లగా లేచి కూర్చున్నారు.

ప్రియాంకకు బ్లడ్ సరిపోలేదని ఆమె శరీరాన్ని చూస్తే తెలుస్తుంది.

'షి ఈజ్ డెడ్' అన్నట్లు కంప్యూటర్ సూచించబోతోంది.

అంతలో!

అశ్వద్ధామ కళ్లల్లో ధారలుగా కన్నీళ్లు ఆమెను ఎలాగైనా బ్రతికించు రోబో అంటూ చిన్న పిల్లాడిలా రోదిస్తున్నాడు.

"లాభం లేదు అశ్వద్ధామ మన ప్లాన్ ఫెయిల్యూర్ అయింది. మనకు కావల్సిన బ్లెడ్ నాశనమయిపోయింది'' అంది రోబో.

"నో వెంటనే నా శరీరంలోని బ్లడ్‌ని ఆమెకి ఎక్కించండి'' అంటూ ఆమె పక్కన బెడ్ మీద కూర్చుని నీడిల్‌ని నరాల్లోకి దించుకున్నాడు.

రోబో వారించలేదు. వారి ప్రేమను కాదనలేక చావుకు దగ్గరగా అశ్వద్ధామ వెళుతుంటే నిన్ను చావనివ్వను. అన్నట్లు ప్రియాంక కళ్లు తెరిచింది. మరుక్షణం రోబో అశ్వద్ధామ నరంలోని నీడిల్ తీసి ప్లాస్టర్ వేసింది.

అశ్వద్ధామ రక్తం తన శరీరంలోకి ప్రవహించడం వల్లే తాను బ్రతికానని ప్రియాంక గ్రహించింది.

అశ్వద్ధామ ఆమె కళ్లవంక ప్రేమగా చూస్తుంటే. చావుబ్రతుకుల మధ్య ఊగిసలాడి బయటపడిన ప్రియాంక మరలా తన చిలిపి ఆలోచనలవైపే ముందుగా అడుగేసింది.

"అశ్వద్ధామా!"

"ఊ. ఎలా ఉంది ప్రియాంకా!" కాస్త కంగారుగా అడిగాడు.

"ఇప్పుడు నీతో కలిసి చన్నీటి స్నానం చేయాలనుంది" అంది. అంతటితో ఆగలేదు. "ఇద్దరి రక్తం ఒకటయితే శరీరాలు వేర్వేరుగా ఎందుకు అశ్వద్ధామా తొందరగా రెంటినీ ఒకటిగా కలిపేయ్" అంది చిలిపిగా.

అందరూ నవ్వారు ఆమెను చూస్తూ.

***

స్వాగత సత్కారాల మధ్య ఉద్వేగం నిండిన సైంటిస్టులు భూమిమీద కాలు పెట్టారు. పరామర్శల అనంతరం... ప్రెస్ రిపోర్టర్స్ చుట్టుముట్టారు వార్తల కోసం!!

చావు తప్పించుకున్న ప్రపంచానికి తెల్లవారే చదవడానికి మరో సంచలన వార్త కావాలనుకుంటా.

"మిస్టర్ అశ్వద్ధామా మీరు ఏదైనా సందేశం ఇవ్వదలిచారా!" అడిగాడు ఓ విలేకరి.

"సందేశం కాదు. మరో ప్రమాదం పొంచి ఉంది" అన్నాడు అశ్వాద్ధామ.

"వ్వాట్...ప్రమాదమా?" అన్నాడు విలేకరి కాస్త దూరంగా జరిగి.

"ఏమిటి అశ్వద్ధామ వాళ్లతో జోక్స్" అంది ప్రియాంక.

"జోక్స్ కాదు ప్రియాంకా! ఇప్పుడే నా మినీ కంప్యూటర్ చెప్పింది. మనం ఊహించని పెనుప్రమాదం రాబోతుందని..."

ఈలోగా విలేకరి తేరుకుని అశ్వద్ధామకు దగ్గరగా వచ్చి

"చెప్పండి సార్...ఏమిటది?" అన్నాడు.

"సారీ సస్పెన్స్..టాప్ సీక్రెట్" అన్నాడు.

"ప్లీజ్ చెప్పండి సార్" అన్నాడు విలేకరి.

"నేను చెప్పకూడదు ప్రభుత్వం చెప్పాలి"

విలేకరి మరోసారి వత్తిడి చేసేటప్పటికి

ప్రియాంక. అశ్వద్ధామా నలుగురు సైంటిస్టులు రోబోతో కలిసి కారు దగ్గరగా వచ్చేశారు. లోపల కూర్చున్నారు. కారు వేగంగా దూసుకుపోయింది.

***

కారులో పక్కనే కూర్చున్న ప్రియాంకను అడిగాడు అశ్వద్ధామ.

"చెప్పు ప్రియాంక! రేపు నేనెక్కడికి రావాలన్నావ్!"

"మిస్టర్ అశ్వద్ధామ! నువ్వు ఇందాక విలేకరితో అన్నది నిజమేనా? ముందా విషయం చెప్పు ప్లీజ్" అంది ప్రియాంక.

తన మినీ కంప్యూటర్ తీసి ఓ బటన్ నొక్కి ఆమెకు చూపించాడు.

ఎక్కడో భూమి అంతర్భాగాల్లో దృశ్యం అస్పష్టంగా కదులుతూ కనిపించింది.

ఆ దృశ్యంలో దాదాపు ఎనిమిది అడుగుల బలిష్టమైన ఆకారాలు కదులుతున్నాయి.

"అంటే అశ్వద్ధామ నీకు జలాంతర వాసుల గురించి వచ్చింది కల కాదన్నమాట" అంది.

"ఏమో నా కంప్యూటర్ మాత్రం దీన్ని రికార్డ్ చేసింది. అదెలా సంభవమో నాకింత వరకూ అర్థం కాలేదు" అన్నాడు.

"అంటే మరో ప్రమాదం పొంచి ఉందన్న మాట" అంది.

"ష్" అన్నాడు అశ్వద్ధామ.

ఇంతలో కారు ప్రైమ్‌మినిస్టర్ కాన్ఫరెన్స్ హాలు ముందు ఆగింది.

ప్రధానితో కరచాలనం చేసిన అనంతరం లోపలికి అడుగులు వేశారు.

***

"ఆర్యూ రాబర్ట్?"

"యస్ ఐయామ్"

"ఆర్యూ అశ్వద్ధామ?"

"యస్" ప్రియాంక భర్త రాబర్ట్ అశ్వద్ధామ గురించి అంతా తెలిసినట్లే మాట్లాడటం ప్రారంభించాడు. ఎంతో ప్రేమతో అశ్వద్ధామను లోనికి ఆహ్వానించాడు.

రాబర్ట్ హుందాతనాన్ని మరింత పెంచి అశ్వద్ధామను ఆకర్షించింది ఆ సంఘటన. ప్రియాంకను గురించి రాబర్ట్ దగ్గర ఎన్నో విషయాలు మాట్లాడాలనుకున్నాడు అశ్వద్ధామ.

కానీ రాబర్ట్‌ని చూస్తుంటే అతనే ప్రియాంకకు సరైన జోడి అనిపించి మనసు మార్చుకున్నాడు.

"చాలా దూరం నుండి వచ్చారు గ్రహాంతరయానం చేసి ఒక్కరోజు కూడా రెస్ట్ తీసుకోకుండా నన్ను కలవడానికి వచ్చారంటే చాలా ముఖ్యమైన పనే అయి ఉండాలి చెప్పండి మిస్టర్ అశ్వద్ధామ" అన్నాడు రాబర్ట్.

ఏవిధంగా టాపిక్ ప్రారంభించాలో తెలియక మౌనంగా ఉండిపోయిన అశ్వద్ధామ చెయ్యి పట్టుకుని అత్యంత ఆధునికంగా నిర్మించిన పెద్ద హాల్‌లోకి తీసుకువెళ్లాడు రాబర్ట్.

అది రాబర్ట్ ప్రేమమందిరం అని చెప్పకనే తెలుస్తుంది. రౌండ్ షేప్‌తో ఉన్న హాలు గోడలకు సినిమా స్కోప్ తెరల మాదిరి ఉన్న బంగారు నగిషీలు చెక్కిన ఫ్రేమ్స్ బిగించి ఉన్నాయి. వాటి మధ్య భాగంలో వందల కొద్ది ఫోటోలు అంటించబడి ఉన్నాయి. ఫోటో ఎగ్జిబిషన్‌లా కనిపిస్తుంది.

ఫోటోలన్నీ ఒక ఆర్డర్‌లో ఉన్నట్లుగా నెంబర్లు, తేదీలు, సంవత్సరాలు రాసి ఉన్నాయి. ఎన్నో ఫోటోలు చూశాడు అశ్వద్ధామ.

అశ్వద్ధామ ఆలోచనని గ్రహించిన రాబర్ట్ ఆ ఫోటోల కింది భాగంలో ఉన్న బటన్ ప్రెస్ చేశాడు. దృశ్యంలో ఇప్పటి ప్రియాంక, పక్కన మిలిటరీ డ్రెస్‌లో ఉన్న ఒక యువకుడు అది అశ్వద్ధామ చిత్రమే. కళ్లు గిర్రున తిరిగినట్లయింది. తూలి పడబోయాడు.

అంతలో రాబర్ట్ అతని భుజం మీద చెయ్యి వేసి నవ్వుతూ చెప్పాడు. "ప్రియాంకా నీకు స్వంతం కాబోతుందని ఊహించే ఈ చిత్రాన్ని చిత్రించాను మిత్రమా" అని.

అశ్వద్ధామ అదిరిపడ్డాడు. అతనికి తమ ప్రణయగాథ ఎలా తెలుసా? అని. అతని ఆలోచనల్ని గమనించి చెప్పాడు రాబర్ట్.

"ఆమె అంతరంగాల్లో నువ్వు ఏనాడో నిగూఢంగా నిలిచిపోయావు అది ఏమిటో నాకు తెలియదు. అది ఏమిటో ఆమె కూడా గుర్తించే నాటికే మా పెళ్లి జరిగిపోయింది. చిన్ననాట జరిగిన ఒక సంఘటనతో నిన్ను ప్రియాంక మనసులో ముద్రించుకుంది"

"ఆమెకు, నాకు ఎటువంటి పరిచయం లేదే. నేనెలా ఆమె మనసులో..." ఎన్నో సందేహాలతో చూస్తున్న అశ్వద్ధామతో అన్నాడు రాబర్ట్.

"నీకు గుర్తుందో లేదో అశ్వద్ధామా! మీ నాన్నగారు మిలిటరీలో కమాండర్‌గా ఉన్న రోజులవి. ప్రియాంక వాళ్ల నాయనమ్మతో మిలిటరీ కాంపస్‌కి రావడం జరిగింది. అక్కడ మీ పరిచయం నన్ను సైతం మరచిపోయేలా చేసిన ఆ సంఘటన ఏదో ఆమె మనసులోనే దాచుకుంది. నీ గురించి ఆమె రాసిన కవిత చదువు అశ్వద్ధామా" అంటూ ఓ క్లాత్‌లో చుట్టిన ఓ కవితా కుసుమాన్ని అందించాడు రాబర్ట్.

రాబర్ట్‌ని ఒప్పించి తిరిగి ప్రియాంకని అతని దగ్గరే చేర్చాలన్న ఆలోచనతో వచ్చాడు అశ్వద్ధామ.

కానీ రాబర్ట్ ముందుగానే ఈ నిర్ణయం తీసుకోడానికి కారణం ఏమిటో? కొద్దికొద్దిగా అర్థమవుతోంది.

తండ్రి మిలిటరీ కమాండర్‌గా పనిచేస్తున్న రోజుల్లో అశ్వద్ధామ చాలా చిన్నవాడు. ప్రియాంక వాళ్ల నాయనమ్మతో వచ్చిన గుర్తు మదిలో మెదిలింది. అంతే ఆ సంఘటన అతనికి గుర్తుకొచ్చింది.

మంచుకొండల మధ్య మిలిటరీ కాంప్ పేౌరు కారణం.

అక్కడ పెద్ద మారణహోమం జరిగింది. వేలాదిగా ప్రజలు, వందలాదిగా జవానులు మరణించారు. ప్రియాంక నాయనమ్మ అప్పటి ప్రధాని. ఆ సంఘటన జరిగిన స్థలానికి ప్రియాంకతో వచ్చారు ప్రధాని. అశ్వద్ధామ మంచు ప్రదేశాల్లో తిరుగుతూ ఆడుకొంటుండగా ప్రియాంక వచ్చి అతని ఆటలో కలిసింది.

చుట్టూ ఉన్న జవాన్లు వారిని జాగ్రత్తగా చూస్తున్నారు.

మంచులో పరిగెడుతూ ఎంతో హాయిగా ఇద్దరు ఆడుకుంటున్నారు.

ఆ సమయంలో ఎక్కడో దూరంగా మంచుదిబ్బలో ఓ మెరుపు మెరిసినట్లయింది. అప్పుడే! మబ్బులు వీడి బయటకు వచ్చిన బలభానుని నునులేత కిరణాల కాంతిలా కనిపించింది.

వారికి మంచుకొండల్లో తిరిగే ఎలుగుబంటి పిల్ల. దాని కళ్లల్లోని మెరుపును పసిగట్టిన ప్రియాంక అశ్వద్ధామను అడిగింది "ప్లీజ్ అది కావాలి" అని.

రక్షణగా ఉన్న జవాన్లు ఆకాశంలో ఎగురుతున్న మిలిటరీ హెలికాప్టర్‌ని చూస్తున్న తరుణంలో వేగంగా పరిగెత్తాడు ఎలుగుబంటు ఉన్న వైపు.

అతని వెనుక ప్రియాంక పరిగెత్తింది.

అది చిన్నదైనా ఎంతో చాకచక్యంగా పరిగెడుతుంటే దాన్ని అందుకోవడానికి మరింత వేగంగా అశ్వద్ధామ వెనుక ప్రియాంక ఆ వెనుక "ఆగండి!! స్టావ్‌దేర్!" అని అరుస్తున్న జవాన్లు పరిగెడుతున్నారు. ఒకవైపు మంచుకొండల్లో మంచుకప్పిన అగాథాలున్నాయని వారికి తెలియదు. ఓ మంచు బొరియలో దూరిందా ఎలుగుపిల్ల.

అశ్వద్ధామ దాన్ని పట్టుకునే ప్రయత్నం చేస్తున్నాడు.

అంతలో! వేగంగా పరిగెడుతూ వస్తున్న ప్రియాంక అశ్వద్ధామను దాటి ముందుకు జారిపోయింది. అక్కడ బలహీనంగా ఉన్న మంచుపెళ్లలు విరిగిపడ్డాయి. మంచునీటిలో మునిగిపోయింది ప్రియాంక.

అరక్షణం కూడా ఆలస్యం చేయకుండా అశ్వద్దామ చల్లని నీటిలోకి దూకి ప్రియాంకను మునిగిపోనివ్వకుండా ప్రయత్నిస్తున్నాడు.

అతి చల్లని నీటిలో ఒక చేత్తో ప్రియాంకను పట్టుకుని స్విమ్ చేస్తున్నాడు. అతని ధైర్యాన్ని సాహసంగా చిత్రీకరించారు జవాన్లు.

ప్రియాంకను కాపాడినందుకు వాళ్ల నాయనమ్మ అశ్వద్ధామను మెచ్చుకుని "నువ్వు తప్పకుండా గొప్పవాడివవుతావు" అన్నారు. ఒక ఫోటోగ్రాఫ్ కూడా తీసుకున్నారు. అప్పుడు ప్రియాంక మనసులో మిగిలిపోయిన అశ్వద్ధామను వ్యక్తిగా కాలేజీలో గుర్తించింది.

అందుకే కాబోలు రాబర్ట్ అశ్వద్ధామ వివరాలు సేకరించి అశ్వద్ధామకు అతని భార్యతో సారీ ప్రియాంకతో వివాహానికి సముఖత వ్యక్తం చేశాడు.

ఓ పక్కగా ఉన్న పెద్ద పెయింటింగ్ హాల్లోకి ఎంటర్ అవుతుండగా కనిపించిన పెయింటింగ్‌ను చూడాలనిపించింది అశ్వద్ధామకు. మరలా వెళ్లి పరీక్షగా చూశాడు. అవును అది ప్రియాంక వేసిన చిత్రమే. మంచుకొండల్లో ఎలుగుబంటి పిల్ల వెనుక పరిగెడుతున్న అశ్వద్దామ చిన్ననాటి ముఖం. వెనుక ప్రియాంక పట్టు పరికిణిలో. ఆ ఫ్రేమ్‌లో మరో దృశ్యం కూడా. మంచునీళ్లల్లో మునిగిపోతున్నా నవ్వుతున్న ప్రియాంక. ఆమెను పైకి చేర్చడానికి ప్రయత్నిస్తూ మంచునీటిలో పీకల లోతున మునిగి ఉన్న అశ్వద్ధామ.

ఎంతో రమ్యంగా మలచిందా చిత్రాన్ని. చిత్రం కింది భాగంలో రాసి ఉన్న అందమైన అక్షరాల వెంట పరుగెత్తాయి అతని కనులు.

నా తల్లి నాకిచ్చిన జన్మ. భగవంతుడిచ్చిన ప్రాణం.

పోగొట్టుకోబోయిన నాకు తిరిగి జీవించే అవకాశం కల్పించిన ఓ మిత్రమా! ఎప్పటికీ నా ప్రాణం మీది హక్కు నీదే నోయి. నీ కోసం ఈ కంటి వెలుగు ఆ... రుచూస్తూనే ఉంటాను.

చిన్ననాటి ఆ సంఘటన ప్రియాంకను అంతగా కదిలించి ప్రియాంక ... అది పెరిగి పెద్దదై తనస్థానం పదిలంగా ఉందంటే చిన్నప్పటి నుండి ... రకమైన భావుకత అయి ఉండాలి.

ఒకవేళ..కాలేజీలో నన్ను గుర్తించిన తరువాత చిన్ననాటి సంఘటనలు గుర్తుకొచ్చి ఈ చిత్రాలను మలచిందా! అతని ఆలోచనలు పరిపరి విధాలుగా సాగుతున్నాయి అలలుగా.

"హాయ్ రాబర్ట్" అన్న పిలుపు వినబడి ముఖద్వారం వైపు చూశాడు అశ్వద్ధామ. భార్గవ్, హిమసమీర, మాధవీప్రియలను లోనికి తీసుకువస్తున్న ప్రియాంక కనిపించింది.

అవును ఈ రోజు వాళ్లకి ఇక్కడ డిన్నర్ ఏర్పాటు చేశారు. గుర్తొచ్చింది. భార్గవ్‌ని, హిమసమీరని మాధవీప్రియను ఎదురువెళ్లి పలకరించాడు రాబర్ట్ ఎంతో అభిమానంగా. నవ్వుతూ అశ్వద్ధామ కూడా విష్ చేశాడు.

అందరూ హాల్లో ఉన్న పెద్ద రౌండ్ టేబుల్ చుట్టూ కూర్చున్నారు.

"మిస్టర్ భార్గవ్ త్వరలో మరోసారి మీరు డిన్నర్‌కి రావాల్సి ఉంటుంది" అన్నా రాబర్ట్.

"ఓ తప్పకుండా. ఏమిటి విషయం" నవ్వుతూ అడిగాడు భార్గవ్.

"సారీ భార్గవ్ ప్రియాంక నేను విడాకులు తీసుకుంటున్నాం"

"వ్వాట్? ఇదేమన్నా ఆనందించాల్సిన విషయమా" అన్నాడు కాస్త కోపంగానే భార్గవ్.

"కోపం తెచ్చుకోకు ఆనందించాల్సిన విషయం చెప్పకుండానే? త్వరలో అశ్వద్ధామ, ప్రియాంకల వివాహం. మీరు అందరూ తప్పకుండా రావాలి" అంటున్న రాబర్ట్ వంక ఆశ్చర్యంగా చూశారు. అశ్వద్ధామకు సిగ్గనిపించి తలదించుకున్నాడు. ప్రియాంక అతనివైపు చూస్తుందని తెలుసు. ఆమె కళ్లలోకి చూడాలనిపించినా తల ఎత్తకుండా అలాగే ఉండిపోయాడు.

అప్పుడన్నాడు భార్గవ్.

"కంగ్రాచ్యులేషన్స్ మిస్టర్ అశ్వద్ధామ. చిన్ననాట కొన్ని నిమిషాల పాటు నీతో కలసి ఉన్న ఆమెలో శాశ్వతంగా నిలచి ఉండే ప్రేమను పుట్టించగలిగావు. అంటే నువ్వు సామాన్యుడివి కావు" అని.

"రాబర్ట్ తిరిగి వివాహం చేసుకున్న తరువాతే మా వివాహం" అన్నాడు అశ్వద్ధామ.

"అయితే రాబర్ట్‌ని ఒంటరని చేసి మేము వెళ్లం. అతనికో ప్రియసఖిని వెదికే దాకా ఇక్కడే ఉంటాం" అన్నాడు భార్గవ్. అప్పుడంది ప్రియాంక. "రాబర్ట్‌ని ఎప్పటి నుండో ఆరాధిస్తున్న మాధవీప్రియ ఇక్కడే ఉంది. భార్గవ్ ఒప్పుకుంటే రాబర్ట్, మాధవీప్రియల వివాహం జరిగిపోతుంది" అని.

"అంతేనంటావా సమీరా కాస్త సపోర్టుగా" అడిగాడు భార్గవ్.

"నాకూ సంతోషమే" అంది హిమసమీర.

"అశ్వద్ధామ నువ్వు గమనించావో లేదో. రాబర్ట్, నేను కలసి ఉన్న చాలా చిత్రాల్లో మిమ్మల్ని గమనిస్తూ రాబర్ట్‌ని ఆరాధనగా చూసే రెండు కళ్లు పాదాల మాటున అ... మాధవీప్రియ ప్రేమ చూపులు. రాబర్ట్‌ని ఆమె ఎంత ఆరాధిస్తుందో నాకు చాలా కాలంగా తెలుసు. ఇద్దరూ ఒప్పుకుంటే నా భర్తకు నేను దగ్గర ఉండి పెళ్లి జరిపిస్తాను" అంది ప్రియాంక.

"పెళ్లిళ్లు అంటున్నారేమిటి? మరో ఎసైన్‌మెంట్ సిద్ధంగా ఉంటే" అం... నవ్వుతూ లోపలికి వచ్చారు ప్రధాని రాహుల్.

అందరూ లేచి విష్ చేశారు.

**(అయిపోయింది)**

Printed and Published by O.THOMAS on behalf of Deccan Chronicle Holdings Ltd, at Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad-500003, Editor: T.VENKATRAM REDDY, Phone: 27802346.